


# చైతన్యరథం



సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు



**ఘనంగా 'మన సభ-జన సభ'**

శాసనసభ, శాసనమండలిలను సందర్శించిన ప్రజలు, విద్యార్థులు


10


## అగ్నిమాపక శాఖను మరింత ఆధునికీకరిస్తున్నాం

**రూ.40 కోట్లతో 58 ఫైర్ ఫైటింగ్ వాహనాలను ప్రారంభించిన సీఎం చంద్రబాబునాయుడు**



అగ్నిప్రమాదాలు, విపత్తుల సమయంలో ప్రజల ప్రాణాలను, ఆస్తులను కాపాడేందుకు అగ్నిమాపక శాఖను మరింత ఆధునికంగా తీర్చిదిద్దుతున్నామని ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు స్పష్టం చేశారు. 15వ ఆర్థిక సంఘం నిధులు సుమారు రూ.40 కోట్లతో కొనుగోలు చేసిన 58 నూతన అగ్నిమాపక వాహనాలను శుక్రవారం ఆయన సీడ్ యాక్సెస్ రోడ్డులో జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ నిధుల భాగస్వామ్యంతో మొత్తం రూ.252.86 కోట్ల వ్యయంతో అగ్నిమాపక శాఖకు ఆధునిక వాహనాలు, అత్యాధునిక పరికరాలను దశలవారీగా సమకూరుస్తున్నట్టు వెల్లడించారు. 3





### వాటర్ మూమెంట్ ప్లాన్ ప్రకారమే

# నీటి నిర్వహణ

- పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో తాగునీటికి ప్రాధాన్యత
- నెలవారీ లక్ష్యాలతో ప్రాధాన్యతా ప్రాజెక్టులు పూర్తి చేయాలి
- జలవనరుల శాఖ సమీక్షలో ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశం

2

రాష్ట్రంలో నెలకొన్న ప్రతికూల వర్షపాత పరిస్థితుల నేపథ్యంలో నీటి నిర్వహణపై ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు శుక్రవారం సచివాలయంలో అత్యున్నత స్థాయి సమీక్ష నిర్వహించారు. వర్షపాతం తగ్గినా ప్రజలకు తీవ్ర ఇబ్బంది తలెత్తకుండా 'వాటర్ మూవ్‌మెంట్ ప్లాన్' ప్రకారం రిజర్వాయర్లు, చెరువులు, భూగర్భ జలాలను పక్కాగా వినియోగించుకోవాలని జలవనరుల శాఖ అధికారులను ఆదేశించారు. తాగునీటి అవసరాలకే తొలి ప్రాధాన్యమని, ఆ తర్వాతే పారిశ్రామిక అవసరాలకు నీటిని కేటాయించాలన్నారు. రాష్ట్రంలో ఏర్పాటవుతున్న డేటా సెంటర్లకు అపారమైన నీరు అవసరమవుతుందంటూ వస్తున్న విమర్శల్లో వాస్తవం లేదని, మొత్తంగా వాటికి 3.5 టీఎంసీల నీరు మాత్రమే సరిపోతుందని ముఖ్యమంత్రి స్పష్టత ఇచ్చారు. పోలవరం ప్రాజెక్టులో సివిల్ పనులు 89.9 శాతం పూర్తయ్యాయని, వచ్చే ఏడాది మార్చి నాటికి విశాఖపట్నం వరకు ఎడమ కాలువ బ్యాలెన్స్ పనులను యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని ఆదేశించారు. వెలిగొండ, అన్నమయ్య సహా ప్రాధాన్యక్రమంలో ఉన్న 36 నీటిపారుదల ప్రాజెక్టులను నిర్దేశిత గడువులోగా పూర్తి చేసేందుకు నెలవారీ లక్ష్యాలను నిర్దేశించుకోవాలని సూచించారు.



4

# ఆర్థిక స్వాతంత్ర్యానికి 'స్త్రీ శక్తి' బాట

రాష్ట్రంలోని మహిళల ఆర్థిక స్వాతంత్ర్యమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం గతేడాది ఆగస్టు 15న ప్రారంభించిన 'స్త్రీ శక్తి' పథకం ఏడాది పూర్తి చేసుకుంది. ఇప్పటివరకు రికార్డు స్థాయిలో 87.34 కోట్ల ఉచిత ప్రయాణాలు నమోదయ్యాయి. రోజుకు సగటున 24 లక్షల మంది మహిళలకు రవాణా భారాన్ని తగ్గిస్తూ ప్రభుత్వం ఇప్పటివరకు రూ.3,103 కోట్ల సబ్సిడీని విడుదల చేసింది. ఆర్టీసీలోని 76% బస్సుల్లో ఉచిత ప్రయాణం అందుబాటులోకి రావడంతో విద్యార్థినులు, చిరు వ్యాపారులకు ఎంతో మేలు చేకూరింది. పథకం ఏడాది పూర్తయిన సందర్భంగా శనివారం "స్త్రీ శక్తికి సంవత్సరం-రెట్టింపైన ఆత్మగౌరవం" పేరిట ముఖ్యమంత్రి చంద్రబాబు లబ్ధిదారులతో కలిసి బస్సులో ప్రయాణించి క్యాంపు కార్యాలయానికి చేరుకుంటారు. మహిళలతో కలిసి హై-టీలో పాల్గొని పథకం అమలవుతున్న తీరు, కలుగుతున్న లబ్ధిపై వారి అభిప్రాయాలు తెలుసుకుంటారు.

## ప్రజలతో మమేకం... 'ఇంటింటికీ తెలుగుదేశం'

- ప్రజల వాణి తెలుసుకుంటూ సాగుతున్న వైనం
- 19 రోజుల్లో 56.91లక్షల కుటుంబాల సందర్శన

5



## బాధితుల కంటే నేరస్తులే జగన్‌కు ముఖ్యం

- సినిమాల్లో విలన్ల పాత్రలు కూడా ఇంతలా అరాచకాలు చేయవు
- రాజకీయాలకు జగన్ అనర్హుడు
- టీడీపీ జాతీయ అధికార ప్రతినిధి సోమిరెడ్డి ధ్వజం

5





## బందరులో ఘనంగా 'హర్ ఘర్ తిరంగా' ర్యాలీ

5

- 100 అడుగుల భారీ జెండాతో ప్రదర్శన
- దేశ అభివృద్ధిలో ప్రతి పౌరుడూ భాగస్వామి కావాలన్న మంత్రి కొల్లు రవీంద్ర


## రాష్ట్రంలో రోజూ 7వేల టన్నుల చెత్త ఉత్పత్తి

- మున్సిపాలిటీల్లో మిగిలిన 70 లక్షల టన్నుల చెత్త అక్టోబరు నాటికి తొలగింపు
- 107 మున్సిపాలిటీల్లో సెప్టెంబరు నెలాఖరులోగా ఫ్రెష్ వేస్ట్ ప్లాంట్ల ఏర్పాటు
- రాజమహేంద్రవరంలో మున్సిపల్ శాఖ మంత్రి నారాయణ

7







## వాటర్ మూమెంట్ ప్లాన్ ప్రకారమే

# నీటి నిర్వహణ




- పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో తాగునీటికి ప్రాధాన్యత
- నెలవారీ లక్ష్యాలతో ప్రాధాన్యతా ప్రాజెక్టులు పూర్తి
- డేటా సెంటర్లకు నీటి సరఫరాపై దుష్ప్రచారం
- అన్నమయ్య ప్రాజెక్టు ఆయకట్టుకు నీరిచ్చే అంశంపై అధ్యయనం
- జలవనరుల శాఖ సమీక్షలో ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాలు

అమరావతి (చైతన్యరథం): రాష్ట్రంలో వాటర్ మూమెంట్ ప్లాన్ ప్రకారమే నీటి నిర్వహణ చేపట్టాలని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆదేశాలు జారీ చేశారు. పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో తాగునీటి అవసరాలకు తొలి ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. ప్రస్తుతం లోటు వర్షపాతం పరిస్థితుల నేపథ్యంలో రిజర్వాయర్లు, చెరువుల్లో నీటి నిల్వలను, భూగర్భ జలాలను సద్వినియోగం చేసుకునేలా కార్యాచరణ ఉండాలని సూచించారు. రాష్ట్ర సచివాలయంలో శుక్రవారం సీఎం జలవనరుల శాఖపై సమీక్షించారు. పోలవరం, వెలిగొండ ప్రాజెక్టుల్లో పనుల పురోగతి, ప్రాధాన్యతాక్రమంలో చేపట్టనున్న 36 ప్రాజెక్టులు, రాష్ట్రంలోని రిజర్వాయర్లలో నీటి నిల్వలు, నీటి విడుదల, తాగు నీటి సరఫరా నిర్వహణ ప్రణాళిక, జలధార-జలహారతి కార్యక్రమాల అమలుపై సీఎం అధికారులకు దిశానిర్దేశం చేశారు. పోలవరం ప్రాజెక్టులో ఇప్పటివరకు 89.9 శాతం మేర సివిల్ పనులు పూర్తయ్యాయని అధికారులు వివరించారు. పోలవరం ఎడమ కాలువ పనులను యుద్ధప్రాతిపదికన పూర్తి చేస్తున్నట్టు జలవనరుల శాఖ సీఎంకు తెలియజేసింది. ఈసీఆర్ఎఫ్ గ్యాప్-1, గ్యాప్-2 పనులను శరవేగంగా చేపట్టామని వివరించారు. ఇటీవల గోదావరికి 14లక్షల క్యూసెక్కుల వరద ప్రవాహం వచ్చినా ప్రాజెక్టు పనులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా కొనసాగించినట్టు తెలిపారు. డ్యామ్ సైట్ వద్ద రహదారులతో పాటు డ్యామ్ నిర్వహణకు అవసరమైన మౌలిక సదుపాయాల పనులు కూడా చేపట్టాలని సీఎం సూచించారు. ప్రాజెక్టు సమీపంలో గండి పోశమ్మ ఆలయాన్ని పరిరక్షిస్తూ స్థానికుల సెంటిమెంట్‌ను కాపాడేలా కార్యాచరణ చేపట్టాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. వచ్చే ఏడాది మార్చికల్లా విశాఖ వరకు ఎడమ కాలువ బ్యాలెన్సు పనులు పూర్తి చేయాలని స్పష్టం చేశారు. ఈలోగా అనకాపల్లి వరకు ఉన్న నీటి వనరులు, రిజర్వాయర్లు, చెరువుల్లో నీటిని నింపాలని ముఖ్యమంత్రి దిశానిర్దేశం చేశారు. పోలవరం కుడి, ఎడమ కాలువల్లో 17,500 క్యూసెక్కుల నీటి ప్రవాహానికి అనుగుణంగా పనులు చేయాలని స్పష్టం చేశారు. రెండు కాలువలకూ మంచి పేర్లు సూచించాలని కోరారు. పోలవరం ప్రాజెక్టు సమీపంలోని ప్రాంతాలను సద్వినియోగం చేసుకోవడంతో పాటు పర్యాటకంగానూ తీర్చిదిద్దాలన్నారు.

### డేటా సెంటర్లకు 3.5 టీఎంసీల నీరు చాలు

డేటా సెంటర్లకు నీటి అవసరాలపై కొందరు లేనిపోని విమర్శలు చేస్తున్నారని.. మొత్తంగా వాటికి 3.5 టీఎంసీల నీరే సరిపోతుందని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. ఈ అంశాన్ని ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలన్నారు. రాష్ట్రంలో లోటు వర్షపాతం పరిస్థితుల నేపథ్యంలో తాగునీటికి తొలి ప్రాధాన్యత ఇవ్వాలని... ఆ తదుపరి పారిశ్రామిక అవసరాలకు ఇబ్బంది లేకుండా చూడాలన్నారు. ఈ సీజన్లో ఆరుతడి పంటలు సాగు చేయకుండా రైతులకు అవగాహన కల్పించాలని సూచించారు. రాష్ట్రంలో భూగర్భ జలాలు పెరిగేలా 'జలధార-జలహారతి' పనులను కొనసాగించాలని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. పుష్కలంగా నీటి వనరులు ఉన్న రాష్ట్రంగా గోదావరి నీటిని అటు ఉత్తరాంధ్రకు, ఇటు కృష్ణా డెల్టా ప్రాంతానికి అవసరమైనంత మేర నీరు తీసుకునే ఆస్కారం ఉందన్నారు. విశాఖ నుంచి అమరావతి దాకా అంతర్గత జలరవాణా మార్గాలతో అనుసంధానించాలని సూచించారు. రాష్ట్రవ్యాప్తంగా జలవనరుల శాఖ ఆధీనంలో ఉన్న భూములను సద్వినియోగం చేసుకునే అవకాశాలపై అధ్యయనం చేయాలన్నారు. వెలిగొండ ప్రాజెక్టు పనులను పూర్తి చేయడంతో పాటు నిర్వాసితుల సమస్యలను కూడా మానవతా దృక్పథంతో పరిష్కరించాలన్నారు. 36 ప్రాధాన్యతా ప్రాజెక్టులను నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలన్నారు. దీనికోసం నెలవారీ లక్ష్యాలను నిర్దేశించుకోవాలన్నారు. అన్నమయ్య ప్రాజెక్టు దిగువున ఆయకట్టుకు నీరిచ్చే అంశాన్ని కూడా అధ్యయనం చేయాలని సీఎం సూచించారు. సమీక్షలో జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు, ఆ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి శశిభూషణ్ కుమార్, ఇంజినీర్ ఇన్ చీఫ్, చీఫ్ ఇంజినీర్లు పాల్గొన్నారు.



అన్నమయ్య ప్రాజెక్టు



# అగ్నిమాపక శాఖను మరింత ఆధునికీకరిస్తున్నాం



***రూ.40 కోట్లతో 58 ఫైర్ ఫైటింగ్ వాహనాలను ప్రారంభించిన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు***





అమరావతి (చైతన్యరథం): అగ్ని ప్రమాదాలు, విపత్తుల సమయంలో ప్రజల ప్రాణాలు, ఆస్తులను కాపాడేందుకు అగ్నిమాపక శాఖను మరింత ఆధునికంగా తీర్చిదిద్దుతున్నామని ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అన్నారు. 15వ ఆర్థిక సంఘం నిధులు సుమారు రూ.40 కోట్లతో కొనుగోలు చేసిన 58 అగ్నిమాపక వాహనాలను శుక్రవారం ఆయన ప్రారంభించారు.

సీడ్ యాక్సెస్ రోడ్డులో ఫైర్ సేఫ్టీ వాహనాలకు సీఎం జెండా ఊపారు. అగ్నిమాపక శాఖ అధికారులు ఆ వాహనాల ప్రత్యేకతలను సీఎంకు వివరించారు. గ్రామీణ, అటవీ ప్రాంతాల్లో అత్యవసర పరిస్థితులకు ఉపయోగపడేలా... ప్రమాద ప్రాంతాలకు వేగంగా చేరుకుని తక్షణం అగ్నిమాపక సేవలు అందించేలా రూ.18.68 కోట్ల విలువైన 25 అధునాతన అగ్నిమాపక వాహనాలు అందుబాటులోకి వచ్చాయని అధికారులు తెలిపారు.

భారీ అగ్ని ప్రమాదాల సమయంలో నిరంతర నీటి సరఫరాకు ఉపయోగపడేలా రూ.14.79 కోట్ల విలువైన 20 వాటర్ బౌజర్లను సిద్ధంగా ఉంచుకున్నామని సీఎంకు అధికారులు చెప్పారు. ఒక్కో వాటర్ బౌజర్ 14వేల లీటర్ల నీటిని తరలించే సామర్థ్యం కలిగి ఉంటుందని... పట్టణ, పారిశ్రామిక ప్రాంతాల్లో మంటలను అదుపు చేయడంలో ఇవి కీలకంగా వ్యవహరిస్తాయని తెలిపారు. ఇరుకైన, రద్దీగా ఉండే ప్రాంతాల్లోనూ వేగంగా చేరుకునేలా రూ.6.37 కోట్ల విలువైన 13 క్విక్ రెస్పాన్స్ మల్టీపర్పస్ ఫైర్ ఫైటింగ్ వాహనాలను అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో రూపొందించినట్టు అధికారులు వెల్లడించారు.

ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు మాట్లాడుతూ... 'కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ నిధులతో మొత్తం రూ.252.86 కోట్ల వ్యయంతో దశలవారీగా ఆధునిక వాహనాలు, పరికరాలను సమకూరుస్తున్నాం. తొలి దశలో రూ.33 కోట్ల వ్యయంతో 65 అగ్నిమాపక వాహనాలను ఇప్పటికే అందుబాటులోకి తెచ్చాం. రెండో దశలో రూ.40 కోట్లతో 58 వాహనాలను ఇప్పుడే ప్రారంభించుకున్నాం. త్వరలో మూడో దశలోనూ మరిన్ని అగ్నిమాపక వాహనాలు, ఫైర్ ఫైటింగ్ పరికరాలను అందుబాటులోకి తీసుకురానున్నాం. వీటితో పాటు ఫైర్ స్టేషన్లల్లో మౌలిక వసతులపైనా ప్రత్యేక దృష్టి సారించాం. రాష్ట్రంలో 17 కొత్త ఫైర్ స్టేషన్ భవనాల నిర్మాణం జరుగుతోంది. ఒక్కో భవనానికి రూ.2.25 కోట్ల చొప్పున ఖర్చు పెడుతున్నాం. వీటిలో ఆరు భవనాల నిర్మాణం పూర్తయింది. మరో 36 ఫైర్ స్టేషన్లను ఆధునికీకరిస్తున్నాం. రాష్ట్రవ్యాప్తంగా అగ్నిమాపక సేవల మౌలిక వసతులను బలోపేతం చేస్తున్నాం" అని చెప్పారు. కార్యక్రమంలో హోం శాఖ మంత్రి అనిత, అగ్నిమాపక శాఖ డీజీ వెంకటరమణ, ఉన్నతాధికారులు పాల్గొన్నారు.







# ఆర్థిక స్వాతంత్ర్యానికి 'స్త్రీ శక్తి' బాట

## - ఉచిత బస్సు ప్రయాణానికి ఏడాది -





- **ఇప్పటికి 87.34 కోట్ల ప్రయాణాలు**
- **సగటున రోజుకు 24 లక్షలు**
- **'స్త్రీ శక్తికి సంవత్సరం-రెట్టింపైన ఆత్మగౌరవం' పేరుతో నేడు రాష్ట్రవ్యాప్త కార్యక్రమాలు**
- **మహిళలతో ప్రత్యేకంగా భేటీ కానున్న ముఖ్యమంత్రి చంద్రబాబు**

అమరావతి (చైతన్యరథం): రాష్ట్రంలో మహిళల ఆర్థిక సాధికారతకు 'స్త్రీ శక్తి' పథకం కొత్త అర్థాన్ని తీసుకొచ్చింది. సరిగ్గా ఏడాది క్రితం ఆగస్టు 15న ఈ పథకానికి కూటమి ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యాన్ని అందిస్తూ వారి రోజువారీ ప్రయాణ ఖర్చుల భారాన్ని తగ్గిస్తోంది. రాష్ట్రంలో ఎక్కడి నుంచి ఎక్కడికైనా, ఎన్నిసార్లయినా పరిమితులు లేకుండా ఉచితంగా ప్రయాణించే అవకాశం కల్పించడంతో మహిళల నుంచి విశేష ఆదరణ లభిస్తోంది. రోజుకు సగటున 24 లక్షల మంది మహిళలు ప్రయాణిస్తున్నారు. స్త్రీ శక్తి పథకం ప్రారంభం నాటి నుంచి ఇప్పటివరకు వివిధ వర్గాల మహిళలు 87.34 కోట్ల ప్రయాణాలు చేశారు. మహిళల ప్రయాణానికి ప్రభుత్వం రోజుకు రూ.8.53 కోట్లను సబ్సిడీగా అందిస్తోంది. పథకం అమల్లోకి వచ్చిన ఏడాది కాలంలో ఈ పథకం కోసం ప్రభుత్వం ఇప్పటిదాకా రూ.3,103 కోట్లు ఖర్చు పెట్టింది.

### ఆర్టీసీలో 76 శాతం బస్సులకు వర్తింపు

ఎక్స్‌ప్రెస్, అల్ట్రా పల్లె వెలుగు, పల్లె వెలుగు, మెట్రో ఎక్స్‌ప్రెస్, సిటీ ఆర్డినరీ.. ఇలా ఐదు కేటగిరీల బస్సుల్లో స్త్రీ శక్తి పథకాన్ని ప్రభుత్వం అమలు చేస్తోంది. మొత్తం 9,978 ఆర్టీసీ బస్సుల్లో 76 శాతం బస్సులు... అంటే 7,631 బస్సులను ఈ పథకానికి వినియోగిస్తున్నారు. ఆలయాలకు నడిపే ప్రత్యేక బస్సు సర్వీసుల్లోనూ ఈ సౌకర్యాన్ని మహిళలు వినియోగించుకునే అవకాశాన్ని ప్రభుత్వం కల్పించింది. స్త్రీ శక్తి పథకం రాక ముందు ఆర్టీసీ బస్సుల్లో మహిళల వాటా 40 శాతం ఉండగా.. ఇప్పుడు అది 62 శాతానికి పెరిగింది. రోజువారీ మహిళా ప్రయాణికుల సంఖ్య కూడా 9.47 లక్షల నుంచి 24 లక్షలకు చేరుకుంది. పథకం అమలవుతున్న బస్సుల్లో ఆక్యుపెన్సీ 93 శాతానికి చేరింది.

### చిరు వ్యాపారులకు ఊతం...
### తగ్గిన రోడ్డు ప్రమాదాలు

స్త్రీ శక్తి పథకం ద్వారా కేవలం ప్రయాణ ఖర్చును తగ్గించడం మాత్రమే కాకుండా.. మహిళలకు విద్య, ఉపాధి, వైద్యం, వ్యాపారం, ఇతర అవసరాలకు ఉపయోగపడుతోంది. కాలేజీలకు వెళ్లే వారికి, చిరు వ్యాపారం నిమిత్తం ఒక ఊరి నుంచి మరొక ఊరు వెళ్లేవారికి, దైవ దర్శనాలకు వెళ్లేవారికి ఎంతగానో ఉపయోగపడుతోంది. ఆధార్ కార్డును చూపిస్తే రాష్ట్ర సరిహద్దులో ఎక్కడి నుంచి ఎక్కడికైనా ప్రయాణించవచ్చు. తెలంగాణ, కర్ణాటక రాష్ట్రాల్లో ఇదే తరహా పథకాన్ని నాలుగు కేటగిరీల బస్సుల్లోనే అమలు చేస్తున్నారు. కాగా ఏపీలో ఐదు రకాల బస్సుల్లో మహిళలు ఉచితంగా ప్రయాణించే సౌకర్యాన్ని ప్రభుత్వం కల్పించింది. మరోవైపు ఈ పథకం అమలు చేసిన తర్వాత గ్రామీణ ప్రాంతాల్లో రోడ్డు ప్రమాదాలు గణనీయంగా తగ్గాయని అధికారులు ప్రభుత్వం దృష్టికి తెచ్చారు. చాలా మంది షేర్ ఆటోలు, వ్యక్తిగత వాహనాల ద్వారా ప్రయాణాలను తగ్గించుకుని ఆర్టీసీ బస్సులు ఎక్కుతుండడంతో ప్రమాదాల సంఖ్య కూడా చెప్పుకోదగ్గ స్థాయిలో తగ్గినట్టు అంచనా.

### మహిళలతో ముఖ్యమంత్రి ముఖాముఖి

పథకం ప్రవేశపెట్టి ఏడాదైన సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు శనివారం మహిళలతో ప్రత్యేకంగా భేటీ కానున్నారు. "స్త్రీ శక్తికి సంవత్సరం-రెట్టింపైన ఆత్మగౌరవం" పేరుతో రాష్ట్ర వ్యాప్తంగా కార్యక్రమాలు చేపట్టనున్నారు. రాజధాని అమరావతి పరేడ్ గ్రౌండ్‌లో స్వాతంత్ర్య దినోత్సవ కార్యక్రమం అనంతరం "స్త్రీ శక్తికి సంవత్సరం-రెట్టింపైన ఆత్మగౌరవం" కార్యక్రమంలో సీఎం చంద్రబాబు పాల్గొంటారు. పరేడ్ గ్రౌండ్ నుంచి సీఎం క్యాంపు కార్యాలయం వరకు స్త్రీశక్తి లబ్ధిదారులతో కలిసి ముఖ్యమంత్రి బస్సులో ముఖ్యమంత్రి ప్రయాణిస్తారు. క్యాంపు కార్యాలయంలో మహిళలతో కలిసి హై-టీలో పాల్గొంటారు. పథకం అమలవుతున్న తీరు, కలుగుతున్న లబ్ధి అంశాలపై మహిళలతో మాట్లాడి వారి అభిప్రాయాలు తెలుసుకుంటారు.



# బాధితుల కంటే నేరస్థులే జగన్‌కు ముఖ్యం

- సినిమాలో విలన్ల పాత్రలు కూడా ఇంతలా అరాచకాలు చేయవు
- రాజకీయాలకు జగన్ అనర్హుడు
- టీడీపీ జాతీయ అధికార ప్రతినిధి సోమిరెడ్డి ధ్వజం

అమరావతి (చైతన్యరథం): బాధితుల కంటే నేరస్థులపైనే ఎక్కువ సానుభూతి చూపుతూ వైఎస్ జగన్మోహన్ రెడ్డి విచిత్రమైన జైలు యాత్రలు చేయడం రాజకీయాలకే కళంకమని టీడీపీ జాతీయ అధికార ప్రతినిధి, ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి ఎద్దేవా చేశారు. జగన్ నేరస్థుల జైలు యాత్రను తప్పుబడుతూ శుక్రవారం సోమిరెడ్డి ఒక వీడియో విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... 16 నెలల పాటు జైలు అనుభవం ఉన్న జగన్మోహన్ రెడ్డికి జైలు ములాఖత్ నిబంధనలు, సీసీ టీవీ రికార్డింగ్ ప్రోటోకాల్స్ బాగా తెలిసినప్పటికీ, కావాలనే కూటమి ప్రభుత్వంపై బురదజల్లేందుకు నాటకాలాడుతున్నారు. సొంత నియోజకవర్గమైన పులివెందుల ప్రజలను కలిసేందుకంటే జైళ్ల చుట్టూ తిరగడమే ఎక్కువైందని స్థానికులు అసహ్యించుకుంటున్నారన్నారు. అసెంబ్లీకి రాకపోయినా, కనీసం స్వాతంత్ర్య దినోత్సవం రోజు జాతీయ జెండా ఎగరవేయకపోయినా, క్రిమినల్స్ కోసం వందల మందితో జైలు వద్దకు వచ్చి రౌడీయిజం చేయడం జగన్‌కే చెల్లిందని సోమిరెడ్డి ఆక్షేపించారు.

సమాజంలో శాంతికి విఘాతం కలిగించే రౌడీషీటర్లు, కల్తీ మద్యం నిందితులు, హంతకులు, కిడ్నాపర్లు, డ్రగ్స్ దందా చేసేవారు, బ్లేడ్ బ్యాచ్ సభ్యులు, మహిళలను వేధించిన సోషల్ మీడియా క్రిమినల్స్ వంటి ఎందరో అరాచక శక్తులను జగన్ పరామర్శించి అండగా నిలుస్తున్నారు. జోగి రమేష్, నందిగం సురేష్, పిన్నెల్లి రామకృష్ణారెడ్డి, వల్లభనేని వంశీ, అంబటి రాంబాబు, సీదిరి అప్పలరాజు వంటి వివాదాస్పద నేతల తప్పులను ఖండించకుండా..పరామర్శల యాత్రల పేరుతో నేరస్థులను వెనకేసుకొస్తున్నారు. తీర్థయాత్రలు, విజయయాత్రలు చూశాం కానీ, జగన్మోహన్ రెడ్డి నేరస్థులను పరామర్శించేందుకు జైలు యాత్రలు చేస్తూ గిన్నీస్ రికార్డు సాధించడం ఖాయమనిపిస్తోంది. ప్రజలు పూర్తిగా తిరస్కరించినా, 11 సీట్లకే పరిమితం చేసినా జగన్ తన నేర ప్రవృత్తిని ఇంకా మార్చుకోలేదు. సినిమాలో విలన్ పాత్రలు కూడా ఇంతలా అరాచకాలు చేయరు. రాజకీయ నాయకుల్లో ఉండాల్సిన లక్షణాలేవీ జగన్మోహన్ రెడ్డికి లేవు. రాజకీయాల్లో గెలుపు ఓటములు సహజం. కానీ రాజకీయాలకే కళంకం తెచ్చే విధంగా జగన్ వ్యవహరిస్తున్నారు. రాజకీయాలకు జగన్మోహన్ రెడ్డి అనర్హుడని సోమిరెడ్డి దుయ్యబట్టారు.



## వరుపుల రాజా సేవలు చిరస్మరణీయం

- జయంతి కార్యక్రమంలో మంత్రి నారాయణ



ప్రత్తిపాడు/కాకినాడ (చైతన్యరథం): దివంగత టీడీపీ నేత వరుపుల రాజా ప్రజలకు చేసిన సేవలు చిరస్మరణీయమని రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి, కాకినాడ జిల్లా ఇంచార్జి మంత్రి పొంగూరు నారాయణ అన్నారు. వరుపుల రాజా జయంతి సందర్భంగా కాకినాడ జిల్లా ప్రత్తిపాడులో శుక్రవారం ఆయన విగ్రహాన్ని మంత్రి నారాయణ ఆవిష్కరించి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మంత్రి నారాయణ మాట్లాడుతూ.. దివంగత వరుపుల రాజా జయంతి సందర్భంగా ఆయనకు ఘన నివాళులు అర్పిస్తున్నట్లు తెలిపారు. ప్రజా సేవకు అంకితమైన రాజా అనేక సేవా కార్యక్రమాలు చేపట్టి ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారని పేర్కొన్నారు. ప్రజల కోసం వరుపుల రాజా ఏర్పరచుకున్న ఆశయాలను ఆయన కుటుంబ సభ్యులు, అభిమానులు, ప్రజా ప్రతినిధులు ముందుకు తీసుకెళ్లడం ఆయనకు అందించే ఘనమైన నివాళి అన్నారు. ప్రస్తుతం ఎమ్మెల్యేగా కొనసాగుతున్న వరుపుల సత్య ప్రభ.. రాజా ఆశయాలను ముందుకు తీసుకెళ్లేందుకు కృషి చేస్తున్నారని తెలిపారు. వరుపుల రాజా ఆశయాల సాధనకు రాష్ట్ర ప్రభుత్వం కూడా తన వంతు సహకారం అందిస్తుందని మంత్రి నారాయణ స్పష్టం చేశారు. ప్రభుత్వం తరపున రాజా ఆశయాల కొనసాగింపునకు అవసరమైన విధంగా కృషి చేస్తామని తెలిపారు. వరుపుల రాజా విగ్రహావిష్కరణ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు వరుపుల సత్య ప్రభ, కొండబాబు, పంతం నానాజీ, కాకినాడ ఎంపీ సానా సతీష్, మాజీ ఎమ్మెల్యే వర్మ, తదితరులు పాల్గొన్నారు.

## బందరులో ఘనంగా 'హర్ ఘర్ తిరంగా' ర్యాలీ

- 100 అడుగుల భారీ జెండాతో ప్రదర్శన
- దేశ అభివృద్ధిలో ప్రతి పౌరుడూ భాగస్వామి కావాలన్న మంత్రి కొల్లు రవీంద్ర




మచిలీపట్నం (చైతన్యరథం): ఈ రోజు స్వేచ్ఛా వాయువులు పీలుస్తున్న ప్రతి పౌరుడూ.. దేశ సమగ్రతకై కట్టుబడి ఉండాలని రాష్ట్ర గనులు, భూగర్భ వనరులు, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర పేర్కొన్నారు. మచిలీపట్నంలో శ్రీవాసవి ఇనిస్టిట్యూట్ ఆధ్వర్యంలో 100 అడుగుల భారీ జెండా ర్యాలీని శుక్రవారం మంత్రి ప్రారంభించారు. కార్యక్రమంలో ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ల నారాయణరావు, కుంచె దుర్గాప్రసాద్, ఇతర నాయకులు పాల్గొన్నారు. విద్యార్థులతో కలిసి ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా దేశ పౌరులందరికీ మంత్రి రవీంద్ర 80వ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. దశాబ్దాల పోరాటం.. వేలాది మంది ప్రాణ త్యాగాల ఫలితం ఈ రోజు మనం అనుభవిస్తున్న స్వాతంత్ర్యం అన్నారు భారత దేశంలో స్వేచ్ఛా వాయువులు పీలుస్తున్న ప్రతి ఒక్కరూ స్వాతంత్ర్యం కోసం అమరులైన వారికి కృతజ్ఞత చాటుకోవాలి. ప్రతి నిత్యం వారి పోరాటాన్ని గుర్తు చేసుకోవాలి.

గాంధీజీ, సుభాష్ చంద్రబోస్, భగత్ సింగ్ లాంటి ఎంతో మంది వీరుల త్యాగాలు స్మరించుకోవాలి. భవిష్యత్ తరాలకు ఆయా పోరాటాల గురించి వివరించాలని మంత్రి కొల్లు రవీంద్ర పేర్కొన్నారు

# ప్రజలతో మమేకం.. 'ఇంటింటికీ తెలుగుదేశం'

- ప్రజల వాణి తెలుసుకుంటూ సాగుతున్న వైనం
- 19 రోజుల్లో 56.91 లక్షల కుటుంబాల సందర్శన
- ప్రతిరోజూ 3 లక్షలకు పైగా కుటుంబాలతో ప్రత్యక్షంగా టీడీపీ నేతలు, శ్రేణుల సంభాషణ
- కూటమి రెండేళ్ల అభివృద్ధి-సంక్షేమాన్ని వివరిస్తూ.. క్షేత్రస్థాయిలో ప్రజల సమస్యలపై ఆరా
- ప్రభుత్వం చేసిన మంచిని చెబుతూ.. సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తున్న పార్టీ శ్రేణులు





అమరావతి, (చైతన్యరథం): కూటమి ప్రభుత్వం రెండేళ్ల పాలనలో చేపట్టిన అభివృద్ధి, అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించడంతో పాటు.. క్షేత్రస్థాయిలో ప్రజల అభిప్రాయాలు, సమస్యలను నేరుగా తెలుసుకునే లక్ష్యంతో తెలుగుదేశం పార్టీ నిర్వహిస్తున్న "ఇంటింటికీ తెలుగుదేశం - 2 ఏళ్ల నమ్మకం - అభివృద్ధి, సంక్షేమం" కార్యక్రమం 19వ రోజు శుక్రవారం కూడా రాష్ట్రవ్యాప్తంగా ఉత్సాహంగా కొనసాగింది. 'ఇంటింటికీ తెలుగుదేశం' కార్యక్రమం కేవలం ప్రభుత్వ కార్యక్రమాలను వివరించే ప్రచార కార్యక్రమంగా కాకుండా ప్రజలతో నేరుగా మాట్లాడి వారి అభిప్రాయాలను తెలుసుకునే ప్రజా మమేక కార్యక్రమంగా కొనసాగుతోంది. ఇప్పటివరకు 56.91 లక్షల కుటుంబాలను టీడీపీ నాయకులు, కార్యకర్తలు నేరుగా కలిశారు. 19వ రోజు రాష్ట్రవ్యాప్తంగా 3,04,257 ఇళ్లను పార్టీ శ్రేణులు సందర్శించాయి. ప్రతిరోజూ మూడు లక్షలకు పైగా కుటుంబాలను కలుస్తూ కార్యక్రమాన్ని నిరంతర వేగంతో ముందుకు తీసుకెళ్తున్నారు.

ప్రతి ఇంటి వద్ద ప్రజలతో మాట్లాడి కూటమి ప్రభుత్వం రెండేళ్లలో చేపట్టిన అభివృద్ధి, అందించిన సంక్షేమ ఫలాలను వివరిస్తున్నారు. ప్రజల వద్దకు వెళ్లిన సందర్భంగా ప్రభుత్వ పథకాల ద్వారా వివిధ వర్గాలకు అందుతున్న ప్రయోజనాలు, మౌలిక వసతుల అభివృద్ధి, రైతులు, మహిళలు, యువత, పేదల కోసం చేపట్టిన కార్యక్రమాలను పార్టీ శ్రేణులు వివరిస్తున్నారు. వీటితోపాటు ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు, స్థానిక అవసరాలు, వారి అభిప్రాయాలను తెలుసుకుంటున్నారు.

ప్రజల సమస్యలను సంబంధిత ప్రజాప్రతినిధుల దృష్టికి తీసుకెళ్లేలా పార్టీ శ్రేణులు పనిచేస్తున్నాయి. దీంతో ప్రభుత్వం చేసిన మంచిని ప్రజలకు వివరించడంతో పాటు.. ప్రజల మాటను ప్రభుత్వానికి చేరవేసే వారధిగా 'ఇంటింటికీ తెలుగుదేశం' కార్యక్రమం కొనసాగుతోంది. రాష్ట్రవ్యాప్తంగా మూడు లక్షలకు పైగా కుటుంబాలతో ప్రతిరోజూ నేరుగా మమేకమవుతున్న పార్టీ నాయకులు, కార్యకర్తలు.. ప్రజలతో బంధాన్ని మరింత బలోపేతం చేసుకుంటూ కార్యక్రమాన్ని విజయవంతంగా ముందుకు తీసుకెళ్తున్నారు.

చైతన్యరథం



# నెలాఖరుకు వెలిగొండ, పోలవరం ఎడమ కాలువకు నీరు

- **90 శాతం పూర్తయిన పోలవరం సివిల్ వర్క్స్**
- **వెలిగొండ నిర్వాసితులకు 24 లోగా మరో రూ.600 కోట్లు**
- **విశాఖలో డేటాసెంటర్లకు 3 టీఎంసీల గోదావరి జలాలు**
- **36 ప్రాధాన్యతా ప్రాజెక్టుల నెలవారీ వర్క్ప్రోగ్రెస్ నివేదికకు సీఎం ఆదేశాలు**
- **జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు**

అమరావతి (చైతన్యరథం): ఈ నెలాఖరుకు వెలిగొండ, పోలవరం ఎడమ మెయిన్ కాలువ ద్వారి నీరిస్తామని రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు స్పష్టం చేశారు. ఐదేళ్ల జగన్ పాలనలో నిర్వీర్యమైన ఇరిగేషన్ రంగానికి పునర్జీవం పోస్తూ ముందుకెళుతున్నామన్నారు. పోలవరం, వెలిగొండ ప్రాజెక్టు లతో పాటు మొత్తం 36 ప్రాధాన్యతా ప్రాజెక్టులు, ఐడిసి లిఫ్ట్ స్కీం వంటి అంశాలతో పాటు, ఎల్ నినో ఏర్పడిన సందర్భంలో తాగునీటి అవసరాల నిమిత్తం తగిన ప్రణాళికలు రూపొందించే అంశాలపై ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించిన సమీక్ష సమావేశంలో చర్చించినట్లు రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు తెలిపారు. సీఎంతో సమీక్ష అనంతరం అమరావతి సచివాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మంత్రి నిమ్మల మాట్లాడుతూ పోలవరం ప్రాజెక్టు సివిల్ వర్క్స్ 90% పూర్తయ్యాయన్నారు. భూసేకరణ 94% పూర్తిచేశామని, అదేవిధంగా ఆర్ అండ్ ఆర్ నిర్వాసితుల తరలింపు 52% పూర్తయిందని, ఇలా మొత్తం పోలవరం ప్రాజెక్టు ప్రస్తుతానికి 77% పూర్తి చేశామని స్పష్టం చేశారు. మిగిలిన బ్యాలెన్స్ పనులు కూడా త్వరితగతిన, అనుకున్న షెడ్యూల్ ప్రకారమే జరుగుతున్నాయని పేర్కొన్నారు. అందులో ముఖ్యంగా ఆర్ అండ్ ఆర్, అదేవిధంగా భూసేకరణకు సంబంధించి, కాలనీలకు సంబంధించిన పనులు డిసెంబర్ నాటికి పూర్తయ్యే విధంగా... అంటే ప్రాజెక్టును ప్రారంభించడానికి ఆరు నెలలు ముందుగానే ఒక షెడ్యూల్‌ని రూపొందించుకుని, ఆ ప్రకారం ఆర్ అండ్ ఆర్, భూసేకరణ, కాలనీలు పూర్తి కావాలని సీఎం చంద్రబాబు ఆదేశించారని తెలిపారు.

అదేవిధంగా పోలవరం ప్రాజెక్ట్‌ను పర్యాటక కేంద్రంగానూ తీర్చిదిద్దుతున్నామన్నారు. 10,000 ఎకరాలతో రేడియల్ సర్వే చేసి, పోలవరం స్పిల్ వే




కి సంబంధించి బ్యూటిఫికేషన్, ఐకానిక్ మోడల్‌లో కనెక్టివిటీ బ్రిడ్జ్, హైవేస్ కనెక్టివిటీ, పోలవరం ప్రాజెక్ట్ నుంచి భద్రాచలం వరకు రివర్ బేస్డ్ టూరిజం అభివృద్ధి వంటి అంశాలపై సమీక్షలో చర్చించినట్లు మంత్రి నిమ్మల చెప్పారు.

## 2027 మార్చి నాటికే పోలవరం పూర్తి

పోలవరం ప్రాజెక్టుకు వాస్తవంగా నిర్దేశించిన షెడ్యూల్ 2027 డిసెంబర్ అయినప్పటికీ గోదావరి పుష్కరాల దృష్ట్యా ముందుగా మార్చి నాటికే పూర్తి చేయాలని సీఎం చంద్రబాబు ఆదేశించారన్నారు. దాని ప్రకారమే 2027 మార్చి కల్లా పోలవరం ప్రాజెక్టు పూర్తి చేసే లక్ష్యంగానే పనులు జరుగుతున్నాయని పేర్కొన్నారు. అందులో భాగంగానే ఇటీవల మొదటి సారి, గోదావరికి 14 లక్షల క్యూసెక్కుల వరద వచ్చినా పనులు ఆగకుండా జరగడం పట్ల సీఎం చంద్రబాబు అభినందించారని తెలిపారు. గ్యాప్-1 ఈసిఆర్‌ఎఫ్ పనులు 48%, గ్యాప్-2 ఈసిఆర్‌ఎఫ్ పనులు 36% పూర్తయ్యాయని వివరించారు. ఈసిఆర్‌ఎఫ్ డిజైన్స్ ప్రకారం పూర్తిస్థాయిలో 45.72 మీటర్ల ఎత్తుకు ప్రాజెక్ట్ నిర్మాణం చేపడుతున్నామన్నారు. ఈసిఆర్‌ఎఫ్ డ్యాం నిర్మాణం సమయంలో ఆ ప్రాంతంలో ఎంతో ప్రాముఖ్యత ఉన్న గండిపోచమ్మ దేవాలయాన్ని పరిరక్షిస్తూ, స్థానికుల సెంటిమెంట్ ను కాపాడేలా కార్యాచరణ చేపట్టాలని సీఎం ఆదేశించారన్నారు.

గత వైసీపీ ప్రభుత్వం పోలవరం ప్రాజెక్టును ప్రశ్నార్థకం చేసేసి, ఎప్పటికి పూర్తవుతుందో చెప్పలేము అన్నటువంటి దశ నుంచి, 2027 కల్లా పోలవరాన్ని పూర్తి చేస్తున్నామనే భరోసాను ప్రజలకు కల్పించామని స్పష్టం చేశారు. అదేవిధంగా పోలవరం లెఫ్ట్ మెయిన్ కెనాల్ (ఎల్‌ఎంసీ)కు 2019 - 2024 మధ్య ఐదేళ్లలో వైసీపీ ప్రభుత్వం ఒక్క రూపాయి కూడా ఖర్చు పెట్టలేదన్నారు. ఉత్తరాంధ్రాకి సాగునీరు, తాగునీరు, విశాఖపట్నానికి పారిశ్రామిక అవసరాలకు సైతం నీళ్ళిచ్చేటువంటి, పోలవరం ఎడమ ప్రధాన కాలువని ఐదు సంవత్సరాల పాటు గత ప్రభుత్వం నిర్లక్ష్యం చేసి, నీరుగారిస్తే, మళ్లీ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రూ.1500 నుండి 1800 కోట్ల రూపాయలు ఖర్చుచేసి, అత్యంత క్లిష్టమైన నిర్మాణాలను, 11 చోట్ల నేషనల్ హైవేస్‌ను క్రాస్ చేసే సంక్లిష్టమైన పనులను సైతం పూర్తి చేశామన్నారు. పంపా, తాండవ, ఏలేరు రిజర్వాయర్, అదేవిధంగా వరాహ, నదులను క్రాస్ చేసే పనులను కేవలం రెండేళ్ళలోనే పూర్తి చేసి ఈ నెలాఖరు కల్లా పోలవరం లెఫ్ట్ మెయిన్ కెనాల్ నుండి నీటిని విడుదల చేసి, అనకాపల్లి వరకు గోదావరి జలాలు తీసుకెళతామని మంత్రి నిమ్మల స్పష్టం చేశారు.

## విశాఖ డేటా సెంటర్లకు గోదావరి జలాలు

విశాఖపట్నంలో గూగుల్ తో పాటు వచ్చే ఇతర డేటా సెంటర్లకు అవసరమైన నీళ్లు ఎక్కడనుంచి తెస్తారని గొడ్డలి పార్టీ నేతలు కొందరు పిచ్చిమాటలు మాట్లాడుతున్నారు. ఇది జగన్ అసమర్ధ పాలన కాదనే విషయం ఆ పార్టీ నాయకులు తెలుసుకోవాలి. ప్రస్తుతం ఉన్నది అసాధ్యాలను సైతం సుసాధ్యాలు చేసే చంద్రబాబు నేతృత్వంలోని కూటమి పాలన. పోలవరం లెఫ్ట్ మెయిన్ కెనాల్ తో విశాఖకి, ఉత్తరాంధ్రాకి పుష్కలంగా నీరు వస్తుంది. గూగుల్, ఇతర డేటా సెంటర్స్ మొత్తం సంవత్సరానికి మూడు టిఎంసి ల నీళ్లు అవసరం అవుతాయి. ఆ నీటిని పోలవరం ఎడమ కాలువ ద్వారా అందిస్తామని మంత్రి నిమ్మల చెప్పారు.

## వెలిగొండ నిర్వాసితులకు మరో రూ.600 కోట్లు..

మూడు దశాబ్దాల కల వెలిగొండ ప్రాజెక్టు. ఆ వెలిగొండ ప్రాజెక్టుకు సంబంధించి హెడ్ రెగ్యులేటర్లు, టన్నెల్స్‌లో లైనింగ్, బెంచింగ్, ఫీడర్ కెనాల్ సిసి వాల్, లైనింగ్, నల్లమల సాగర్ కి సంబంధించిన రెగ్యులేటర్స్ పనులన్నీ ఈ నెల 25కి పూర్తి చేస్తాం. దానితో పాటుగా టన్నెల్-2 లో చిక్కుకున్న టిబిఎమ్‌ను కూడా దగ్గర దగ్గర 1900 టన్నుల ఐరన్ కి గానూ, ఇప్పటికే 1500 టన్నులు తొలగించామని చెప్పారు. మిగిలిన బ్యాలెన్స్ 400 టన్నులు కూడా బయటకు తెచ్చేందుకు నిర్విరామంగా రాత్రుళ్లు కూడా పనులు చేస్తున్నామన్నారు. వెలిగొండ పనులు పూర్తి చేసేందుకు మేము ఇప్పుడు కూడా ఇంత కష్టపడుతుంటే గతంలో పనులు పూర్తి కాకుండానే వెలిగొండ ప్రాజెక్ట్‌ను జాతికి అంకితం పేరిట జగన్ రెడ్డి ప్రజలను మోసం చేశాడని మంత్రి నిమ్మల ఆక్షేపించారు.

అదేవిధంగా వెలిగొండ నిర్వాసితులకు 900 కోట్ల రూపాయలు ఆర్ అండ్ ఆర్ ఇవ్వాల్సి ఉంటే, ఐదు సంవత్సరాల పాలనలో ఒక్క చిల్లి గవ్వ కూడా ఇచ్చేందుకు జగన్ కు మనసు రాలేదని, కానీ జాతికి అంకితం అంటూ దగా చేశాడని దుయ్యబట్టారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మళ్లీ ఆర్ అండ్ ఆర్ కి సంబంధించి ఇటీవలే రూ.318 కోట్ల రూపాయలు విడుదల చేసింది. మిగిలిన నిర్వాసితులకు ఇవ్వవలసిన రూ.600 కోట్లను 17వ తారీకు నుంచి ఒక షెడ్యూల్ ప్రకారం 24వ తేదీ లోపల ఇవ్వాలని సీఎం చంద్రబాబు నిర్ణయించారని మంత్రి నిమ్మల తెలిపారు.

వెలిగొండ ప్రాజెక్టు నిర్వాసితులకు సంబంధించి చిన్న చిన్న సమస్యలు కూడా గురువారం మార్కాపురం కలెక్టరేట్ లో జరిగిన సమావేశంలో గుర్తించామన్నారు. వాటిని కూడా మానవతా దృక్పథంతో ఎంతవరకు వీలయితే అంతవరకు సహాయం చేయమని సీఎం చంద్రబాబు చెప్పారన్నారు. అర్హులైన వారందరికీ మానవతా దృక్పథంతో న్యాయం చేసే బాధ్యత ఈ ప్రభుత్వం తీసుకుంటుందని ముఖ్యమంత్రి చెప్పారన్నారు.

## నెలవారీ ప్రోగ్రెస్ నివేదిక

హంద్రీనీవా, పోలవరం ఎల్ఎమ్‌సి, వెలిగొండ ప్రాజెక్టులను పూర్తి చేయడానికి ఒక షెడ్యూల్ ఇచ్చాం, ఆ షెడ్యూల్ ప్రకారం పూర్తి చేస్తున్నాం. భవిష్యత్తులో కూడా 36 ప్రాధాన్యతా ప్రాజెక్టులని పూర్తి చేయడానికి ఇరిగేషన్ క్యాలెండర్‌ని రూపొందించి, ప్రాజెక్టుల ప్రగతిపై నెలావారీ ప్రణాళిక వేసుకుని... ఏ నెలకానెల వర్క్ ప్రోగ్రెస్ రిపోర్ట్ ఇవ్వాలని సీఎం చంద్రబాబు ఆదేశించారని మంత్రి నిమ్మల తెలిపారు.

## లిఫ్టుల మరమ్మతులు, నిర్వహణ బాధ్యత ప్రభుత్వానిదే

గతంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 1040 లిఫ్టులు ఉంటే, అందులో పూర్తిస్థాయిలో పనిచేసేవి కేవలం 150 లిఫ్టులు మాత్రమే. 8 లక్షల ఎకరాల ఆయకట్టు లిఫ్ట స్కీం ల ద్వారా సాగవుతుండగా, ఈ స్కీంలు నిర్వీర్యమైపోవడంతో సగానికి పైగా సాగుదెబ్బతింది. ఐదు సంవత్సరాల గొడ్డలి పార్టీ పాలనలో ఆ లిఫ్టుల్ని నిర్వీర్యం చేసేస్తే రైతులందరూ వ్యవసాయం వదులుకున్న పరిస్థితి. ఆ లిఫ్టులన్నింటినీ ప్రభుత్వమే బాధ్యత తీసుకుని మరమ్మతులు చేయించి, 10 సంవత్సరాల పాటు ప్రభుత్వమే ఓ అండ్ ఎమ్ కూడా చేసేలా సీఎం చంద్రబాబు ఆదేశించారన్నారు.

## తాగునీటికే మొదటి ప్రాధాన్యత.

ఎల్ నినో, సూపర్ ఎల్ నినో నేపథ్యంలో తాగునీటికి ప్రథమ ప్రాధాన్యతని ఇవ్వాలని, కేంద్ర ప్రభుత్వం కూడా సూచించింది. 2027 జూన్ వరకు ఇప్పుడు ఉన్నటువంటి నీటిని భద్రపరుచుకోవాలని సూచించిందని తెలిపారు. కలెక్టర్ల ఆధ్వర్యంలో ప్రతి జిల్లాలోనూ ఇరిగేషన్, రెవెన్యూ, అగ్రికల్చం.. ఈ మూడు శాఖల సమన్వయంతో కలెక్టర్ల ఆధ్వర్యంలో ప్రజలు, రైతులకు ఎప్పటికప్పుడు అవగాహన కల్పిస్తూ తాగునీటికే ప్రథమ ప్రాధాన్యత ఇవ్వాలి. తాగునీటి అవసరాలని మించి ఎక్కడైనా నీళ్లు ఉంటే ఆరుతడి పంటలకు మాత్రమే ఉపయోగించుకోవాలని స్పష్టం చేశారు.

# రాష్ట్రంలో రోజూ 7 వేల టన్నుల చెత్త ఉత్పత్తి

- ముున్సిపాలిటీల్లో మిగిలిన 70 లక్షల టన్నుల చెత్త అక్టోబర్ నాటికి తొలగింపు
- 107 మున్సిపాలిటీల్లో సెప్టెంబర్ నెలాఖరులోగా ఫ్రెష్ వేస్ట్ ప్లాంట్ల ఏర్పాటు
- రాజమహేంద్రవరంలో మంత్రి నారాయణ



రాజమహేంద్రవరం (చైతన్యరథం): రాష్ట్రంలో ఘన వ్యర్థాల నిర్వహణను సమర్ధవంతంగా చేపట్టేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పొంగూరు నారాయణ తెలిపారు. రాజమహేంద్రవరంలో ఎమ్మెల్యేలు గోరంట్ల బుచ్చయ్య చౌదరి, ఆదిరెడ్డి వాసుతో కలిసి లెగసీ వేస్ట్ ప్రాసెసింగ్ ప్లాంట్‌ను శుక్రవారం మంత్రి పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి నారాయణ మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రతిరోజూ సుమారు 7 వేల టన్నుల చెత్త ఉత్పత్తి అవుతోందన్నారు.

గత ప్రభుత్వం ప్రజలపై చెత్త పన్ను విధించినప్పటికీ, లక్షల టన్నుల చెత్త గుట్టలను వదిలేసి వెళ్లిందని విమర్శించారు. కొండలా పేరుకుపోయిన 85 లక్షల టన్నుల చెత్తను ఇప్పటికే పూర్తిగా తొలగించామని మంత్రి తెలిపారు. మున్సిపాలిటీల్లో ఇంకా మిగిలి ఉన్న 70 లక్షల టన్నుల చెత్తను అక్టోబర్ నాటికి పూర్తిగా తొలగిస్తామని వెల్లడించారు.

**వేస్ట్ టు ఎనర్జీ ప్లాంట్ల ఏర్పాటు**

2014–19 మధ్య కాలంలో రాష్ట్రంలో 10 వేస్ట్ టు ఎనర్జీ ప్లాంట్లు ఏర్పాటు చేయాలని నిర్ణయించినట్లు మంత్రి నారాయణ తెలిపారు. అయితే గత ముఖ్యమంత్రికి సరైన అవగాహన లేకపోవడంతో ఆ ప్లాంట్లను రద్దు చేశారన్నారు. ప్రస్తుతం కడప, కర్నూలు, తిరుపతి, నెల్లూరు, విజయవాడ, పెద్దాపురం ప్రాంతాల్లో వేస్ట్ టు ఎనర్జీ ప్లాంట్లను ఏర్పాటు చేస్తున్నామని మంత్రి వివరించారు. పెద్దాపురంలో వేస్ట్ టు ఎనర్జీ ప్లాంట్ పూర్తయిన వెంటనే రాజమహేంద్రవరం నుంచి వచ్చే చెత్తను అక్కడికి తరలిస్తామని తెలిపారు.

**107 మున్సిపాలిటీల్లో ఫ్రెష్ వేస్ట్ ప్లాంట్లు**

వేస్ట్ టు ఎనర్జీ ప్లాంట్లు పూర్తయ్యేలోగా వ్యర్థాల నిర్వహణను సమర్థవంతంగా చేపట్టేందుకు రాష్ట్రంలోని 107 మున్సిపాలిటీల్లో ఫ్రెష్ వేస్ట్ ప్లాంట్లను ఏర్పాటు చేస్తున్నామని మంత్రి నారాయణ తెలిపారు. సెప్టెంబర్ నెలాఖరులోగా ఈ ప్లాంట్ల నిర్మాణాన్ని పూర్తి చేసి ఘన వ్యర్థాల నిర్వహణను చేపడతామని వెల్లడించారు.

**అన్ని మున్సిపాలిటీలకు ఒకేసారి..**

రాష్ట్రంలోని అన్ని మున్సిపాలిటీలకు ఒకేసారి ఎన్నికలు నిర్వహించాలని ముఖ్యమంత్రి సూచించారని మంత్రి నారాయణ తెలిపారు. విలీన గ్రామాలకు సంబంధించిన అంశంపై కోర్టు తీర్పు వెలువడిన అనంతరం మున్సిపల్ ఎన్నికల నిర్వహణపై నిర్ణయం తీసుకుంటామని మంత్రి స్పష్టం చేశారు.

# కేసు పోయినా... గెలిచినట్లు కలరింగ్!

- ఆళ్ల పిటిషన్ డిస్మిస్, సుప్రీంకోర్టు చీవాట్లు..అయినా 'సాక్షి' విచిత్ర విన్యాసాలు
- అమరావతి అసైన్డ్ భూముల కేసు కొట్టేసిన అత్యున్నత న్యాయస్థానం
- జగన్‌కు, ఆళ్ల రామకృష్ణారెడ్డికి దిమ్మతిరిగే షాక్
- కప్పిపుచ్చుకుంటూ సొంత మీడియాలో పులిహోర కబుర్లు



అమరావతి (చైతన్యరథం): ఆటల్లో గానీ, నిజ జీవితంలో గానీ ఓడిపోయిన వాడు అవమాన భారంతో తల దించుకుని ముఖం వెళతాడు. కానీ మన రాజకీయాల్లో.. ముఖ్యంగా మన సొంత మీడియా సామ్రాజ్యాల్లో.. ఓటమిని కూడా ఒలింపిక్స్ మెడల్ గెలిచినట్లుగా ప్రమోట్ చేయడం ఒక వినూత్న కళ! అందులో ఆరితేరింది సాక్షి మీడియా. అమరావతి ల్యాండ్ పూలింగ్ కేసులో అత్యున్నత న్యాయస్థానం (సుప్రీంకోర్టు) శుక్రవారం ఇచ్చిన తీర్పు, ఆ తర్వాత సాక్షి టీవీలో వెలువడిన 'సంచలన' స్క్రోలింగులు చూస్తే సగటు పాఠకుడికి మైండ్ బ్లాంక్ అవ్వడం ఖాయం.

**కోర్టులో ఏం జరిగింది?**

అమరావతి అసైన్డ్ భూముల ల్యాండ్ పూలింగ్‌పై మంగళగిరి మాజీ ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి దాఖలు చేసిన పిటిషన్‌ను సీజేఐ ధర్మాసనం శుక్రవారం డిస్మిస్ చేసింది. అసైన్మెంట్ భూములు స్వాధీనం చేసుకున్న తర్వాత పూలింగ్ చేశారని ఆళ్ల రామకృష్ణారెడ్డి ఆరోపించారు. కొందరికి లబ్ధి చేకూర్చేందుకు ప్రణాళిక ప్రకారం కుట్ర పన్నారని వాదించారు. అయితే.. రాజకీయ కారణాలతో ఇలాంటి అంశాలు లేవనెత్తుతున్నారని సీజేఐ పేర్కొన్నారు. ఆళ్ల రామకృష్ణారెడ్డి దాఖలు చేసిన పిటిషన్‌ను గతంలోనే హైకోర్టు క్వాష్ చేసింది. దీంతో ఆయన సుప్రీంకోర్టును ఆశ్రయించారు. దీనిపై విచారణ చేపట్టిన సుప్రీంకోర్టు.. హైకోర్టు నిర్ణయాన్ని సమర్థించింది. ఆళ్ల పిటిషన్‌ను డిస్మిస్ చేసింది. ఈ పిటిషన్ విచారణకు రాగానే ధర్మాసనం చీవాట్లు పెట్టింది. రాజకీయాన్ని కోర్టు హాలులోకి తెచ్చినందుకు గట్టిగానే క్లాస్ పీకింది. రాజకీయ పోరాటాలను న్యాయస్థానాల్లో పోరాడకూడదని అత్యున్నత న్యాయస్థానం స్పష్టం చేసింది.

"బాధితులైన ఏ ఒక్క రైతు కూడా కోర్టుకు రాలేదు, కేవలం ఒక రాజకీయ ప్రత్యర్థి వేసిన కేసు ఇది" అని తేల్చేస్తూ, పిటిషన్‌ను చెత్తబుట్టలో పడేసింది. అంటే.. లీగల్‌గా కేసుకు శుభం కార్డు పడింది.

**సాక్షి టీవీ స్క్రోలింగ్‌లు చూస్తే...**

వైసీపీ మైక్ పట్టుకున్న సొంత మీడియా (సాక్షి) స్క్రీన్ మీద చూస్తే సుప్రీంకోర్టు తీర్పే మరోలా కనిపిస్తుంది. ఆళ్ల పిటిషన్ డిస్మిస్ అయిందన్న వార్త ఎంత వెతికినా దొరకదు. కానీ, బులుగు కలర్ బ్రేకింగ్ బ్యానర్లలో తెల్లమొహం వేసిన తెలుపు అక్షరాలతో ఒకటే మోత.

**"అమరావతి రైతులపై సుప్రీంకోర్టు సంచలన వ్యాఖ్యలు!"**

**"రైతుల హక్కులను పరిరక్షిస్తాం... రైతులకు అన్యాయం జరిగితే ఊరుకోం!"**

**"నష్టపోయిన రైతుల పక్షాన ఉంటాం... రైతులు కోర్టులను ఆశ్రయించవచ్చు!"**

**అబ్బా... ఎంతటి విజయం! ఎంతటి సంచలనం! ఇది 'కవరింగ్' కాదు... క్రియేటివిటీ!**

డాక్టర్ ఆపరేషన్ సక్సెస్ అన్నారు... కానీ పేషెంట్ పోయాడు! అచ్చం ఇలాగే ఉంది కథ. పిటిషన్ కొట్టేశారు, కేసు పోయింది. కానీ జడ్జి మాత్రం.. రైతుల హక్కులు కాపాడతాం అన్నారు.. అంటూ సంబరాలు చేసుకుంటున్నారు. రాజకీయ నేతలు కోర్టులను వేదికగా చేసుకోవద్దు అని సుప్రీంకోర్టు మొట్టికాయలు వేస్తే... దాన్ని రైతులు కోర్టులను ఆశ్రయించవచ్చని సుప్రీంకోర్టు ఆప్యాయంగా పిలిచింది అని అనువాదం చేసుకోవడం ఒక్క సాక్షి లాంటి కవితాత్మక హృదయం ఉన్న వాళ్లకే సాధ్యం. రాజకీయాల్లో గెలుపోటములు సహజం. కోర్టు తీర్పులు అనుకూలంగా రావచ్చు, వ్యతిరేకంగా రావచ్చు. కానీ "రిజల్ట్ సున్నా" అని స్పష్టంగా తేలాక కూడా, వాదనల మధ్యలో కోర్టు అన్న ఒక సాధారణ మాటను పట్టుకుని "మేమే గెలిచాం" అని ప్రచారం చేసుకోవడం జర్నలిజం చరిత్రలోనే ఒక సరికొత్త 'కవరింగ్ సైన్స్'. ఒకపక్క అత్యున్నత న్యాయస్థానం "రాజకీయాలు కోర్టులో వద్దు" అని చెప్పింది. కానీ మీడియా మాత్రం "కోర్టు తీర్పులోనే మా రాజకీయాలు వెతుక్కుంటాం" అని భీష్మించుకు కూర్చుంది. ఇదీ మన సాక్షి తన పిచ్చి వీక్షక లోకం కోసం తాజాగా వండిన పులిహోర!

**దిమ్మతిరిగే షాక్**

రాజధాని అమరావతిపై విషం చిమ్ముతూ, చంద్రబాబు నాయుడు, మంత్రి నారాయణలను అక్రమ కేసులతో ఇబ్బంది పెట్టాలని చూసిన వైసీపీకి, మాజీ సీఎం జగన్‌కు, నాటి ఫిర్యాదుదారు ఆళ్ల రామకృష్ణారెడ్డికి సుప్రీంకోర్టులో దిమ్మతిరిగే షాక్ తగిలింది. అమరావతి ల్యాండ్ పూలింగ్‌లో అసైన్డ్ భూముల సమీకరణలో అక్రమాలు జరిగాయంటూ గత ప్రభుత్వ హయాంలో సీఐడీ ద్వారా బనాయించిన తప్పుడు ఎఫ్ఐఆర్‌ను ఏపీ హైకోర్టు గతంలోనే కొట్టివేయగా, దాన్ని సవాల్ చేస్తూ ఆళ్ల రామకృష్ణారెడ్డి దాఖలు చేసిన పిటిషన్‌ను సుప్రీంకోర్టు నిర్ద్వంద్వంగా తోసిపుచ్చింది. హైకోర్టు ఇచ్చిన ఉత్తర్వులను సమర్థిస్తూ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్య కాంత్, న్యాయమూర్తులు జస్టిస్ జయమాల్య బాగ్చీ, జస్టిస్ వి. మోహనలతో కూడిన ధర్మాసనం ఈ కేసును శాశ్వతంగా డిస్మిస్ చేసింది. రాజకీయ కక్షసాధింపుతోనే ఈ కేసు నమోదు చేశారనే ఏపీ హైకోర్టు వ్యాఖ్యలను సుప్రీం ధర్మాసనం పునరుద్ఘాటించింది. రాజధాని ల్యాండ్ పూలింగ్, జీఓల జారీ పరిపాలనాపరమైన విధాన నిర్ణయాలని.. ఏ ఒక్క బాధితుడూ కోర్టుకు రానప్పుడు రాజకీయ ప్రత్యర్థులు వేసిన పిటిషన్లకు చట్టబద్ధత ఉండదనే హైకోర్టు అభిప్రాయంతో సుప్రీంకోర్టు ఏకీభవించింది.

విచారణ సందర్భంగా సుప్రీంకోర్టు ధర్మాసనం చేసిన వ్యాఖ్యలు వైఎస్ఆర్‌సీపీ కక్షసాధింపు రాజకీయాలను నేరుగా ఎండగట్టాయి. "రాజకీయ యుద్ధాలను, ప్రత్యర్థులపై వైషమ్యాలను కోర్టుల వేదికగా పోరాడకూడదు అని ధర్మాసనం తీవ్ర అసహనం వ్యక్తం చేసింది. భూములు ఇచ్చిన రైతులు ఎవరూ స్వచ్ఛందంగా ముందుకు వచ్చి ఫిర్యాదు చేయలేదని, కేవలం రాజకీయ ప్రయోజనాల కోసం ఒక ప్రత్యర్థి రాజకీయ నేత పెట్టిన ఫిర్యాదుతో కేసులను నడిపించడాన్ని కోర్టులు ఎంతమాత్రం ఆమోదించబోవని సీజేఐ స్పష్టం చేశారు.

అధికారంలో ఉన్నప్పుడు సీఐడీ వ్యవస్థను అడ్డం పెట్టుకుని, అసైన్డ్ భూముల సేకరణలో ఇన్‌సైడర్ ట్రేడింగ్ జరిగిందంటూ వైసీపీ తీవ్రస్థాయిలో తప్పుడు ప్రచారం చేసింది. చంద్రబాబు, నారాయణలను జైలుకు పంపడమే లక్ష్యంగా ఆళ్ల రామకృష్ణారెడ్డితో ఫిర్యాదు చేయించి, ఎఫ్ఐఆర్‌లు నమోదు చేసి ఏళ్ల తరబడి హడావుడి సృష్టించింది. అయితే, ఈ ఆరోపణల్లో ఎలాంటి చట్టవిరుద్ధ అంశాలు గానీ, అవినీతి నిరోధక చట్టం కింద నేరాలు గానీ లేవని హైకోర్టు తేల్చి చెప్పగా.. ఇప్పుడు సుప్రీంకోర్టు కూడా అదే విషయాన్ని ధ్రువీకరించి వైసీపీ కుట్రలకు చరమగీతం పాడింది. కేవలం రాజకీయ కక్షసాధింపు తప్ప ఈ కేసులలో ఎలాంటి నిజం లేదని సర్వోన్నత న్యాయస్థానమే తేల్చిచెప్పడంతో.. అమరావతి పేరుతో ఏళ్ల తరబడి రాజకీయం చేసిన జగన్ రెడ్డికి, ఆళ్ల రామకృష్ణారెడ్డికి కోలుకోలేని న్యాయపరమైన ఎదురుదెబ్బ తగిలింది.



## ఎప్పుడూ పేదల పక్షానే కూటమి ప్రభుత్వం

- వైసీపీ ప్రభుత్వం దగా చేసినా అండగా నిలుస్తున్నాం
- టిడ్కో ఇళ్లు దక్కని వారికి సొమ్ము వెనక్కి అందించిన మంత్రి కొల్లు రవీంద్ర

మచిలీపట్నం (చైతన్యరథం): కూటమి ప్రభుత్వం ఎప్పుడూ ప్రజల పక్షాన మాత్రమే నిలుస్తుందని రాష్ట్ర గనులు, భూగర్భ వనరులు, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర పేర్కొన్నారు. మచిలీపట్నం నియోజకవర్గంలో 2018లో టిడ్కో ఇళ్లకోసం దరఖాస్తు చేసుకుని, డబ్బులు చెల్లించి ఇళ్లు దక్కని 1872 మందికి రూ.5.26 కోట్ల మొత్తాన్ని శుక్రవారం తిరిగి చెల్లించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ 2018లో టిడ్కో ఇళ్ల కోసం డబ్బు చెల్లించినప్పటికీ, గత వైసీపీ ప్రభుత్వం ఇళ్లు ఇవ్వకుండా దగా చేసింది. వైసీపీ ప్రభుత్వ దుర్మార్గం కారణంగా ఇళ్లు దక్కని వారికి ఆ డబ్బు వెనక్కి ఇచ్చే మహత్కర కార్యక్రమానికి శ్రీకారం చుట్టినందుకు ముఖ్యమంత్రి చంద్రబాబుకి, మున్సిపల్ శాఖ మంత్రి నారాయణకి మంత్రి రవీంద్ర ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ప్రభుత్వాన్ని నమ్మి ఇళ్లు లేని వారంతా స్థోమతను బట్టి డబ్బు చెల్లించారు. కానీ జగన్ రెడ్డి ఐదేళ్ల పాటు ఇళ్లు కేటాయించకుండా దగా చేశారు. ఎన్నికల సమయంలో వైసీపీ నేతలు తమ అనుకున్నవారికి ఇళ్లు మంజూరు చేసి నిజమైన అర్హులను దగా చేశారు. మచిలీపట్నంలో సుమారు 6200 ఇళ్లు నిర్మించాం. అర్హుల జాబితాలు సిద్ధం చేశాం. 2304 ఇళ్లు పూర్తి చేశాం. ప్రభుత్వం మారిపోవడంతో.. జగన్ రెడ్డి ఇళ్ల పంపిణీ మొత్తాన్ని గాలికి వదిలేశాడు. అలా ఇళ్లు రాని సుమారు 1872 మందికి రూ.5.26 కోట్లు వెనక్కి ఇవ్వాలని నిర్ణయించాం. శుక్రవారం నుండి పంపిణీ ప్రారంభిస్తున్నాం. ఐదేళ్ల వైసీపీ పాలనలో ప్రజలు ఆ డబ్బుపై కూడా ఆశలు వదులుకున్నారు. ఇళ్లు ఎలాగూ రాలేదు కనీసం డబ్బు అయినా వెనక్కి ఇవ్వాలని చాలా మంది కోరారు. వారి విన్నపం మేరకు నేడు డబ్బులు వెనక్కి చెల్లించడం ద్వారా కూటమి ప్రభుత్వం పేదలకు జవాబుదారీగా ఉంటుందని నిరూపించాం.

ఇళ్ల నిర్మాణాల పేరుతో పేదలను జగన్ రెడ్డి, వైసీపీ నేతలు దగా చేశారు. మచిలీపట్నంలో దొంగ పట్టాలు సృష్టించి పేదలను ముంచేశారు. వైసీపీ నేతలు పంచినవి ఫేక్ పట్టాలని కోర్టు కూడా తేల్చింది. పేదలకు నోటీసులొస్తుంటే.. బెదిరించి వాటితో వైసీపీ నేతలకు సంబంధం లేదని సంతకాలు పెట్టాలని బెదరించడం సిగ్గుచేటు. అర్హత కలిగిన ప్రతి ఒక్కరికీ న్యాయం చేస్తాం. కూటమి ప్రభుత్వం ప్రజల పట్ల ఎప్పుడూ చిత్తశుద్ధితో, బాధ్యతగా ఉంటుందని మంత్రి కొల్లు రవీంద్ర పేర్కొన్నారు.

# అభివృద్ధిలో దేశానికే ఆదర్శంగా మచిలీపట్నం

- తాగునీటికి అవస్థలుపడే పరిస్థితి నుండి.. ప్రతి ఇంటికీ కుళాయి ఏర్పాటు
- సంక్షేమం, అభివృద్ధికి సమ ప్రాధాన్యం
- రోడ్లు, డ్రైనేజీలు, తాగునీటి ప్రాజెక్టులకు పెద్దఎత్తున నిధులు
- ఓవర్ హెడ్ రిజర్వాయర్ శంకుస్థాపనలో మంత్రి కొల్లు రవీంద్ర




మచిలీపట్నం (చైతన్యరథం): మచిలీపట్నంలోని ప్రతి ఇంటికీ సురక్షితమైన తాగునీరు అందించడమే లక్ష్యంగా పని చేస్తున్నానని రాష్ట్ర గనులు, భూగర్భ వనరులు, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర పేర్కొన్నారు. కరగ్రహారం పరిధిలోని బాబానగర్‌లో రూ.74 లక్షల వ్యయంతో ఓవర్ హెడ్ స్టోరేజి రిజర్వాయర్‌కు శుక్రవారం మంత్రి శంకుస్థాపన చేశారు. ఆర్టీసీ ఛైర్మన్ కొనకళ్ల నారాయణరావు, డీసీఎంఎస్ ఛైర్మన్ బండి రామకృష్ణ, ఏఎంసీ ఛైర్మన్ కుంచె దుర్గాప్రసాద్ సహా పలువురు నాయకులు, అధికారులతో కలిసి భూమి పూజ చేసి.. పనుల్ని ప్రారంభించారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ.. మచిలీపట్నంలో ఉపాధి హామీ పథకంతో వందల కోట్ల నిధులు తీసుకొచ్చి అభివృద్ధి చేశామన్నారు. ఐదేళ్ల వైసీపీ పాలనలో కేంద్రం నుండి నిధులు తెచ్చుకోవడం చేతకాలేదు. గ్రామాల్లో రోడ్లు వేయలేదు. అభివృద్ధిని గాలికి వదిలేశారు. కూటమి అధికారంలోకి వచ్చాక రోడ్లు, డ్రైనేజీ పనులు చేపడుతున్నాం. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి పనిచేస్తేనే అభివృద్ధి సాధ్యమని గుర్తించి కలిసి అడుగేస్తున్నాం.

గతంలో బందరు మున్సిపాలిటీ సహా అనేక ప్రాంతాల్లో తాగునీటి కోసం ప్రజలు బిందెలతో రోడ్లపై కాపుకాయాల్సి వచ్చేది. స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుండి బందరులో ఏడు రిజర్వాయర్లు ఉంటే.. 2014-19 మధ్య కొత్తగా 8 రిజర్వాయర్లు కట్టించి ఇంటింటికీ మంచినీరు అందించాం. గ్రామీణ ప్రాంతాల్లో కూడా సమస్య పరిష్కరించేలా చర్యలు తీసుకుంటున్నాం. జల్ జీవన్ మిషన్ పథకంతో ప్రతి ఇంటికీ తాగునీటి కులాయిలు ఏర్పాటు చేస్తున్నాం. జల్ జీవన్ మిషన్ ద్వారా ఇప్పటికి రూ.6 కోట్లు వచ్చాయి. బాబానగర్‌లో రూ.28 లక్షలతో పైపులైన్లు ఏర్పాటు చేస్తున్నాం. ఇప్పుడు రూ.74 లక్షల వ్యయంతో ఓవర్ హెడ్ రిజర్వాయర్ నిర్మిస్తున్నాం. ఖాలేకాన్ పేట నుండి చిన్నాపురం వరకు అన్ని ప్రాంతాలకు తాగునీటి సమస్యను పూర్తిగా పరిష్కరించేలా చర్యలు తీసుకుంటున్నాం. ముందస్తు చర్యల్లో భాగంగా ఓవర్ హెడ్ రిజర్వాయర్లు ఏర్పాటు చేసుకుంటున్నాం.

మచిలీపట్నంలో అనేక సమస్యలున్నాయి. వాటన్నింటినీ పరిష్కరించే లక్ష్యంతో పని చేస్తున్నాను. 2014-19 మధ్య కాలంలో బందరులో 6200 టిడ్కో ఇళ్లు కట్టించాం. వైసీపీ ప్రభుత్వం ఐదేళ్లపాటు వాటిని లబ్దిదారులకు ఇవ్వకుండా వేధిస్తే మనం రాగానే అన్నింటినీ పంపిణీ చేశాం. కరగ్రహారం వద్ద సెంటు పట్టాల పేరుతో వైసీపీ నాయకులు డ్రామాలాడారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఆ ప్రాంతం మొత్తాన్ని మెరుగు పరిచాం. తాగునీరు, డ్రైనేజీ సదుపాయాలు కల్పించేలా కృషి చేస్తున్నాం.

మరోవైపు రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం వచ్చే సమయానికి రాష్ట్ర ఖజానా మొత్తం ఖాళీ చేశారు. అప్పుల్లో ముంచేశారు. కూటమి అధికారంలోకి చేపట్టిన తర్వాత వారు చేసిన అప్పులు తీర్చేందుకు అవస్థలు పడాల్సి వస్తోంది. మనకు వచ్చే ఆదాయం మొత్తం జీతాలకే సరిపోతోంది. అయినప్పటికీ.. ఆదాయం సృష్టించుకుంటూ అభివృద్ధి చేసుకుంటూ ముందుకు సాగుతున్నాం. పరిశ్రమలు తీసుకొస్తున్నాం. పెట్టుబడులు వస్తున్నాయి. బందరు పోర్టును వచ్చే మార్చి నాటికి పూర్తి చేయబోతున్నాం. మెడికల్ కాలేజీ అభివృద్ధి జరుగుతోంది. రాష్ట్రాన్ని అభివృద్ధి చేయాలి. ప్రతి పౌరుడికీ సంక్షేమ పథకాలు అందించాలన్నదే కూటమి ప్రభుత్వ లక్ష్యం. స్థానిక సంస్థల ఎన్నికల్లో మన సత్తా ఏంటో చూపించాలి. ప్రతి గ్రామంలో కూటమి జెండా ఎగరాలి. ప్రతి గడపనా అభివృద్ధి కనిపించాలన్నదే కూటమి ప్రభుత్వ ధ్యేయం అని మంత్రి కొల్లు రవీంద్ర పేర్కొన్నారు.

# అసెంబ్లీ సమావేశాలకు పటిష్ట భద్రత



అమరావతి (చైతన్యరథం): ఈ నెల 17 నుంచి ప్రారంభం కానున్న అసెంబ్లీ సమావేశాలకు అన్ని రకాలుగా పటిష్ఠ భద్రతా ఏర్పాట్లు చేయాలని అధికారులను సభాపతి చింతకాయల అయ్యన్నపాత్రుడు, శాసన మండలి ఛైర్మన్ కొయ్యే మోషేన్ రాజు ఆదేశించారు. అసెంబ్లీ సమావేశాల ఏర్పాట్లు, భద్రతపై డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణరాజు, ఉన్నతాధికారులతో కలిసి శుక్రవారం ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. వర్షాకాల సమావేశాల సందర్భంగా అసెంబ్లీ పరిసరాల్లో భద్రత, బందోబస్తు, సమన్వయంపై కీలకంగా చర్చించినట్లు తెలుస్తోంది. ఈ సమావేశానికి డిప్యూటీ స్పీకర్ కనుమూరి రఘు రామకృష్ణంరాజు, అడిషనల్ డీజీ లా అండ్ ఆర్డర్ ఎన్.మధుసూదన్ రెడ్డి, గుంటూరు ఎస్పీ వకుల్ జిందాల్, ఐఎస్‌డబ్ల్యూ ఎస్పీ ఆరిఫ్ హాఫీజ్ హాజరయ్యారు.

సభా ప్రాంగణంలోకి వచ్చే సందర్శకులకు ఈసారి డిజిటల్ పాసులను జారీ చేయనున్నారు. గుర్తింపు కార్డు తప్పనిసరి చేయడంతో పాటు ఎంట్రీ, ఎగ్జిట్ పాయింట్ల వద్ద పాసుల స్కానింగ్ అనంతరమే అనుమతిస్తారు.

పెండింగ్ ప్రశ్నలకు సత్వరమే సమాధానాలు ఇవ్వాలని, సభా హామీల అమలుకు బలమైన వ్యవస్థను ఏర్పాటు చేయాలని స్పీకర్ దిశానిర్దేశం చేశారు. అలాగే సభ్యుల మెడికల్ బిల్లులు, పింఛను పెంపు ప్రతిపాదనలను త్వరితగతిన పరిష్కరించాలన్నారు. సభ ప్రారంభమైన తర్వాత బిజినెస్ అడ్వైజరీ కమిటీ (బీఏసీ) భేటీ అయి సమావేశాలు ఎన్ని రోజులు నిర్వహించాలనే దానిపై తుది నిర్ణయం తీసుకుంటుంది.

సభకు హాజరుకాకుండా బయట ఉండి ప్రజాప్రతినిధుల నివాసాలపై మాజీ మంత్రి పేర్ని నాని చెడు వ్యాఖ్యలు చేయడం బాధ్యతారాహిత్యమని స్పీకర్ అయ్యన్నపాత్రుడు ఆగ్రహం వ్యక్తం చేశారు. వైసీపీ సభ్యులు సభకు వచ్చి ప్రజా సమస్యలపై చర్చించాలని, అసెంబ్లీకి వస్తే డీఎస్సీపై మంత్రి నారా లోకేష్ సమాధానం ఇస్తారని స్పష్టం చేశారు. సభకు రాకుండా జీతాలు తీసుకోవడం సరికాదని, సమావేశాలకు హాజరయ్యాకే వేతనాలు తీసుకోవాలని సూచించారు.

## స్వాతంత్ర్య స్ఫూర్తితో స్వర్ణాంధ్ర సాధనకు అడుగులు

**- 80వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా రాష్ట్ర ప్రజలకు మంత్రి అచ్చెన్నాయుడు శుభాకాంక్షలు**



అమరావతి (చైతన్యరథం): 80వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా రాష్ట్ర ప్రజలందరికీ వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. భారతదేశానికి స్వేచ్ఛా వాయువులు అందించేందుకు తమ ప్రాణాలను సైతం తృణప్రాయంగా అర్పించిన మహనీయుల త్యాగాలను ప్రతి భారతీయుడు స్మరించుకోవాల్సిన పవిత్ర సందర్భం స్వాతంత్ర్య దినోత్సవమని పేర్కొన్నారు. ఎందరో మహనీయుల త్యాగాలు, పోరాటాలు, బలిదానాల ఫలితమే నేడు మనం అనుభవిస్తున్న స్వేచ్ఛ. వారి త్యాగాలను స్మరించుకోవడమే కాకుండా, వారు కలలుగన్న సుసంపన్నమైన భారతదేశ నిర్మాణంలో ప్రతి ఒక్కరం భాగస్వాములు కావాలి అని మంత్రి అచ్చెన్నాయుడు పిలుపునిచ్చారు.

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో ప్రపంచంలో బలమైన ఆర్థిక, సాంకేతిక శక్తిగా దేశం ఎదుగుతోందని, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి, సంక్షేమం, సంపద సృష్టి లక్ష్యాలతో ముందుకు సాగుతోందని తెలిపారు. రైతులు, మహిళలు, యువత, కార్మికులు, పేదలు సహా అన్ని వర్గాల ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపరుస్తూ 'స్వర్ణాంధ్రప్రదేశ్--2047' లక్ష్యసాధన దిశగా ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. స్వాతంత్ర్యం మనకు మహనీయులు అందించిన అమూల్యమైన వారసత్వం. దానిని కాపాడుకోవడం, దేశ సమగ్రతను పరిరక్షించడం మనందరి బాధ్యత. కుల, మత, ప్రాంతాలకు అతీతంగా ఐకమత్యంతో ముందుకు సాగుదాం. స్వాతంత్ర్య సమరయోధుల ఆశయాలను స్ఫూర్తిగా తీసుకొని అభివృద్ధి చెందిన భారత్, సుసంపన్నమైన ఆంధ్రప్రదేశ్ నిర్మాణంలో ప్రతి ఒక్కరం భాగస్వాములమవుదాం అని మంత్రి అచ్చెన్నాయుడు ఆకాంక్షించారు. ఈ 80వ స్వాతంత్ర్య దినోత్సవం రాష్ట్ర ప్రజలందరి జీవితాల్లో ఆనందం, శాంతి, సౌభాగ్యం నింపాలని కోరుకుంటూ ప్రతి ఒక్కరికీ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.

# పేదల జీవితాలతో ఆడుకుంటే సహించేది లేదు

- నకిలీ పట్టాల బాధితులకు న్యాయం చేస్తాం
- మంత్రి కొల్లు రవీంద్ర స్పష్టీకరణ
- ఎన్నికల సమయంలో రాజకీయ లబ్దికోసం పేర్ని నాని, కిట్టూ మోసం చేశారని మంత్రికి బాధిత మహిళల మొర





మచిలీపట్నం (చైతన్యరథం): పేదల ఆశలతో ఆటలాడుకోవాలని ప్రయత్నించే ఏ ఒక్కర్నీ వదిలి పెట్టే ప్రసక్తే లేదని, ప్రతి ఒక్కరికీ చట్టపరంగా తగిన గుణపాఠం చెబుతామని రాష్ట్ర గనులు, భూగర్భ వనరులు, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర హెచ్చరించారు. మచిలీపట్నం తెలుగుదేశం పార్టీ కార్యాలయం వద్ద శుక్రవారం మంత్రి ప్రజా దర్బార్ నిర్వహించారు. గత ప్రభుత్వ హయాంలో మంజూరు చేసిన ఇళ్ల పట్టాలతో పలువురు మహిళలు వచ్చి మంత్రికి ఫిర్యాదు చేశారు. నకిలీ ఇళ్ల పట్టాలతో మోసం చేశారని ఫిర్యాదు చేయగా.. ప్రతి ఒక్కరికీ న్యాయం చేస్తానని హామీ ఇచ్చారు.

అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. 2024 ఎన్నికల నోటిఫికేషన్ విడుదలైన తర్వాత వైసీపీ నేతలు పేర్ని నాని, పేర్ని కిట్టూ ఆధ్వర్యంలో నకిలీ పట్టాలు పంపిణీ చేసి నియోజకవర్గ ప్రజల్ని దగా చేశారు. దొంగ సంతకాలు, నకిలీ ముద్రలతో ఎక్కడా లేని సర్వే నెంబర్లు, కాలువ గట్లు, సాగునీటి కాలువల సర్వే నెంబర్లతో పట్టాలిచ్చి ఎన్నికల్లో గెలవాలనే కుట్ర చేశారు. ఇళ్ల స్థలాలు ఇవ్వడం తప్పు కాదు. కానీ ఆయా స్థలాలకు ఉన్న అడ్డంకులన్నీ తొలగించుకోవాలి. నివాస యోగ్యం కాని ప్రాంతాల్లో ఇళ్ల స్థలాలివ్వడాన్ని గతంలోనే ఎండగట్టి ఉద్యమించాం. తాజాగా ఆ పట్టాలన్నీ కూడా నకిలీ పట్టాలుగా కోర్టు కూడా నిర్ధారించింది. లబ్ధిదారులకు నోటీసులు అందించి న్యాయం చేయమని కోర్టు సూచించింది. దీంతో ఆ పట్టాలు మేమివ్వలేదని, వైసీపీ ప్రభుత్వానికి ఎలాంటి సంబంధం లేదని సంతకాలు పెట్టాలంటూ మహిళల్ని పేర్ని నాని బెదిరించారు. రాజకీయాల కోసం ఇంత దిగజారి వ్యవహరించాలా? పేదల జీవితాలతో ఆడుకోవాలా? పేదలకు పట్టాలిస్తే తప్పేంటి అని ప్రశ్నించిన పేర్ని నాని, పేర్ని కిట్టూ ఈ నోటీసులకు ఏం సమాధానం చెబుతారు? పేదలకు ఇళ్ల స్థలాలివ్వడం తప్పు కాదు. నివాసయోగ్యమైన ప్రాంతాల్లో స్థలాలు కేటాయించాలి. అంతేగానీ వాగులు వంకల్లో స్థలాలిచ్చి పేదల్ని దగా చేస్తే చూస్తూ ఊరుకునేది లేదు. ఇళ్ల పట్టాలు పొందిన వారందరికీ హామీ ఇస్తున్నాం. ప్రతి ఒక్కరికీ న్యాయం చేస్తాం. నివాసయోగ్యమైన ప్రాంతాల్లో ఇళ్ల పట్టాలు అందించి తీరుతాం. పేదలను దగా చేయాలని చూసిన ప్రతి ఒక్కరిపైనా చర్యలు తీసుకుంటాం. ఎన్నికల నోటిఫికేషన్ వచ్చిన తర్వాత కూడా పట్టాలపై సంతకాలు పెట్టించి పంచారు. అప్పట్లోనే పోరాటం చేసి తహశీల్దార్ కార్యాలయంలో నకిలీపట్టాలను పట్టుకున్నాం. దుర్మార్గపు రాజకీయాలు చేసే వారికి శాశ్వత సమాధి కట్టితీరుతామని మంత్రి కొల్లు రవీంద్ర హెచ్చరించారు.

# శిక్షణతో సుశిక్షుతులైన
# యోధుల్లా యువత

- నైపుణ్యాభివృద్ధికి కూటమి ప్రభుత్వం ప్రాధాన్యత
- ఉద్యోగ కల్పనపై క్లియర్ విజన్‌తో సీఎం చంద్రబాబు
- యువత భవితకు మంత్రి లోకేష్ భరోసా
- పారదర్శకంగా జరిగిన డీఎస్సీపై 'జెన్‌జీ' దీక్షల పేరిట గొడ్డలి పార్టీ వీధి నాటకాలు
- గత ప్రభుత్వ హయాంలో ఏపీపీఎస్సీ స్కాం.. నిరుద్యోగుల జీవితాలతో చెలగాటం
- సీడాప్ ఛైర్మన్ దీపక్ రెడ్డి



అమరావతి (చైతన్యరథం): కూటమి ప్రభుత్వం గత ఏడాది పారదర్శకంగా నిర్వహించిన మెగా డీఎస్సీపై గత కొన్ని రోజులుగా గొడ్డలి పార్టీ నాయకులు వీధి నాటకాలు మొదలుపెట్టారని సీడాప్ ఛైర్మన్ దీపక్ రెడ్డి విమర్శించారు. అత్యంత పకడ్బందీగా ఎలాంటి లొసుగులు లేకుండా జరిగిన డీఎస్సీలో అక్రమాలు జరిగాయంటూ వెనుక పెద్ద పెద్ద ఫ్లెక్సీలు పెట్టుకుని 'జెన్-జీ'యువత కోసం పోరాడుతున్నట్లు ఫోజులు కొడుతున్నారని ఎద్దేవా చేశారు. తీరా ఆ ఫ్లెక్సీల కింద కూర్చున్న వారిని చూస్తే ఒక్కరంటే ఒక్కరు కూడా జెన్-జీ యువత కనిపించడం లేదని, అంతా 60 ఏళు దాటిన రాజకీయ నిరుద్యోగులేనని అన్నారు. యువత పేరు చెప్పుకుని ఇలాంటి చౌకబారు రాజకీయాలు చేయడం సిగ్గుచేటని మండిపడ్డారు. మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. నిజంగా యువత గురించి ఆలోచించే చిత్తశుద్ధి ఉంటే.. యువతకు ఉద్యోగాలు, నైపుణ్యాభివృద్ధి, మెరుగైన అవకాశాల కోసం పోరాడాలని సూచించారు. అంతేకానీ ఫ్లెక్సీలు పెట్టుకుని, యువత పేరును అడ్డుపెట్టుకుని రాజకీయ డ్రామాలు చేయడం వల్ల ప్రజలను మోసం చేయలేరని దీపక్ రెడ్డి స్పష్టం చేశారు. డీఎస్సీ గురించి మాట్లాడే అర్హత గొడ్డలి పార్టీకి లేదు. డీఎస్సీలో మెరిట్ సాధించిన విద్యార్థులను అవమానపరిచేలా ప్రవర్తించడం ఎంతవరకు న్యాయం? ఈ రోజు ఏ ఒక్క నిరుద్యోగి కూడా వైసీపీ మాటలు నమ్మే పరిస్థితిలో లేదు. ఎందుకంటే, కూటమి ప్రభుత్వం త్వరలోనే మరో డీఎస్సీని తీసుకురాబోతోంది. నిరుద్యోగ యువత అంతా ఆ పరీక్షలకు సిద్ధమవుతూ జగన్ బ్యాచ్ డ్రామాలను పట్టించుకునే స్థితిలో లేరని దీపక్ రెడ్డి అన్నారు.

## జగన్ క్షమాపణ చెప్పాలి

మరోవైపు తాజాగా కోర్టులో సిట్ సమర్పించిన నివేదికలోని వివరాలను చూస్తే.. గత వైసీపీ పాలనలో ఏపీపీఎస్సీ ద్వారా నిరుద్యోగ యువత జీవితాలతో ఎలా ఆడుకున్నారో స్పష్టంగా బట్టబయలైంది. యువత భవిష్యత్తును నాశనం చేసినందుకు జగన్మోహన్ రెడ్డి స్వయంగా వచ్చి రాష్ట్ర యువతకు బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేస్తున్నాను. కూటమి ప్రభుత్వం యువతకు ఉద్యోగాలు ఇవ్వడం లేదంటూ వైసీపీ పనిగట్టుకుని చేస్తున్న దుష్ప్రచారాలను ప్రజలు నమ్మరు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సమర్థవంతమైన నాయకత్వంలో 'స్వర్ణాంధ్ర విజన్ 2047' అనే పక్కా ప్రణాళికతో ప్రభుత్వం ముందుకు వెళ్తోంది. తెలుగు జాతిని దేశంలోనే కాదు, ప్రపంచ స్థాయిలోనే నెంబర్-1 స్థానంలో నిలపాలన్నదే మా లక్ష్యం. ప్రస్తుతం భారతదేశం మొత్తానికి వస్తున్న పెట్టుబడుల్లో ఏకంగా 25 శాతం కేవలం మన ఆంధ్రప్రదేశ్‌కే వస్తున్నాయి. పెట్టుబడుల ఆకర్షణలో దేశంలోనే ఏపీ నెంబర్-1 స్థానంలో నిలిచింది. చంద్రబాబుపై పారిశ్రామికవేత్తలకు ఉన్న నమ్మకానికి ఇది నిదర్శనం. గత వైసీపీ ప్రభుత్వంతో పోలిస్తే, కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు 6 రెట్లు (600%) పెరిగాయి. రూ. 11,37,000 కోట్ల ప్రాజెక్టులు ఇప్పటికే రాష్ట్రంలో గ్రౌండింగ్ అయ్యాయి. వీటి ద్వారా దాదాపు 10 లక్షల ఉద్యోగాలు ఖాయంగా రాబోతున్నాయి. ఈ ప్రాజెక్టుల ద్వారా ప్రభుత్వానికి రూ. 29,404 కోట్ల ఆదాయం కూడా సమకూరనుంది. ఈ రెండు సంవత్సరాల్లో దాదాపు రూ. 23 లక్షల కోట్ల పెట్టుబడుల కమిట్‌మెంట్స్ రాష్ట్రానికి రానున్నాయి. దీని ద్వారా భవిష్యత్తులో సుమారు 24 లక్షల ఉద్యోగాలు యువతకు అందబోతున్నాయి. చంద్రబాబు విజన్, కూటమి ప్రభుత్వ నిరంతర శ్రమ ఫలితంగానే రాష్ట్రంలో పారిశ్రామిక విప్లవం మొదలైంది. గొడ్డలి పార్టీ నాయకులు అసత్య ప్రచారాలు మాని, ఇప్పటికైనా వాస్తవాలను గుర్తించాలని దీపక్ రెడ్డి స్పష్టం చేశారు.

## అంతర్జాతీయ స్థాయి ప్రమాణాలతో శిక్షణ

రాష్ట్రంలో యువతకు ఉద్యోగాల కల్పన, నైపుణ్యాభివృద్ధి రంగంలో కూటమి ప్రభుత్వం సాధిస్తున్న చారిత్రాత్మక విజయాలు, వాస్తవ గణాంకాలను దీపక్ రెడ్డి వెల్లడించారు. మంత్రి లోకేష్ తన 'యువగళం' పాదయాత్రలో రాష్ట్ర యువతకు 20లక్షల ఉద్యోగాలు కల్పిస్తామని స్పష్టమైన హామీ ఇచ్చారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి ఆ లక్ష్యం దిశగా అత్యంత వేగంగా అడుగులు వేస్తున్నాం. ప్రభుత్వ, ప్రైవేట్ రంగాలు, అన్ని ప్రభుత్వ విభాగాలను కలుపుకుని ఇప్పటివరకు రికార్డు స్థాయిలో 7,28,347 ఉద్యోగాలు కల్పించాం. ఇది మాటల ప్రభుత్వం కాదు, చేతల ప్రభుత్వం అని ఈ గణాంకాలే రుజువు చేస్తున్నాయి. రాష్ట్రవ్యాప్తంగా నిరుద్యోగ యువతకు అంతర్జాతీయ స్థాయి స్కిల్స్ నేర్పించేందుకు పటిష్టమైన ఎకోసిస్టమ్‌ను నిర్మించాం. రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 1501 శిక్షణా కేంద్రాల ద్వారా ఇప్పటివరకు 7,79,804 మంది విద్యార్థులకు నాణ్యమైన శిక్షణ అందించాం. ఇందులో 517 ఐటీఐలు, 485 డిగ్రీ కాలేజీలు, 98ఇంజనీరింగ్ కాలేజీలు, 247 ఏపీఎస్ ఎస్‌డీసీ శిక్షణా కేంద్రాలు, 123 సీడాప్ రెసిడెన్షియల్ ట్రైనింగ్ సెంటర్లు, 31 నేషనల్ అకాడమీ ఆఫ్ కన్‌స్ట్రక్షన్ (ఎన్ఏసీ) సెంటర్లు భాగస్వామ్యమయ్యాయి. రాష్ట్రవ్యాప్తంగా 2,117 మెగా జాబ్ మేళాలు నిర్వహించి యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాం. అంతేకాకుండా, ఓమ్‌క్యాప్ విభాగం ద్వారా అంతర్జాతీయ స్థాయి ప్రమాణాలతో శిక్షణ ఇచ్చి 11 దేశాలకు 1,666 మంది నిరుద్యోగ యువతను విదేశీ ఉద్యోగాలకు పంపించామని దీపక్‌రెడ్డి వివరించారు.

## వైసీపీ పాలనలో యువత భవిత నిర్వీర్యం

గత వైసీపీ ప్రభుత్వంలో యువత భవిష్యత్తును ఏ విధంగా నాశనం చేశారో ప్రజలు గమనించాలి. 2020-21 ఆర్థిక సంవత్సరంలో వైసీపీ ప్రభుత్వం 'సీడాప్' ద్వారా ఇచ్చింది కేవలం 7,295 ఉద్యోగాలు మాత్రమే. ట్రైనింగ్స్ పరిస్థితి అయితే మరీ దారుణం. శిక్షణ ఇచ్చిన కాలేజీలకు రెండేళ్ల పాటు బిల్లులు, పేమెంట్లు కూడా చెల్లించకుండా మొత్తం స్కిల్ డెవలప్‌మెంట్ వ్యవస్థనే నిర్వీర్యం చేసి యువతకు తీవ్ర ద్రోహం చేశారు. అలాంటి గొడ్డలి పార్టీ నేతలు ఈరోజు ఉద్యోగాల గురించి మాట్లాడటం విడ్డూరంగా ఉంది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత తీసుకున్న సంస్కరణల వల్ల నేడు ఉద్యోగాల కల్పనలో ఆంధ్రప్రదేశ్ దేశంలోనే నెంబర్-1 స్థానంలో నిలిచింది. శిక్షణ అందించడంలో దేశంలో నెంబర్-2 ర్యాంకు సాధించింది. సంస్థ పనితీరుకు గుర్తింపుగా ప్రతిష్టాత్మక 'స్కోచ్' అవార్డు లభించింది. కేంద్ర ప్రభుత్వ గ్రామీణాభివృద్ధి మంత్రిత్వ శాఖ సైతం ఏపీ స్కిల్లింగ్ ప్రోగ్రామ్స్ దేశానికే ఆదర్శంగా నిలుస్తున్నాయని బహిరంగంగా ప్రశంసించింది. సీడాప్ సంస్థ ద్వారా శిక్షణ పొందే ఏ ఒక్క నిరుద్యోగ విద్యార్థి ఒక్క రూపాయి కూడా ఖర్చు పెట్టుకోవాల్సిన పనిలేదు. మూడు నెలల శిక్షణ కాలంలో ప్రతి విద్యార్థిపై ప్రభుత్వం దాదాపు లక్ష రూపాయలకు పైగా వెచ్చిస్తూ 14 రకాల సౌకర్యాలను ఉచితంగా కల్పిస్తోంది. ఇంటి నుంచి కాలేజీకి రావడానికి అయ్యే ట్రాన్స్‌పోర్ట్ చార్జీలు కూడా ప్రభుత్వమే చెల్లిస్తుంది. చేరిన వెంటనే నిపుణులతో ఉచితంగా కెరీర్ గైడెన్స్, కౌన్సెలింగ్, నాణ్యమైన యూనిఫాంల పంపిణీ, పూర్తి కోర్సు మెటీరియల్, పుస్తకాలు ఉచితం. పూర్తి శిక్షణ ఖర్చును ప్రభుత్వమే భరిస్తుంది. 3నెలల పాటు నాణ్యమైన ఆహార సదుపాయం. సురక్షితమైన రెసిడెన్షియల్ అకామడేషన్. అసెస్‌మెంట్, ఎగ్జామినేషన్ ఫీజులను ప్రభుత్వమే చెల్లిస్తుంది. కోర్సు పూర్తయ్యాక గవర్నమెంట్ ఆఫ్ ఇండియా సర్టిఫికేషన్. ప్రాక్టికల్ అనుభవం కోసం పరిశ్రమల్లో లైవ్ ట్రైనింగ్. ట్రైనింగ్ పూర్తి చేసుకున్న వారికి 95% ఉద్యోగాలు కల్పించేలా కొత్త నిబంధన తెచ్చాం. ఉద్యోగంలో చేరిన తర్వాత కంపెనీ ఇచ్చే జీతంతో పాటు, అదనంగా ప్రభుత్వం తరపున 6నెలల పాటు ఫైనాన్షియల్ సపోర్ట్ ఇస్తున్నాం. జాబ్‌లో చేరిన తొలి 6నెలలు ఎదురయ్యే సమస్యల పరిష్కారానికి పర్యవేక్షణ. ఇతర రాష్ట్రాలకు ఉద్యోగాల కోసం వెళ్లే యువతకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా ప్రత్యేక నోడల్ ఏజెన్సీల ద్వారా రక్షణ, సహకారం. యువత నైపుణ్యాలను సానబెట్టి, వారిని ఆర్థికంగా నిలబెట్టడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తోంది. ఇచ్చిన ప్రతి మాటనూ నిలబెట్టుకుంటూ ముందుకు సాగుతుంటే, ఓర్వలేక వైసీపీ నేతలు చేసే అసత్య ప్రచారాలను యువత ఎప్పటికీ నమ్మదని దీపక్ రెడ్డి తేల్చిచెప్పారు.

## అండగా ప్రభుత్వం

నెలకు రూ.3,000 నిరుద్యోగ భృతి ఇవ్వలేదంటూ గొడ్డలి పార్టీ నాయకులు పనిగట్టుకుని నాటకాలు ఆడుతున్నారు. యువతను కేవలం భృతితో సరిపెట్టకుండా, వారిని జీవితాంతం నిలబెట్టేలా కూటమి ప్రభుత్వం ఒక్కో అభ్యర్థిపై 3 నెలల శిక్షణ కాలంలోనే ఏకంగా రూ. 1,00,000 పైగా ఖర్చు చేస్తోంది. అంటే సుమారు 3 సంవత్సరాల నిరుద్యోగ భృతితో సమానమైన మొత్తాన్ని ప్రభుత్వం కేవలం 3 నెలల్లో యువత భవిష్యత్తు కోసం పెట్టుబడిగా పెడుతోంది. ఇది యువత పక్షాన నిలబడే ప్రభుత్వ ఆలోచనా విధానం. రాష్ట్రవ్యాప్తంగా సీడాప్ పరిధిలోనే 130కి పైగా అత్యాధునిక శిక్షణా కేంద్రాలు, ఇతర విభాగాలతో కలిపి మొత్తం 1500కు పైగా కేంద్రాలు పనిచేస్తున్నాయి. అత్యాధునిక కంప్యూటర్ ల్యాబ్‌లతో పాటు సంబంధిత రంగానికి చెందిన ప్రత్యేక డొమైన్ ల్యాబ్‌లను ఏర్పాటు చేశాం. దేశంలోనే అత్యుత్తమ పద్ధతిలో బయోమెట్రిక్ అటెండెన్స్ అమలు చేస్తున్నాం. ప్రతి క్లాస్‌రూమ్‌లో సీసీ టీవీ కెమెరాలు ఏర్పాటు చేసి, విజయవాడ హెడ్ ఆఫీస్ నుంచి లైవ్ మానిటరింగ్ చేస్తూ నాణ్యమైన శిక్షణ అందేలా చూస్తున్నాం. రానుపోను సమయం వృథా కాకుండా ప్రతి సెంటర్‌లో నాణ్యమైన ఆహారంతో పాటు ఉచిత రెసిడెన్షియల్ (హాస్టల్) సదుపాయాలు కల్పించాం. కూటమి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని గుర్తించి కేంద్ర ప్రభుత్వం సీడాప్‌సంస్థకు మరో రూ. 1022 కోట్ల అదనపు నిధులను మంజూరు చేసింది. దీని ద్వారా త్వరలోనే మరో 9,163 మంది విద్యార్థులకు ప్రత్యేక శిక్షణ ఇవ్వనున్నాం. అంతేకాకుండా, రాష్ట్రంలోని 5-6 సంబంధిత విభాగాల ద్వారా కేవలం యువత శిక్షణ కోసమే వార్షిక బడ్జెట్‌లో ఏకంగా రూ. 1,231 కోట్లను ప్రభుత్వం కేటాయించింది. మంత్రి లోకేష్ వినూత్న ఆలోచనలతో స్కిల్స్, జాబ్స్ ఎకోసిస్టమ్ మొత్తాన్ని ఒకే గొడుగు కిందకు తెస్తూ 'నైపుణ్యం' పోర్టల్ రూపొందించాం. ఇది నిరుద్యోగ యువతకు, ఉద్యోగాలు ఇచ్చే కంపెనీలకు వన్-స్టాప్ డిజిటల్ ప్లాట్‌ఫామ్. రాష్ట్రంలో ఎంతమంది శిక్షణ పొందారు, ఎంతమందికి ప్లేస్‌మెంట్స్ వచ్చాయనే వివరాలు పోర్టల్‌లో లైవ్‌గా కనిపిస్తాయి. విద్యార్థుల స్కిల్ అసెస్‌మెంట్, ప్రొఫెషనల్ రెజ్యూమ్ తయారీ, ఇంటర్వ్యూ ప్రిపరేషన్ అసిస్టెన్స్, కెరీర్ గైడెన్స్ అన్నీ ఏఐ ద్వారా లభిస్తాయి. ప్రతి విద్యార్థికి వారి నైపుణ్యాల ఆధారంగా 'స్కిల్ పాస్‌పోర్ట్ / స్కిల్ ప్రొఫైల్' జనరేట్ అవుతుంది. దీని ద్వారా ఎంప్లాయర్స్ సులభంగా ఉద్యోగాలకు ఎంపిక చేసుకుంటారు. రాష్ట్రవ్యాప్తంగా ఎక్కడెక్కడ ఏ కోర్సులు అందుబాటులో ఉన్నాయి, సంస్థల జాబితా, జాబ్ మేళాల సమాచారం మొత్తం ఈ పోర్టల్‌లోనే ఉంటుంది. ఆంధ్రప్రదేశ్ యువతకు నేను ఒకటే భరోసా ఇస్తున్నాను.. నైపుణ్యాలు నేర్చుకోవడం మీ బాధ్యత – మీకు ఉద్యోగాలు కల్పించే బాధ్యత మంత్రి లోకేష్ తీసుకున్నారు. ప్రభుత్వం మీ కోసం అన్ని ఏర్పాట్లు సిద్ధం చేసింది. వైఎస్సార్సీపీ నాయకులు చేసే దుష్ప్రచారాలను, చిల్లర రాజకీయాలను ఎవరూ నమ్మవద్దు. యువత అంతా తమ భవిష్యత్తుపై, స్కిల్స్ నేర్చుకోవడంపై దృష్టి పెట్టాలి. మీకు ఉజ్వల భవిష్యత్తును అందించేందుకు కూటమి ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని దీపక్‌రెడ్డి చెప్పారు.

## రాజకీయ భవిష్యత్‌పై భయంతోనే..

వైసీపీ నాయకులు నిరంతరం ఎందుకు అసత్యాలు ప్రచారం చేస్తున్నారు? ఎందుకు వీధి నాటకాలు ఆడుతున్నారు? అంటే సమాధానం ఒక్కటే... ప్రజలు వారిని పూర్తిగా తిరస్కరించడంతో వాళ్లంతా రాజకీయ నిరుద్యోగులుగా మిగిలిపోయారు. గతంలో 'మేము 30 ఏళ్లు అధికారంలో ఉంటాం', 'వై నాట్ 175' అంటూ విర్రవీగిన అహంకారులకు ప్రజలు కనీసం ప్రతిపక్ష హోదా కూడా ఇవ్వలేదు. జగన్మోహన్ రెడ్డి కేవలం పులివెందుల ఎమ్మెల్యేగా మిగిలిపోయి, ఏపీలో ఉండకుండా కర్ణాటక ప్యాలెస్‌లో ఉంటున్నారు. ఖాళీగా ఉండి దిక్కుతోచక ఇలాంటి అర్థం లేని ప్రోగ్రామ్‌లు పెట్టి నాటకాలు ఆడుతున్నారు. కూటమి ప్రభుత్వం సుపరిపాలన అందిస్తూ మరో 15 సంవత్సరాలు అధికారంలో కొనసాగుతుందనే వాస్తవం అర్థమై వైసీపీ నేతల్లో తీవ్ర భయం, గందరగోళం మొదలైంది. బొత్స సత్యనారాయణ పరిస్థితి చూస్తే బండి గ్యారేజ్‌కి వెళ్లినట్లు అయిపోయింది. కొడాలి నాని గుట్కాలు తిని ఆరోగ్యం పాడుచేసుకుని, ఏ క్షణాన అరెస్ట్ అవుతాడోనన్న టెన్షన్‌తో గడుపుతున్నాడు. రోజా మళ్లీ తన పాత టీవీ షోల రూట్‌లోకి వెళ్లిపోయారు. అనంతపురం జిల్లాలో నిత్యం 'గుడ్ మార్నింగ్' అంటూ తిరిగిన నేతకు ప్రజలు శాశ్వతంగా 'గుడ్ నైట్' చెప్పేశారు. ఇలాంటి నేతల పరిస్థితి చూస్తే నాకు జాలి కలుగుతోంది. రాజకీయంగా నిరుద్యోగులైన వైసీపీ నేతలకు ఒక ఆఫర్ ఇస్తున్నాను. మీ అందరికీ ప్రభుత్వం నుంచి 'నిరుద్యోగ భృతి' ఇప్పించేందుకు కచ్చితంగా ప్రయత్నిస్తానని హామీ ఇస్తున్నాను. యువత తమ కెరీర్‌పై దృష్టి పెట్టి, భవిష్యత్తు కోసం కష్టపడుతుంటే వారిని రాజకీయంగా తప్పుదోవ పట్టించే డ్రామాలను వైసీపీ తక్షణమే ఆపాలి. మీ తీరు మార్చుకోకపోతే ప్రస్తుతం ఉన్న 11 సీట్లు కూడా భవిష్యత్తులో గల్లంతవుతాయి. మీకు నిజంగా రాష్ట్ర ప్రజల పట్ల, నిరుద్యోగ యువత సమస్యల పట్ల చిత్తశుద్ధి ఉంటే... 17 నుంచి ప్రారంభం కాబోయే అసెంబ్లీ సమావేశాలకు రండి. 'ప్రతిపక్ష హోదా లేదు.. అందుకే రాలేదు' అని జగన్ సాకులు చెప్పడం హాస్యాస్పదం. కనీసం ఎమ్మెల్యేలుగా అయినా సభకు వచ్చి ప్రజా సమస్యలపై మాట్లాడే దమ్ముందా? కూటమి ప్రభుత్వం చేస్తున్న చారిత్రాత్మక అభివృద్ధి, ఉద్యోగ కల్పనపై సమాధానం చెప్పలేక, ఎదుర్కొనే ధైర్యం లేకనే అసెంబ్లీ నుంచి పారిపోతున్నారు. భారతదేశంలో ఏ రాష్ట్రంలోనూ జరగని విధంగా ఆంధ్రప్రదేశ్‌లో రికార్డు స్థాయిలో ఉద్యోగాల కల్పన, నైపుణ్య శిక్షణ జరుగుతోంది. వాస్తవాలు ప్రజలందరికీ తెలుసు. గొడ్డలి పార్టీ చేసే చిల్లర రాజకీయాలను, దుష్ప్రచారాలను యువత ఎట్టి పరిస్థితుల్లోనూ విశ్వసించదని దీపక్ రెడ్డి స్పష్టం చేశారు.

చైతన్యరథం

# అసెంబ్లీలో ఘనంగా 'మన సభ-జన సభ'

**ప్రజలను ప్రజాస్వామ్యానికి మరింత చేరువ చేయడమే లక్ష్యం - శాసనమండలి చైర్మన్ కొయ్యే మోషేన్‌రాజు, శాసన సభాపతి చింతకాయల అయ్యన్నపాత్రుడు**





అమరావతి (చైతన్యరథం): స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ప్రజా పండుగలా నిర్వహిస్తూ ప్రజలను ప్రజాస్వామ్య వ్యవస్థకు మరింత చేరువ చేయాలనే ఉద్దేశ్యంతో ఆంధ్రప్రదేశ్ శాసనసభ ప్రాంగణంలో చేపట్టిన 'మన సభ-జన సభ' కార్యక్రమం శుక్రవారం ఘనంగా ప్రారంభమైంది. ఈ నేపథ్యంలో సాంస్కృతిక ప్రదర్శనలు, దేశభక్తి గీతాలు, ఏపీ పోలీస్ బ్రాస్‌బ్యాండ్ సింఫనీతో అసెంబ్లీ ప్రాంగణం సందడిగా మారింది. ప్రజలు, విద్యార్థులకు అసెంబ్లీ ప్రాంగణంలోకి ఉచిత ప్రవేశం కల్పించి ఉభయ సభల సందర్శనకు అవకాశం కల్పించారు.

శాసనమండలి చైర్మన్ కొయ్యే మోషేన్‌రాజు మాట్లాడుతూ... 'మన సభ-జన సభ' కార్యక్రమానికి ఆహ్లాదకరమైన వాతావరణంలో ప్రజలు ముందుకు రావడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ప్రజలతో కలిసి స్వాతంత్ర్య వేడుకలు నిర్వహించా లన్న నిర్ణయం చరిత్రలో నిలిచిపోతుందన్నారు. ఇటువంటి కార్యక్రమాలు మరింత విస్తరించాలని ఆకాంక్షించారు.

శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు మాట్లాడుతూ శాసనసభ కేవలం ప్రజాప్రతినిధులు సమావేశమయ్యే భవనం మాత్రమే కాదని... ప్రజల ఆశలు, ఆకాంక్షలకు ప్రతిధ్వనిగా నిలిచే ప్రజాస్వామ్య దేవాలయం అని అభివర్ణించారు. రాష్ట్రంలోని పాఠశాలల విద్యార్థులకు అసెంబ్లీ గ్యాలరీ నుంచి శాసనసభా కార్యక్రమాలను వీక్షించే అవకాశం కల్పిస్తున్నామని తెలిపారు. యువత రాజకీయాల్లోకి రావాలని, యువత భాగస్వామ్యం పెరిగినప్పుడే రాజకీయ వ్యవస్థ మరింత పారదర్శకంగా, బాధ్యతాయుతంగా ఉంటుందన్నారు. గతంలో రాజకీయాలు ఉన్నత విలువలు, ఆదర్శాలతో కొనసాగేవని గుర్తు చేశారు. ప్రజలకు శాసనసభ సందర్శన వంటి ప్రజాస్వామ్య సంప్రదాయాలను అందుబాటులోకి తీసుకురావడం ద్వారా ప్రజలకు, శాసన వ్యవస్థకు మధ్య అనుబంధం మరింత బలపడుతుందన్నారు. రాష్ట్ర ప్రజలకు స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.

శాసనసభ డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణరాజు మాట్లాడుతూ... సామాన్య ప్రజలకు సైతం అసెంబ్లీ ప్రాంగణం లోకి ప్రవేశం కల్పించడం ద్వారా నూతన ఒరవడికి శ్రీకారం చుట్టడం అభినందనీయమన్నారు. ప్రజల కోసం శాసనసభ ద్వారాలు ఎల్లప్పుడూ తెరిచే ఉంటాయని తెలిపారు. రాష్ట్ర ప్రజలందరికీ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. శాసన వ్యవస్థ సెక్రటరీ జనరల్ ప్రసన్నకుమార్ సూర్యదేవర మాట్లాడుతూ... 'మన సభ-జన సభ' కార్యక్రమం శాసన వ్యవస్థలోనే ఒక వినూత్న నిర్ణయమని కొనియాడారు. ప్రజల మధ్య, ప్రజల భాగస్వామ్యంతో స్వాతంత్ర్య వేడుకలు నిర్వహించడం ఆనందంగా ఉందన్నారు.

కార్యక్రమంలో తొలుత కేఎల్ యూనివర్సిటీ విద్యార్థులు ఆలపించిన దేశభక్తి గీతాలు ఆహూతులను, సందర్శకులను ఉత్సాహపరిచాయి. ఏపీ పోలీస్ బ్రాస్‌బ్యాండ్ సింఫనీ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. అనంతరం కాజ వెంకట సుబ్రహ్మణ్యం శిష్యురాలు ఇరుకులపాటి లక్ష్మీ సహస్ర ప్రదర్శించిన సాంస్కృతిక ప్రదర్శన వీక్షకులను విశేషంగా ఆకట్టుకుంది. విద్యార్థులు, ప్రజలను అసెంబ్లీ ప్రాంగణంలోకి అనుమతించి ఉభయ సభల సందర్శనకు అవకాశం కల్పించారు. అసెంబ్లీ భవనం, శాసనసభ, శాసన మండలి కార్యకలాపాలు నిర్వహించే ప్రదేశాలను ప్రజలు ఆసక్తిగా వీక్షించారు. సందర్శకుల సౌకర్యార్థం ప్రత్యేకంగా ఫుడ్ కోర్టు ఏర్పాటు చేశారు. శనివారం సాయంత్రం కూడా సాంస్కృతిక ప్రదర్శనలతో పాటు ఉభయ సభల సందర్శనకు ప్రజలకు అవకాశం కల్పిస్తామని స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు తెలిపారు. కార్యక్రమంలో మాజీ మంత్రి పత్తిపాటి పుల్లారావు తదితరులు పాల్గొన్నారు.

# వీధి వీరంగాలకు విలువ లేదు!

అసెంబ్లీకి వెళ్లకుండా పులివెందుల ఎమ్మెల్యే జగన్‌రెడ్డి వీధుల్లో వేసే వీరంగాలకు విలువ లేదు. అసెంబ్లీ అనేక ప్రజా సమస్యలకు పరిష్కారం కనుగొనే వేదిక. అంతేకాదు ప్రభుత్వ విధి, విధానాలను, ప్రశ్నించడానికి, అవకతవకలను వెలుగులోకి తెచ్చి ప్రశ్నించడానికి ఒక అవకాశం ఉన్న, ఐదు కోట్ల ప్రజల మనోభీష్టాలను ప్రతిబింబించే గొప్ప రాజ్యాంగ దేవాలయం వంటి అసెంబ్లీకి వెళ్లకుండా, శాసనసభ్యుడుగా, మాజీ ముఖ్యమంత్రిగా జగన్‌రెడ్డి తన బాధ్యతలు నిర్వర్తించకుండా, మురికి మీడియా గొట్టాల ముందు అసలైన జనోద్ధారకుడిని నేనే అంటే నమ్మడానికి ప్రజలు సిద్ధంగా లేరు. అసెంబ్లీలో ప్రజా సమస్యలపై ప్రశ్నించడానికే ప్రతిపక్షం ఉందన్ననాటి సిద్ధాంతాలపై జగన్‌కి ఏ మాత్రం నమ్మకం లేదు. తాడేపల్లి ప్యాలెస్‌లోనో, బెంగళూరు ప్యాలెస్‌లోనో సేద తీరుతూ అప్పుడప్పుడు బయటికి వచ్చి మీడియా ముందు అబద్ధాలు చెప్పి ప్రజలను మోసం చేస్తున్నారు. తనకు నలభై శాతం ఓట్లు పడ్డాయని చెప్పుకొనే జగన్ మరి అంతమంది ప్రజల తరపున అసెంబ్లీలో మాట్లాడటానికి వెళ్లాల్సిన బాధ్యత లేదా? కూటమి పాలనలో ప్రజలు అష్ట కష్టాలు పడుతున్నట్టు బయట పెడబొబ్బలు పెడుతున్నారు కదా మరి మీరు చెప్పే ప్రజల కష్టాలపై అసెంబ్లీకి వెళ్లి జగన్ రెడ్డి ఎందుకు మాట్లాడరు? బయట సొంత మీడియా మైకులు ముందు గర్జించడం కాదు. ధైర్యం ఉంటే, ప్రజల పట్ల బాధ్యత ఉంటే, నిజంగా మీరు ప్రజా పక్షం అయితే అసెంబ్లీకి వెళ్ళి ప్రజల పక్షాన ప్రభుత్వాన్ని ఎందుకు ప్రశ్నించరు? ప్రభుత్వ విధానాలను ప్రశ్నించడానికి అత్యంత పవిత్రమైనది. అసెంబ్లీని బహిష్కరించి, కేవలం రోడ్లపై ఆందోళనలు, వీరంగాలకు పరిమితం కావడం ప్రజాస్వామ్య వ్యవస్థను అవహేళన చేయడమే అవుతుంది. అసెంబ్లీ సమావేశాలకు హాజరుకాకుండా కేవలం బయట ప్రజల దృష్టిని ఆకర్షించేందుకు డ్రామాలు ఆడటం బాధ్యతగల ప్రతిపక్ష నేత లక్షణం కాదు. డీఎస్సీ ప్రక్రియలో అక్రమాలు జరిగాయని ప్రతిపక్షం గట్టిగా వాదిస్తున్నప్పుడు, ఆరోపణలు కేవలం మైకుల ముందు చేస్తే సరిపోదు. దానికి సంబంధించిన ఆధారాలను సభ ముందుంచి, ప్రభుత్వాన్ని ఇరుకున పెట్టే సువర్ణావకాశం అసెంబ్లీలో లభిస్తుంది. ప్రజా సమస్యల పరిష్కారం కోసం అసెంబ్లీలో గొంతుక వినిపించాలి తప్ప, సమావేశాలను బహిష్కరించి పారిపోవడం పిరికిపంద చర్య అవుతుంది. ప్రజాస్వామ్య మార్గాన్ని విడనాడి, వీధుల్లో విన్యాసాలు చెయ్యడం వల్ల ప్రజల్లో చులకన కావడమే తప్ప ఒరిగేదేమీ లేదు. శాంతిభద్రతలకు విఘాతం కలిగించేలా రోత రాజకీయాలు చేయడాన్ని ప్రజలు ఎప్పుడూ హర్షించరు.

ప్రజా సమస్యలపై పోరాటం చేసే ధైర్యం ఉండాలి. కేవలం మీడియా ముందు మాట్లాడి చేతులు దులుపుకోవడం నాయకుడి లక్షణం కాదు. ముఖ్యంగా డీఎస్సీవంటి లక్షలాది మంది యువత భవిష్యత్తుతో ముడిపడిన అంశంపై ఆరోపణలు చేస్తున్నప్పుడు, ఆ ఆరోపణలను ఆధారాలతో నిరూపించడానికి అసెంబ్లీకి వెళ్లి ప్రభుత్వాన్ని నిలదీయాలి. ప్రజల పట్ల నిజమైన బాధ్యత ఉంటే, యువత భవిష్యత్తుపై నిజమైన ప్రేమ, ఆందోళన ఉంటే, డీఎస్సీ నియామక ప్రక్రియపై అనుమానాలు ఉంటే అసెంబ్లీకి వెళ్లి చర్చకు ఎందుకు డిమాండ్ చెయ్యరు అంటున్నారు ప్రజలు? ప్రభుత్వాన్ని నిలదీసే పూర్తి అవకాశం ఉన్న అసెంబ్లీకి పోకుండా జగన్ రెడ్డి, ఆయన ముఠా వీధుల్లో వీరంగాలు వెయ్యడం ఏమిటి? డీఎస్సీ నియామక ప్రక్రియపై సంబంధిత శాఖ మంత్రి సమాధానం ఇవ్వాల్సి ఉంటుంది. అధికారులు ఇచ్చిన నివేదికలను ప్రస్తావించవచ్చు. అవసరమైతే విచారణ కోరవచ్చు. ఆధారాలను సభ ముందు ఉంచి ప్రభుత్వాన్ని జవాబుదారీ చేయవచ్చు కదా? వీధుల్లో వీరంగాలు వెయ్యడం, ఆరోపణలు చెయ్యడం తేలికే, అసెంబ్లీలో ఆధారాలతో ప్రభుత్వాన్ని నిలదీయడం అసలైన రాజకీయ సవాలు. డీఎస్సీపై కేవలం వీధుల్లో పసలేని ప్రదర్శనలు, ఆందోళనలు చెయ్యడం ఏమిటి? ఏ అక్రమం జరిగింది? ఎక్కడ జరిగింది? ఎవరు చేశారు? ఏ నిబంధన ఉల్లంఘించారు? దానికి సంబంధించిన ఆధారాలేమిటి? అనే ప్రశ్నలకు సమాధానాలు ప్రజల ముందు పెట్టాలి. వీధుల్లో వేసే వీరంగాలు కంటే అసెంబ్లీలో ఆధారాలతో చేసే ఆరోపణలకు ప్రజాస్వామ్య విలువ ఉంటుంది. ఆధారాలు ఉంటే సభ ముందుంచాలి, తప్పు జరిగిందని నిరూపించగలిగితే బాధ్యులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేయాలి. ఇది నిర్మాణాత్మక ప్రతిపక్ష రాజకీయానికి నిదర్శనం. శాసనసభను పక్కన పెట్టి వీధుల్లో వీధి నాటకాలు వెయ్యడం, ప్రతి అంశాన్నీ వివాదంగా మార్చడం వల్ల ప్రజలకు, నిరుద్యోగ యువతకు ప్రయోజనం ఏమిటి? ప్రజలు వీధి నాటకాలను కాదు, నిజాలను కోరుకుంటున్నారు. ఎవరు ప్రతిపక్షంలో ఉన్నా ప్రజల సమస్యలపై బాధ్యతాయుతంగా వ్యవహరించాలని కోరుకుంటున్నారు. కావున ముఖ్యంగా యువత ఉద్యోగ నియామకాలు వంటి సున్నితమైన అంశాల్లో రాజకీయ లబ్ధి కోసం యువతలో అనవసర భయాందోళనలు సృష్టించడం సమర్థనీయం కాదు.

అట్లాగే గతంలో తమ హయాంలో జరిగిన నియామక ప్రక్రియలపై కూడా సమాధానాలు చెప్పాల్సిన బాధ్యత ప్రతిపక్షానిదే. ఒక ప్రభుత్వం చేసిన తప్పులను ప్రశ్నించే ముందు, గతంలో తమ పాలనలో జరిగిన వ్యవహారాలపై వచ్చిన ఆరోపణలకు కూడా సమాధానం చెప్పాల్సి ఉంటుంది. అప్పుడు తమ హయాంలో జరిగిన దానికి సమాధానం చెప్పకుండా ఇప్పుడు ఏదో జరిగిందని ప్రజలను నమ్మించాలని చూడడాన్ని ప్రజలు నమ్మరు. ప్రతి సమస్యను వీధుల్లోకి తీసుకెళ్లి రాజకీయ ప్రయోజనం పొందాలనే ప్రయత్నం కన్నా యువత భవిష్యత్తుతో ముడిపడిన డీఎస్సీ వంటి అంశాలను రాజకీయ రచ్చగా కాకుండా వాస్తవాల పరిశీలనకు అసెంబ్లీని వేదికగా మార్చాలి. అంతేతప్ప వీధుల్లో వీరంగాలు వేస్తూ కాలం వెళ్లబుచ్చడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి తూట్లు పొడవడమే అవుతుంది. అట్లాగే రాష్ట్రంలో అనేక సమస్యలపై ప్రభుత్వంపై ఆరోపణలు చేస్తున్న జగన్‌రెడ్డి అసెంబ్లీకి వెళ్లి ప్రభుత్వాన్ని నిలదీయాల్సిన బాధ్యత లేదా? అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. కేవలం రాజకీయ ప్రయోజనాల కోసం ఉపాధ్యాయ నియామక ప్రక్రియలో అక్రమాలు జరిగిపోయాయంటూ ఊరికే గగ్గోలు పెట్టడం, అభాండాలు వేయడం, కష్టపడి చదివి మెరిట్‌తో ఉద్యోగాలు సంపాదించిన అభ్యర్థులను అవమానించడమే కాదు, వారి కుటుంబాలను క్షోభ పెట్టడమే కాదు భవిష్యత్తు తరాలకు నియామక ప్రక్రియలపై కూడా ఆందోళన కలిగించడమే. ఇది రాష్ట్ర భవితను, యువత సామర్థ్యాలను దెబ్బతీయడమే. శుష్క ప్రయోజనాల కోసం మొసలి కన్నీరు కార్చినంత మాత్రాన ప్రజలు నమ్మరు. వీధుల్లో వీరంగం ఆడుతున్న, పసలేని నస ప్రదర్శనలు చేస్తున్న పదకొండు పార్టీ వారి బాధను ప్రజలు అర్థం చేసుకోలేరు అనుకోవడం అజ్ఞానమే అవుతుంది. జనానికి నిజంగా మంచి చేయాలనే ఆలోచనే కనుక జగన్‌రెడ్డికి ఉంటే ప్రధాన ప్రతిపక్ష హోదాకోసం శోకాలు పెట్టరు. సభ లోపల ఉండి ప్రభుత్వాన్ని నిలదీసే ధైర్యం లేకనే పలాయన వాదం చూపిస్తున్నారు. సొంత మీడియా మైకుల ముందు వినిపించే గర్జనలు సభలో వినిపిస్తేనే వాటికి విలువ, అధికారిక రికార్డుల్లో స్థానం ఉంటుంది. ప్రభుత్వ తప్పిదాలను ఎత్తి చూపడానికి అసెంబ్లీని మించిన వేదిక లేదు. ఏది ఏమైనా అసెంబ్లీ వంక చూడాలంటేనే జగన్ వెన్నులో వణుకు పుడుతుంది. అసెంబ్లీకి వెళ్లి ప్రభుత్వాన్ని ప్రశ్నించకుండా జగన్ రెడ్డి వీధుల్లో వేసే వీరంగాలకు విలువ ఉండదని తెలుసుకొంటే మంచిది.

**- నీరుకొండ ప్రసాద్**



# స్త్రీ శక్తికి ఏడాది

- **మహిళల ఆర్థిక స్వావలంబనకు కొత్త బాట**
- **విజయవంతంగా 87.34 కోట్ల మంది మహిళల ఉచిత బస్సు ప్రయాణాలు**
- **స్త్రీ శక్తి పథకానికి రూ.3,103 కోట్లు ఖర్చు చేసిన ప్రభుత్వం**
- **నెలకు రూ.3 వేల నుంచి రూ.5 వేల వరకు మహిళలకు ఆదా**
- **కోటి 45 లక్షల మంది మహిళలు, చిన్నారులు, ట్రాన్స్ జెండర్లకు ప్రయోజనం**
- **మాటల్లో చెప్పడం కాకుండా చేతల్లో చేసి చూపించిన చంద్రన్న**

బాబు సూపర్ 6

నా అక్క చెల్లెమ్మలు, నా ఆడపడుచులు అంటూ ఓట్ల కోసం నాటకాలు ఆడలేదు. ఆస్తి కోసం సొంత చెల్లెలిని, రాజకీయం కోసం సొంత తల్లిని, అధికారం కోసం బాబాయ్ కూతురిని మోసం చేయలేదు. రాష్ట్రంలో ఉన్న ప్రతి ఆడబిడ్డకు బంగారు భవిష్యత్ ఇవ్వాలని స్వప్నించారు. వారు ఆర్థికంగా సామాజికంగా రాజకీయంగా ఎదగాలనే అభిలాషించారు. పురుషుడితో సమానంగా అన్ని రంగాల్లో ఉన్నత స్థానాల్లో మహిళలను నిలబెట్టాలని ఆకాంక్షించారు. ఆ విధంగానే పరిపాలన సాగించారు. సాగిస్తూనే ఉన్నారు. స్వర్గీయ ఎన్టీఆర్ మహిళలకు ఆస్తి హక్కు కల్పిస్తే... పాతికేళ్ల క్రితమే దీపం పథకం ద్వారా మహిళలకు వంటింటి కష్టాలను దూరం చేశారు. మహిళలకు విద్య, ఉద్యోగ, ఉపాధి అవకాశాల్లో స్థానం కల్పించి వారికి అండగా నిలిచారు. నేడు స్త్రీ శక్తి ద్వారా ఉచిత బస్సు ప్రయాణం కల్పించి రాష్ట్రంలో ఉన్న కోటి 45 లక్షల మంది మహిళలు, బాలికలు, ట్రాన్స్‌జెండర్లకు పెద్దన్నలా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నిలిచారు. సంక్షేమ పథకాల పేరుతో డబ్బులు ఇవ్వడమే కాదు, వారిని వ్యాపారవేత్తలుగా, పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నారు. ప్రతి ఇంట్లో ఉన్న మహిళను ఒక ఎంటర్‌ప్రెన్యూర్‌గా తీర్చిదిద్దేందుకు వారి ఆర్థికస్థితిని మెరుగుపరిచేందుకు కృషి చేస్తున్నారు. ప్రతి రంగంలో మహిళలకు ప్రత్యేక స్థానం కల్పించి వారి అభివృద్ధికి బాటలు వేస్తున్నారు.

మహిళలు ఆర్థికంగా బలపడితేనే కుటుంబం బలపడుతుంది. కుటుంబం బలపడితేనే సమాజం అభివృద్ధి చెందుతుంది. సమాజం అభివృద్ధి చెందితేనే రాష్ట్రం ముందుకు సాగుతుంది. ఈ ఆలోచనతో మహిళా సాధికారతను కేవలం ఒక సంక్షేమ అంశంగా కాకుండా, రాష్ట్ర అభివృద్ధిలో కీలక భాగంగా భావిస్తున్నామని చెబుతున్న కూటమి ప్రభుత్వం.. అందుకు అనుగుణంగా పలు కార్యక్రమాలను అమలు చేస్తోంది. అందులో ప్రత్యేకంగా నిలిచిన పథకం స్త్రీ శక్తి. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించే లక్ష్యంతో ప్రారంభమైన స్త్రీ శక్తి పథకం ఏడాది పూర్తి చేసుకుంటున్న సందర్భంగా ప్రభుత్వం దీనిని మహిళల ఆర్థిక స్వావలంబనకు దోహదపడుతున్న కార్యక్రమంగా పేర్కొంటోంది. 2025 ఆగస్టు 15న ఇచ్చిన హామీ మేరకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఈ పథకానికి శ్రీకారం చుట్టారు. అప్పటి నుంచి రాష్ట్రవ్యాప్తంగా లక్షలాది మహిళలు ఈ ఉచిత బస్సు ప్రయాణ సదుపాయాన్ని వినియోగించుకుంటున్నారు.

రోజువారీ జీవితంలో మహిళలకు ప్రయాణ ఖర్చు ఒక ముఖ్యమైన భారంగా ఉంటుంది. ఉద్యోగానికి వెళ్లే మహిళలు, విద్యార్థినులు, స్వయం ఉపాధి కోసం బయటకు వెళ్లే వారు, చిన్న వ్యాపారాలు నిర్వహించే మహిళలు, గ్రామాల నుంచి పట్టణాలకు వచ్చే వారు.. ఇలా అనేక వర్గాలకు ప్రతిరోజూ బస్సు ప్రయాణం అవసరం. ఈ నేపథ్యంలో ప్రయాణ ఖర్చును తగ్గించడం ద్వారా మహిళలకు కొంత ఆర్థిక వెసులుబాటు కల్పించడమే స్త్రీ శక్తి పథకం లక్ష్యంగా ప్రభుత్వం చెబుతోంది. రాష్ట్రవ్యాప్తంగా కోటి 45 లక్షల మంది మహిళలు ఈ పథకం ద్వారా ప్రయోజనం పొందుతున్నారు. రోజుకు సుమారు 24 లక్షల మంది మహిళలు ఉచిత బస్సు ప్రయాణం చేస్తున్నారు. ఒక్కో మహిళకు నెలకు సుమారు రూ.3 వేల నుంచి రూ.5 వేల వరకు ప్రయాణ ఖర్చు ఆదా అవుతోంది. అంటే కుటుంబ బడ్జెట్‌లో మహిళల ప్రయాణానికి వెచ్చించాల్సిన మొత్తాన్ని ఇతర అవసరాలకు మళ్లించే అవకాశం ఏర్పడుతోంది.

ఈ పథకం ద్వారా ఏడాది కాలంలో దాదాపు 87.34 కోట్ల మంది మహిళలు ఉచిత బస్సు ప్రయాణం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న సుమారు 11,500 బస్సుల్లో 8,458 బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణ సదుపాయం అందుబాటులో ఉంది. అంటే ఆర్టీసీ పరిధిలోని సుమారు 74 శాతం బస్సుల్లో మహిళలు ఈ ప్రయోజనాన్ని పొందుతున్నారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ వర్గాలకు చెందిన మహిళలకు ఈ పథకం ప్రయోజనం ఎక్కువగా పొందుతున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి, విద్య, వైద్యం, మార్కెట్ అవసరాల కోసం మహిళలు తరచూ సమీప పట్టణాలకు ప్రయాణించాల్సి ఉంటుంది. ప్రయాణ ఖర్చు తగ్గడంతో వారు మరింత స్వేచ్ఛగా బయటకు వెళ్లే అవకాశం ఏర్పడుతుంది. ఈ పథకం అమలుకు ఇప్పటివరకు ప్రభుత్వం రూ.3,103 కోట్లు ఖర్చు చేసింది.

తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకుడు ఎన్టీ రామారావు హయాంలో మహిళలకు ఆస్తి హక్కు కల్పించడం, మహిళల విద్యాభివృద్ధికి పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం ఏర్పాటు, స్థానిక సంస్థల్లో మహిళలకు రిజర్వేషన్లు వంటి చర్యలను అమలు చేశారు. చంద్రబాబు హయాంలో డ్వాక్రా సంఘాల ఏర్పాటు, దీపం, మహిళలకు విద్యా, ఉద్యోగ అవకాశాల్లో ప్రోత్సాహం, ఉచిత సైకిళ్ల వంటి కార్యక్రమాలను కూడా మహిళల ఆర్థిక, సామాజిక అభివృద్ధికి దోహదపడ్డారు.

మహిళలు కేవలం సంక్షేమ పథకాల లబ్ధిదారులుగా కాకుండా స్వయం ఉపాధి, వ్యాపారం, ఉద్యోగం, పారిశ్రామిక రంగాల్లో ముందుకు రావాలన్నదే ప్రభుత్వ లక్ష్యం. ప్రతి ఇంట్లో కనీసం ఒక మహిళను పారిశ్రామికవేత్తగా తీర్చిదిద్దాలన్న లక్ష్యంతో ప్రభుత్వం పని చేస్తోంది.

ఉచిత ప్రయాణం విషయంలో ప్రతిపక్షం తప్పుడు ప్రచారం చేస్తోంది. 8,458 బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణ సదుపాయం కల్పిస్తుంటే కొన్ని బస్సుల్లో మాత్రమే ఈ పథకం అమలవుతోందన్న దుష్ప్రచారం చేసింది. వైసీపీ పాలనలో మహిళా సంక్షేమానికి తగిన ప్రాధాన్యం ఇవ్వలేదు. ముఖ్యంగా అంగన్‌వాడీ సిబ్బంది, డ్వాక్రా మహిళలు, ఆయాలు, ఆశా వర్కర్లు తదితర వర్గాలకు సంబంధించిన సమస్యలను పరిష్కరించడంలో జగన్ రెడ్డి విఫలమయ్యారు. పెళ్లి కానుక వంటి పథకాలను రద్దు చేశాడు. ఆర్టీసీ ఛార్జీల పెంపు వంటి నిర్ణయాలు మహిళలతో పాటు సామాన్య కుటుంబాలపై ఆర్థిక భారాన్ని మోపాడు. బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ మహిళలకు సరైన రీతిలో సంక్షేమ పథకాలను అమలు చేయలేదు. సొంత చెల్లిని, తల్లిని మోసం చేశాడు. నా అక్కచెల్లెళ్లు, నా ఆడపడుచులు అంటూ వారిని కేవలం ఓటు బ్యాంకుగా జగన్‌రెడ్డి చూశాడే తప్ప... రాష్ట్రాభివృద్ధిలో కీలకమైన మహిళల ఆర్థిక, సామాజిక ప్రగతికి బాటలు వేయకుండా కుంటుపడేలా చేశాడు.

మహిళలు అభివృద్ధి చెందితేనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందనే ఆలోచనతో చంద్రబాబు ప్రభుత్వం పనిచేస్తోంది. రాష్ట్ర భవిష్యత్తును తీర్చిదిద్దడంలో మహిళల పాత్ర అత్యంత కీలకం, మహిళా శక్తి ఉన్న చోటే అభివృద్ధి ఉంటుంది. మహిళలకు ఆర్థిక స్వేచ్ఛ, సామాజిక గౌరవం, ఉపాధి అవకాశాలు, వ్యాపార అవకాశాలు కల్పించడమే అంతిమ లక్ష్యంగా స్త్రీ శక్తి పథకం అమలవుతోంది. మహిళ చేతిలో మిగిలే ప్రతి రూపాయి ఒక కుటుంబానికి బలం.. మహిళకు లభించే ప్రతి అవకాశం ఒక సమాజానికి బలం.. మహిళా సాధికారత సాధించినప్పుడే రాష్ట్ర అభివృద్ధి మరింత వేగంగా ముందుకు సాగుతుంది.

కరెంట్ అనాలిసిస్

తెలుసుకుందాం | విశ్లేషిద్దాం | సిద్ధమవుదాం

**ప్రవీణ్ బోయ, అనలిస్ట్, టీడీపీ నాలెడ్జ్ సెంటర్**




2 ఏళ్ల నమ్మకం
అభివృద్ధి, సంక్షేమం

ఉద్యాన రంగం అనేది ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ ఆర్థిక వ్యవస్థకు ప్రధాన బలంగా నిలుస్తోంది. తక్కువ నీటితో ఎక్కువ ఆదాయం అందించే ఉద్యాన పంటలు లక్షలాది మంది రైతుల జీవితాల్లో ఆర్థిక స్థిరత్వాన్ని తీసుకొస్తున్నాయి. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం గత రెండేళ్లలో ఉద్యాన రంగాన్ని అత్యంత ప్రాధాన్యతతో ముందుకు తీసుకెళ్లింది. రైతుల ఆదాయం పెంపు, నీటి వినియోగ సామర్థ్యం, ఆధునిక సాంకేతికత, మార్కెటింగ్, ప్రాసెసింగ్, ఎగుమతులు, నాణ్యమైన ఉత్పత్తుల ప్రోత్సాహం వంటి అన్ని అంశాల్లో సమగ్ర సంస్కరణలను అమలు చేసింది. ముఖ్యంగా రాయలసీమను "గ్లోబల్ హార్టికల్చర్ హబ్"గా తీర్చిదిద్దే దిశగా ప్రభుత్వం చారిత్రాత్మక నిర్ణయాలు తీసుకుంది.




# ఉద్యాన రంగానికి ఊపిరి...
# సీమకు సిరుల పంట



- 'స్వర్ణాంధ్ర-2047 లక్ష్యంగా ఉద్యాన రంగంలో విప్లవాత్మక మార్పులు
- రైతుల ఆదాయం పెంపే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం సంస్కరణలు
- పండ్ల ఉత్పత్తిలో దేశంలో అగ్రగామిగా ఆంధ్రప్రదేశ్

ప్రస్తుతం రాష్ట్రంలో 19.93 లక్షల హెక్టార్లలో ఉద్యాన పంటలు సాగవుతుండగా 465 లక్షల మెట్రిక్ టన్నుల ఉత్పత్తి లభిస్తోంది. దేశంలోని మొత్తం పండ్ల ఉత్పత్తిలో 15.6 శాతం వాటాతో ఆంధ్రప్రదేశ్ దేశంలో అగ్రగామిగా కొనసాగుతోంది. 2024-25లో ఉద్యాన రంగం ద్వారా రాష్ట్ర స్థూల ఉత్పత్తికి రూ.1,42,034 కోట్ల విలువ జోడించగా 2025-26లో అది రూ.1,42,595 కోట్లకు చేరింది. ఆయిల్‌పామ్, బొప్పాయి, నిమ్మ, కోకో, టమోటా, కొబ్బరి ఉత్పాదకతలో దేశంలోనే మొదటి స్థానాన్ని, మిరప ఉత్పాదకతలో రెండో స్థానాన్ని రాష్ట్రం నిలబెట్టుకుంది.

## మైక్రో ఇరిగేషన్‌కు పునరుజ్జీవం-రాయలసీమకు వరం

రాయలసీమను ఉద్యాన హబ్‌గా తీర్చిదిద్దాలంటే ప్రతి ఎకరాకు డ్రిప్ ఇరిగేషన్ అందాలనే దృక్పథంతో ప్రభుత్వం మైక్రో ఇరిగేషన్ కార్యక్రమాన్ని మళ్లీ వేగవంతం చేసింది. గత ప్రభుత్వ కాలంలో నిలిచిపోయిన ఈ పథకాన్ని పునరుద్ధరించి రైతులకు భారీ ఊరట నిచ్చింది. 2014-19 మధ్య తెలుగుదేశం ప్రభుత్వం 5.91 లక్షల మంది రైతులకు 6.58 లక్షల హెక్టార్లలో మైక్రో ఇరిగేషన్ ఏర్పాటు చేయగా... గత ప్రభుత్వం ఐదేళ్లలో కేవలం 2.94 లక్షల హెక్టార్లకే పరిమితమైంది. దీంతో రాయలసీమ ఉద్యాన రైతులు తీవ్రంగా నష్టపోయారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక 2024-25లో రూ.926.53 కోట్లతో 1.17 లక్షల హెక్టార్లు, 2025-26లో రూ.1,030.41 కోట్లతో 1.26 లక్షల హెక్టార్లు కలిపి రెండు సంవత్సరాల్లో రూ.1,956.94 కోట్లతో 2.43 లక్షల హెక్టార్లలో మైక్రో ఇరిగేషన్ ఏర్పాటు చేసి దేశంలోనే మొదటి స్థానంలో నిలిచింది.

## రాయితీల పునరుద్ధరణతో రైతులకు భారీ ఊరట

గత ప్రభుత్వం తగ్గించిన డ్రిప్ ఇరిగేషన్ సబ్సిడీలను కూటమి ప్రభుత్వం పూర్తిగా పునరుద్ధరించింది. రాయలసీమ, ప్రకాశం జిల్లాల్లో పది ఎకరాల వరకు భూమి ఉన్న రైతులకు తిరిగి 90 శాతం సబ్సిడీ అమలు చేసింది. ఎస్సీ, ఎస్టీ రైతులకు మునుపటిలాగే 100 శాతం సబ్సిడీని పునరుద్ధరించింది. అంతేకాకుండా గత ప్రభుత్వం మైక్రో ఇరిగేషన్ కంపెనీలకు చెల్లించకుండా ఉంచిన రూ.1,166 కోట్ల బకాయిల్లో ఇప్పటికే రూ.612 కోట్లు విడుదల చేసి రంగానికి మళ్లీ ఊపిరి పోసింది.

## కొత్త ఉద్యాన తోటల విస్తరణకు భారీ ప్రోత్సాహం

రైతులు అధిక ఆదాయం వచ్చే పంటల వైపు మళ్లేందుకు ప్రభుత్వం కొత్త ఉద్యానతోటల విస్తరణకు ప్రత్యేక ప్రోత్సాహం అందించింది. రెండు సంవత్సరాల్లో రూ.130 కోట్లతో 45,625 హెక్టార్లలో కొత్త ఉద్యాన తోటలు అభివృద్ధి చెందాయి. దీనిద్వారా పండ్లు, కూరగాయలు, సుగంధ ద్రవ్యాలు, వాణిజ్య ఉద్యాన పంటల సాగు మరింత విస్తరించింది.

## ఉత్పాదకత పెంపు-పాత తోటలకు కొత్త జీవం

పాత ఉద్యాన తోటల పునరుద్ధరణ, సమీకృత ఎరువుల యాజమాన్యం, సమీకృత చీడపీడల నియంత్రణ కార్యక్రమాలను ప్రభుత్వం విస్తృతంగా అమలు చేసింది. రూ.51.89 కోట్లతో 20,593 హెక్టార్లలో ఈ కార్యక్రమాలు చేపట్టి రైతుల దిగుబడులు పెరిగేలా చర్యలు తీసుకుంది.



### ఆయిల్‌పామ్ సాగులో మరోసారి దేశంలో నెం.1

ఆయిల్‌పామ్ సాగులో ఆంధ్రప్రదేశ్ దేశంలో అగ్రస్థానాన్ని నిలబెట్టుకోవడానికి ప్రభుత్వం కీలక చర్యలు చేపట్టింది. గత ప్రభుత్వ హయాంలో కేంద్ర నిధులను వినియోగించకపోవడంతో రైతులు ఆయిల్‌పామ్ మొక్కలను బ్లాక్ మార్కెట్‌లో అధిక ధరలకు కొనాల్సిన పరిస్థితి ఏర్పడింది. ప్రస్తుత ప్రభుత్వం రైతులకు ఉచితంగా మొక్కలు అందించి కంపెనీలకు నేరుగా రాయితీ చెల్లించే విధానాన్ని అమలు చేసింది. 2024-25లో రూ.109.92 కోట్లతో 22,258 హెక్టార్లు, 2025-26లో రూ.152.19 కోట్లతో 30,144 హెక్టార్లు... మొత్తం రూ.262 కోట్లతో 52,402 హెక్టార్లలో ఆయిల్‌పామ్ సాగును ప్రోత్సహించింది.

## నాణ్యమైన ఉత్పత్తులకు ప్రత్యేక కార్యక్రమం

మామిడి, అరటి, జామ, దానిమ్మ తోటల్లో ఫ్రూట్ కవర్లు, బంచ్ స్లీవ్స్, గ్రో కవర్ల వినియోగాన్ని ప్రభుత్వం ప్రోత్సహించింది. రూ.23.46 కోట్లతో 12,248 హెక్టార్లలో ఈ కార్యక్రమాన్ని అమలు చేసి నాణ్యమైన ఉత్పత్తులు, అధిక మార్కెట్ ధరలు రైతులకు అందేలా చేసింది.

## ఉల్లి, మామిడి, కోకో రైతులకు అండగా ప్రభుత్వం

ధరలు పడిపోయిన సమయంలో రైతులను ఆదుకోవడంలో ప్రభుత్వం దేశానికే ఆదర్శంగా నిలిచింది. దేశంలో తొలిసారిగా ఉల్లి రైతులకు హెక్టారుకు రూ.50వేల చొప్పున 38వేల మంది రైతులకు రూ.128.33 కోట్ల ప్రయోజనం అందించింది. తోతాపురి మామిడి రైతులకు కిలోకు అదనంగా రూ.4 ప్రోత్సాహక ధర కల్పించి 4.82 లక్షల మెట్రిక్ టన్నుల మామిడిని కంపెనీల ద్వారా కొనుగోలు చేయించింది. తద్వారా 40,795 మంది రైతులకు రూ.190 కోట్ల లాభం చేకూరింది. కోకో రైతులకు కిలోకు రూ.50 అదనపు ప్రోత్సాహకాన్ని అందించి 2,369 మెట్రిక్ టన్నుల కోకో బీన్స్ కొనుగోలు చేయించడం ద్వారా 4,020 మంది రైతులకు రూ.11.85 కోట్ల ప్రయోజనం అందించింది.

## రాయలసీమను గ్లోబల్ హార్టికల్చర్ హబ్‌గా తీర్చిదిద్దే మహా ప్రణాళిక

రాబోయే మూడు సంవత్సరాల్లో రూ.30వేల కోట్లతో రాయలసీమను ప్రపంచ స్థాయి ఉద్యాన కేంద్రంగా తీర్చిదిద్దే ప్రతిష్ఠాత్మక కార్యక్రమాన్ని ప్రభుత్వం రూపొందించింది. మైక్రో ఇరిగేషన్, కోత అనంతర మౌలిక వసతులు, కోల్డ్‌చైన్, మార్కెటింగ్, బ్రాండింగ్, ప్రాసెసింగ్, ఎగుమతులు, విలువ ఆధారిత ఉత్పత్తుల అభివృద్ధి ద్వారా రైతుల ఆదాయాన్ని గణనీయంగా పెంచే లక్ష్యంతో ఈ కార్యక్రమం అమలుకానుంది. ఉద్యాన, జలవనరులు, పంచాయతీరాజ్ శాఖలు సమన్వయంతో ఈ ప్రాజెక్టును అమలు చేయనున్నాయి.

## జాతీయ స్థాయిలో గుర్తింపు పొందిన ఉద్యాన శాఖ

ఉద్యాన రంగంలో రాష్ట్రం సాధించిన విజయాలకు జాతీయ స్థాయిలో గుర్తింపు లభించింది. కుప్పం సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్, NMEO-ఆయిల్‌పామ్, APMIP కార్యక్రమాల సమర్థవంతమైన అమలు, అత్యధిక విస్తీర్ణ కవరేజ్‌కు గుర్తింపుగా రాష్ట్ర ఉద్యాన శాఖ మూడు ప్రతిష్ఠాత్మక స్కోచ్ అవార్డులను అందుకుంది. ఇది ఉద్యాన రంగంలో రాష్ట్రం సాధించిన పురోగతికి నిదర్శనం.

## ఉద్యాన రైతులకు ఆదాయమే ప్రభుత్వ లక్ష్యం

గత రెండేళ్లలో ఉద్యాన శాఖ చేపట్టిన సంస్కరణలు కేవలం పథకాల అమలుకే పరిమితం కాలేదు. నీటి పొదుపు, అధిక దిగుబడులు, నాణ్యమైన ఉత్పత్తులు, మార్కెటింగ్ సౌకర్యాలు, రైతులకు గిట్టుబాటు ధర, ఎగుమతుల ప్రోత్సాహం, ఆధునిక సాంకేతికత, ప్రాసెసింగ్ పరిశ్రమల అభివృద్ధి వంటి ప్రతి అంశాన్ని సమగ్రంగా అనుసంధానిస్తూ ఉద్యాన రంగానికి కొత్త దిశను చూపించింది.

ముఖ్యంగా రాయలసీమను ఉద్యాన హబ్‌గా అభివృద్ధి చేయడం, మైక్రో ఇరిగేషన్ విస్తరణ, ఆయిల్ పామ్ ప్రోత్సాహం, రైతులకు ప్రత్యక్ష ఆర్థిక సహాయం, ధరల స్థిరీకరణ చర్యలు, జాతీయ స్థాయి గుర్తింపు వంటి విజయాలు రాష్ట్ర ఉద్యాన రంగాన్ని మరింత బలోపేతం చేశాయి. "స్వర్ణాంధ్రప్రదేశ్-2047" లక్ష్య సాధనలో ఉద్యాన రంగాన్ని వృద్ధికి ప్రధాన ఇంజిన్‌గా మార్చి, ప్రతి ఉద్యాన రైతు ఆదాయాన్ని పెంచాలనే సంకల్పంతో ప్రభుత్వం ముందుకు సాగుతోంది.

శశికుమార్
తెలుగుదేశం సైనికుడు



# శ్రీకాకుళం అభివృద్ధికి సమష్టి కృషి.. ఐదేళ్లలో మౌలిక వసతుల సమగ్ర అభివృద్దే లక్ష్యం

●శ్రీకాకుళం అభివృద్ధికి మహా ప్రణాళిక.. గార నుంచి జిల్లా కేంద్రం వరకు అభివృద్ధి జోరు

●సాగునీరు, విద్యుత్, రహదారులు, డ్రైనేజీ, పట్టణ మౌలిక వసతులకు పెద్దపీట



శ్రీకాకుళం (చైతన్యరథం): శ్రీకాకుళం నియోజకవర్గం గార మండలంతో పాటు శ్రీకాకుళం జిల్లా కేంద్రంలో అభివృద్ధి కార్యక్రమాలకు వేగం పెరిగింది. రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు, కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు, శ్రీకాకుళం శాసనసభ్యులు గొండుశంకర్ సమన్వయంతో వివిధ అభివృద్ధి కార్యక్రమాలకు విస్తృతంగా పర్యటించి శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు నిర్వహించారు. సాగునీరు, విద్యుత్, రహదారులు, డ్రైనేజీ, పార్కులు, పట్టణ మౌలిక వసతుల అభివృద్ధికి ప్రాధాన్యమిస్తూ పనులను చేపట్టారు. శ్రీకాకుళం జిల్లాను సస్యశ్యామలం చేయడంతో పాటు ప్రతి ఎకరాకు సాగునీరు, ప్రతి ఇంటికీ స్వచ్ఛమైన తాగునీరు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు తెలిపారు. గత ఐదేళ్లలో నిర్లక్ష్యానికి గురైన సాగునీటి ప్రాజెక్టులపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందన్నారు.

**గార-కళింగపట్నం ఎత్తిపోతల పథకం ప్రారంభం**

గార-కళింగపట్నం ఎత్తిపోతల పథకాన్ని మంత్రులు, ఎమ్మెల్యే ప్రారంభించారు. రూ.2.55 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టిన ఈ పథకం ద్వారా ఆయా ప్రాంతాల్లో సాగునీటి అవసరాలను తీర్చేందుకు అవకాశం కలుగుతుందని మంత్రి తెలిపారు. అనంతరం గార నుంచి వమరవెల్లి వరకు బైక్‌పై తిరంగ ర్యాలీ నిర్వహించారు. వమరవెల్లి వద్ద ట్యాంక్‌ను సందర్శించి పరిస్థితులను పరిశీలించారు. అనంతరం గ్రామంలో ఇంటింటికీ కార్యక్రమంతో పాటు మొక్కలు నాటే కార్యక్రమంలో పాల్గొన్నారు.

**వంశధార వివాదానికి పరిష్కారం**

వంశధార ప్రాజెక్టుకు సంబంధించి ఒడిశాతో దశాబ్దాలుగా కొనసాగుతున్న అంతర్రాష్ట్ర వివాదానికి పరిష్కారం చూపడంతో పాటు కేంద్ర ప్రభుత్వం ద్వారా గెజిట్ సాధించామని అచ్చెన్నాయుడు తెలిపారు. నేరడి బ్యారేజ్ నిర్మాణానికి కేబినెట్ ఆమోదం లభించిందని, రూ.641 కోట్లతో పనులు చేపట్టేందుకు చర్యలు తీసుకున్నామని చెప్పారు. రానున్న రెండు నెలల్లో టెండర్ల ప్రక్రియ పూర్తి చేసి, ఏడాదిన్నరలో నేరడి బ్యారేజ్ నిర్మాణాన్ని పూర్తి చేసే లక్ష్యంతో ప్రభుత్వం ముందుకు సాగుతోందన్నారు. నేరడి బ్యారేజ్ పూర్తయితే వంశధార జలాలను పూర్తిస్థాయిలో వినియోగించుకుని జిల్లాలో సాగునీరు, తాగునీటి అవసరాలను తీర్చేందుకు వీలు కలుగుతుందని తెలిపారు.

**మహాలక్ష్మి నగర్‌లో విద్యుత్ సబ్‌స్టేషన్‌కు శంకుస్థాపన**

శ్రీకాకుళం జిల్లా కేంద్రంలో విద్యుత్ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపేందుకు మహాలక్ష్మి నగర్‌లో రూ.2.60 కోట్ల అంచనా వ్యయంతో నిర్మించనున్న విద్యుత్ సబ్‌స్టేషన్‌కు శంకుస్థాపన చేశారు. శ్రీకాకుళం నగరంలో లో-వోల్టేజ్ తదితర సమస్యలకు పరిష్కారం చూపేందుకు విద్యుత్ మౌలిక వసతులను బలోపేతం చేస్తున్నామని మంత్రి తెలిపారు. 132 కేవీ సబ్‌స్టేషన్ ఏర్పాటు చేయడం శ్రీకాకుళం ప్రజల 30 ఏళ్ల కల అని, ప్రస్తుతం ఆ కల సాకారం అవుతోందని అన్నారు.

**నగరంలో పలు అభివృద్ధి పనులు ప్రారంభం**

శ్రీకాకుళం ప్రధాన మార్కెట్-మెదరవీధిలో రూ.52 లక్షల అంచనా వ్యయంతో నిర్మించిన సీసీ రహదారిని ప్రారంభించారు. ఏడు రోడ్ల జంక్షన్‌లో రూ.56 లక్షలతో ఏర్పాటు చేసిన సెంట్రల్ లైటింగ్‌ను ప్రారంభించారు. కృష్ణ పార్కు వద్ద రూ.16.54 లక్షలతో నిర్మించిన కల్వర్టును, డే అండ్ నైట్ జంక్షన్‌లో రూ.2.90 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టిన సెంట్రల్ డివైడర్‌ను ప్రారంభించారు. శ్రీకాకుళంలో రూ.1.75 కోట్ల అంచనా వ్యయంతో నిర్మించిన నీటిపారుదల శాఖ ఈఈ కార్యాలయాన్ని ప్రారంభించారు. వరం కాలనీలో రూ.39.95 లక్షలతో నిర్మించిన సీసీ డ్రైన్లు, రూ.22.95 లక్షలతో అభివృద్ధి చేసిన పార్కును కూడా ప్రారంభించి ప్రజలకు అందుబాటులోకి తీసుకువచ్చారు.

**జిల్లా అభివృద్ధికి సమష్టి కృషి**

శ్రీకాకుళం జిల్లా అభివృద్ధికి రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు సమన్వయంతో పనిచేస్తున్నాయని మంత్రి అచ్చెన్నాయుడు తెలిపారు. కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు, శ్రీకాకుళం శాసన సభ్యులు గొండు శంకర్‌తో కలిసి నియోజకవర్గ అభివృద్ధికి అవసరమైన కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్తున్నామని చెప్పారు.

# యువతలో దేశభక్తి పెంచేందుకే తిరంగా ర్యాలీ : ఎమ్మెల్యే వెనిగండ్ల రాము

●దేశ ఐక్యత, సమగ్రత కాపాడటం ప్రతి పౌరుడి బాధ్యత : వీరంకి గురుమూర్తి



గుడివాడ (చైతన్యరథం): 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో భాగంగా గుడివాడ పట్టణంలో తిరంగా బైక్ ర్యాలీ ఘనంగా నిర్వహించారు. గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము ఆధ్వర్యంలో జరిగిన ఈ ర్యాలీలో కూటమి నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. జాతీయ జెండాలు చేతబట్టి, భారత్ మాతాకీ జై, వందేమాతరం అంటూ నినాదాలతో గుడివాడ పురవీధుల్లో దేశభక్తి నింపారు. కృష్ణాజిల్లా టీడీపీ అధ్యక్షుడు, ఏపీ గౌడ కార్పొరేషన్ చైర్మన్ వీరంకి గురుమూర్తి ముఖ్యఅతిథిగా పాల్గొని ర్యాలీలో ఉత్సాహం నింపారు. గుడివాడ ప్రజావేదిక కార్యాలయం వద్ద ప్రారంభమైన తిరంగా బైక్ ర్యాలీ... నాగవరప్పాడు సెంటర్, ఏలూరు రోడ్డు, మార్కెట్ సెంటర్, వాసవి చౌక్, ఏజీకే స్కూల్ సెంటర్, నెహ్రూ చౌక్ మీదుగా సాగి తిరిగి ప్రజావేదిక కార్యాలయానికి చేరుకుంది. ఏజీకే స్కూల్ సెంటర్‌లో ఏర్పాటు చేసిన 'ఐ లవ్ గుడివాడ', జాతీయ జెండా సెల్ఫీ పాయింట్ల వద్ద ర్యాలీలో పాల్గొన్న నాయకులు, కార్యకర్తలు ప్రత్యేకంగా సందడి చేశారు. జాతీయ జెండాలతో సెల్ఫీలు దిగుతూ దేశభక్తిని చాటుకున్నారు.

**ఎమ్మెల్యే వెనిగండ్ల రాము మాట్లాడుతూ...** స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకోవడంతో పాటు, యువతలో దేశభక్తి భావనను మరింత పెంపొందించాలనే ఉద్దేశంతో తిరంగా బైక్ ర్యాలీ నిర్వహించినట్లు తెలిపారు. జాతీయ జెండా ప్రతి భారతీయుడి గౌరవానికి, ఆత్మగౌరవానికి ప్రతీక అని అన్నారు. దేశం కోసం ప్రాణాలను అర్పించిన మహనీయుల త్యాగాలను ప్రతి ఒక్కరూ గుర్తుంచుకోవాలని, దేశ అభివృద్ధిలో యువత కీలక పాత్ర పోషించాలని ఎమ్మెల్యే రాము పిలుపునిచ్చారు. గుడివాడ అభివృద్ధితో పాటు దేశ ప్రగతిలోనూ ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ఆకాంక్షించారు.

**కృష్ణాజిల్లా టీడీపీ అధ్యక్షుడు వీరంకి గురుమూర్తి మాట్లాడుతూ...** స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా నిర్వహించిన తిరంగా ర్యాలీ గుడివాడలో దేశభక్తి స్ఫూర్తిని ప్రతిబింబించిందన్నారు. జాతీయ జెండాను చేతబట్టి ర్యాలీలో పాల్గొనడం ప్రతి ఒక్కరికీ గర్వకారణమని అన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పిలుపునిచ్చిన దేశభక్తి కార్యక్రమాల స్ఫూర్తితో ప్రజలు పెద్ద ఎత్తున ఇలాంటి కార్యక్రమాల్లో పాల్గొంటున్నారని గురుమూర్తి పేర్కొన్నారు. దేశ ఐక్యత, సమగ్రతను కాపాడుకోవడం ప్రతి పౌరుడి బాధ్యత అని తెలిపారు. భారత్ మాతాకీ జై అంటూ నినాదాలతో సాగిన ఈ తిరంగా బైక్ ర్యాలీ... గుడివాడలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు మరింత శోభను తీసుకొచ్చింది.

# కార్యకర్త కుటుంబానికి అండగా తెలుగుదేశం పార్టీ

●రోడ్డు ప్రమాదంలో మరణించిన కార్యకర్త కుటుంబానికి రూ.5 లక్షల బీమా చెక్కు అందజేత

●బాధిత కుటుంబాన్ని పరామర్శించి ధైర్యం చెప్పిన ఎమ్మెల్యే కోళ్ల లలిత



ఎల్.కోట (చైతన్యరథం): తెలుగుదేశం పార్టీ ఎల్లప్పుడూ తన కార్యకర్తల సంక్షేమానికి కట్టుబడి ఉంటుందని ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారి స్పష్టం చేశారు. ఇటీవల పెందుర్తి సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతిచెందిన కల్లెంపూడి గ్రామానికి చెందిన టీడీపీ కార్యకర్త గుమ్మడి మురళి కుటుంబానికి పార్టీ తరపున మంజూరైన రూ. 5 లక్షల ప్రమాద బీమా నగదు చెక్కుతో పాటు సంబంధిత పత్రాలును ఎమ్మెల్యే అందజేశారు. బిగ్‌బాస్కెట్ సంస్థలో డెలివరీ బాయ్‌గా పనిచేస్తున్న మురళి రోడ్డు ప్రమాదంలో అకాల మరణం చెందడం తీవ్ర దిగ్భ్రాంతిని కలిగించింది. ఆయనకు తెలుగుదేశంపార్టీ సభ్యత్వం ఉండటంతో పార్టీ అధిష్ఠానం తక్షణమే స్పందించి రూ.5 లక్షల బీమా పరిహారాన్ని మంజూరు చేసింది. స్థానిక ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారి మురళి స్వగ్రామానికి వెళ్లి ఆయన భార్య ముక్కా వెంకటలక్ష్మి, మూడేళ్ల కుమారుడిని పరామర్శించారు. ప్రమాద బీమా పత్రాలను అందజేస్తూ, ఆ కుటుంబానికి పార్టీ అన్ని విధాలా అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.

**రూ. 100 సభ్యత్వమే ఆపత్కాలంలో ప్రాణరక్ష: ఎమ్మెల్యే లలితకుమారి**

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. కార్యకర్తల సంక్షేమాన్ని తమ సొంత కుటుంబ బాధ్యతగా భావించే నాయకత్వం ఒక్క తెలుగుదేశం పార్టీకే ఉందని పేర్కొన్నారు. సాధారణంగా తీసుకునే రూ. 100 పార్టీ సభ్యత్వమే ఆపత్కాలంలో ఒక కుటుంబానికి ఆర్థిక భరోసాగా, ప్రాణరక్షగా నిలుస్తుందని ఆమె వివరించారు. ఇప్పటివరకు ఎస్.కోట నియోజకవర్గంలో రోడ్డు ప్రమాదాల్లో మరణించిన 11 మంది కార్యకర్తల కుటుంబాలకు రూ.55 లక్షల ప్రమాద బీమా పరిహారాన్ని అందజేసినట్లు తెలిపారు. ప్రతి ఒక్కరూ పార్టీ సభ్యత్వాన్ని నమోదు చేయించుకోవాలని ఆమె పిలుపునిచ్చారు. కష్ట సమయంలో తమ కుటుంబాన్ని గుర్తించి రూ.5 లక్షల ఆర్థిక సాయం అందించినందుకు మృతుడి కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. తమలాంటి నిరుపేద కుటుంబానికి అండగా నిలిచిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్, స్థానిక ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారిల మానవీయ దృక్పథానికి వారు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

# దోమతెరలను సక్రమంగా వినియోగించుకోవాలి

● విద్యార్థులకు దోమతెరలు పంపిణీ చేసిన ఎమ్మెల్యే తోయక



గుమ్మలక్ష్మీపురం (చైతన్యరథం): దోమతెరలను సక్రమంగా వినియోగించి వ్యాధుల నుంచి దూరం కావాలని ప్రభుత్వ విప్ తోయక జగదీశ్వరి సూచించారు. గుమ్మలక్ష్మీపురం కేజీబీవీ పాఠశాలలో శుక్రవారం విద్యార్థులకు దోమతెరలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. పరిసరాలు, వ్యక్తిగత పరిశుభ్రతను పాటించాలన్నారు. ప్రభుత్వం కల్పిస్తున్న మౌలిక సదుపాయాలను సద్వినియోగం చేసుకుని.. చదువుల్లో రాణించాలని సూచించారు. జిల్లా మలేరియా అధికారి సూర్యనారాయణ, ఏఎంసీ చైర్పన్ కళావతి మండల కన్వీనర్ నరేష్ నాయకులు సుదర్శనరావు, రంజిత్ కుమార్, రామారావు, ఉపాధ్యాయులు ఉన్నారు.

# గజపతినగరంలో హర్ ఘర్ తిరంగా ర్యాలీ... పాల్గొన్న మంత్రి కొండపల్లి, ఎంపీ కలిశెట్టి



గజపతినగరం (చైతన్యరథం): 80వ స్వాతంత్ర్య దినోత్సవ వారోత్సవాల్లో భాగంగా నియోజకవర్గంలో మంత్రి కొండపల్లి శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించిన "హర్ ఘర్ తిరంగా" ర్యాలీని జాతీయ జెండాలతో భారీ మోటార్ సైకిల్ ర్యాలీ నిర్వహించారు. పార్టీ కార్యాలయం వద్ద నుండి వంతెన మీదుగా మెయిన్ రోడ్డు, సబ్ స్టేషన్ మీదుగా ప్రధాన రహదారిలో భారత్ మాతాకు జై, జయహో భారత్ అంటూ నినాదాలతో ర్యాలీ నిర్వహించారు. రాష్ట్ర మంత్రి కొండపల్లి శ్రీనివాస్‌తో కలిసి విజయనగరం పార్లమెంటు సభ్యులు కలిశెట్టి అప్పలనాయుడు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ, తిరంగ జెండా ప్రతి భారతీయుడి గుండెల్లో దేశభక్తికి ప్రతీక అని, స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకుంటూ దేశ సమైక్యత, సమగ్రత, అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పలువురు కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## 80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని ఘనంగా నిర్వహిద్దాం

●విజయవాడ ఘర్ ఘర్ తిరంగా కార్యక్రమంలో ఎమ్మెల్యే బొండా ఉమా



విజయవాడ (చైతన్యరథం): 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్ని ఘనంగా నిర్వహిద్దామని ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు వ్యాఖ్యానించారు. శుక్రవారం విజయవాడ ఏలూరు రోడ్డులోని విజయ టాకీస్ సిగ్నల్ వద్ద నుండి 80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని "ఘర్ ఘర్ తిరంగా - హర్ ఘర్ తిరంగా" తిరంగా ర్యాలీలో ప్రభుత్వ విప్, విజయవాడ సెంట్రల్ నియోజకవర్గ శాసనసభ్యులు బొండా ఉమామహేశ్వరరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా బొండా ఉమా మాట్లాడుతూ... దేశవ్యాప్తంగా రేపు 80వ స్వాతంత్ర్యదినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించుకుంటున్నామని తెలిపారు, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పిలుపు మేరకు, ఆంధ్రప్రదేశ్‌లో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు సూచనలతో ప్రతి ఇంటిపై జాతీయ జెండాను ఎగురవేసి దేశభక్తి, జాతీయ సమైక్యతను చాటాలని పిలుపునిచ్చారు. కులాలు, మతాలు, భాషలు వేరైనా మనమంతా భారతీయులుగా ఒకటై స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో పాల్గొనాలని కోరారు. దేశానికి స్వాతంత్ర్యం సాధించేందుకు ప్రాణత్యాగం చేసిన స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకోవడం, వారికి ఘన నివాళులు అర్పించడం ప్రతి భారతీయుడి బాధ్యత అని అన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో ప్రతి జిల్లాకు ఒక మంత్రిని ఇన్‌చార్జ్‌గా నియమించి, ప్రజల్లో స్వాతంత్ర్య స్ఫూర్తిని మరింతగా పెంపొందించేలా ప్రభుత్వం కార్యక్రమాలను నిర్వహిస్తోందన్నారు. ఎన్టీఆర్ జిల్లా ఇన్‌చార్జ్ మంత్రిగా నారా లోకేష్ నేడు ఉదయం 8:40 గంటలకు మాకినేని బసవ పున్నయ్య స్టేడియంలో జాతీయ జెండాను ఆవిష్కరించనున్నారని తెలిపారు.

## ప్రజల నుంచి అర్జీలు స్వీకరించిన ఎమ్మెల్యే తెనాలి శ్రావణ్



మేడికొండూరు (చైతన్యరథం): మేడికొండూరు సొసైటీ కార్యాలయం వద్ద నిర్వహించిన ప్రజా గ్రీవెన్స్ కార్యక్రమంలో తాడికొండ శాసనసభ్యులు తెనాలి శ్రావణ్ కుమార్ ప్రజల నుంచి అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా మండలంలోని వివిధ గ్రామాల నుంచి వచ్చిన ప్రజలు తమ సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. ప్రతి అర్జీని పరిశీలించి, సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్యలను పరిష్కరించేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే తెలిపారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తామని తెనాలి శ్రావణ్ కుమార్ పేర్కొన్నారు.

## ప.గో జిల్లా టీడీపీ కార్యాలయానికి శంకుస్థాపన



ఏలూరు (చైతన్యరథం): పశ్చిమగోదావరి జిల్లా తెలుగుదేశం పార్టీ నూతన కార్యాలయ నిర్మాణమునకు పశ్చిమగోదావరి జిల్లా టిడిపి అధ్యక్షుడు పొలిట్ బ్యూరో సభ్యుడు ఏపీఐఐసీ చైర్మన్ మంతెన రామరాజు జిల్లా టిడిపి ఎమ్మెల్యేలు ఇన్చార్జీలు నాయకులతో కలసి శంకుస్థాపన చేశారు. అనంతరం 80వ స్వాతంత్ర దినోత్సవ వేడుక పురస్కరించుకొని మొక్కలు నాటారు.

## టీడీపీ నేత ఆరిఫ్‌కు మంగళగిరి దేశం తమ్ముళ్లు అభినందనలు



గుంటూరు (చైతన్యరథం): గుంటూరు ఆంధ్ర ముస్లిం కాలేజీ వద్ద తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి షేక్ ఆరిఫ్ నూతన కార్యాలయం శుక్రవారం ప్రారంభించారు. నూతన కార్యాలయం ప్రారంభించిన ఆరిఫ్‌ను మంగళగిరికి చెందిన రాష్ట్ర మైనారిటీస్ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ ఎండీ ఇబ్రహీం, నజీర్ అండ్ బ్రదర్స్, నాయకులు కలసి అభినందించారు. డైరెక్టర్ ఇబ్రహీం, నజీర్ అండ్ బ్రదర్స్ షేక్ ఆరిఫ్‌ను శాలువాతో ఘనంగా సత్కరించారు. అనంతరం ఇబ్రహీం మాట్లాడారు. ఆరిఫ్ క్యాపిటల్ గ్రీన్స్ ఇన్ఫ్రా అధినేతగా రాణిస్తూనే, మరోపక్క రాష్ట్రంలో టీడీపీ అభివృద్ధికి విశేషంగా కృషి చేస్తున్నారన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా తెలుగుదేశం ప్రభుత్వం ముస్లిం మైనార్టీలకు కల్పిస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ముస్లిం కుటుంబాల్లోకి తీసుకువెళ్లి పార్టీని బలోపేతానికి ఎంతో కృషి చేస్తున్నారన్నారు. మంత్రి లోకేష్ స్ఫూర్తితో ముందుకు వెళ్తున్న ఆరిఫ్ భవిష్యత్తులో వ్యాపారంగా, రాజకీయంగా మంచి అభివృద్ధిలోకి రావాలని ఇబ్రహీం ఆకాంక్షించారు. ఎండీ రఫీ, నజీర్, ఆరిఫ్, షరీఫ్, గోవాడ రాకేష్, ఇంద్ల శ్రీనివాసరావు తదితరులు ఆరిఫ్‌ను అభినందించిన వారిలో ఉన్నారు.

## పేదల వైద్యానికి మొదటి ప్రాధాన్యత : ఎమ్మెల్యే మండలి

● 30 మందికి రూ.9.49 లక్షల సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేసిన ఎమ్మెల్యే బుద్ధ ప్రసాద్



అవనిగడ్డ (చైతన్యరథం): పేదల వైద్యానికి రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు మొదటి ప్రాధాన్యత ఇస్తున్నారని అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ అన్నారు. శుక్రవారం అవనిగడ్డలోని ఎమ్మెల్యే కార్యాలయంలో ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా రీ-ఎంబర్సుమెంట్ చెక్కులు, ఎల్వోసీ పత్రాల పంపిణీ కార్యక్రమం జరిగింది. ఎమ్మెల్యే బుద్ధప్రసాద్ 30మంది లబ్దిదారులకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరు అయిన రూ.9,49,899లు ఆర్థిక సహాయం అందచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వంలో సీఎం చంద్రబాబు పార్టీలకు అతీతంగా ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా పేదలకు ఆర్థిక సహాయం అందిస్తున్నట్లు తెలిపారు. పేదలు తమ వైద్య అవసరాల కోసం తమ కార్యాలయం ద్వారా ముఖ్యమంత్రి కార్యాలయానికి పంపే దరఖాస్తులను సీఎం చంద్రబాబు సాధ్యమైనంత వేగంగా పరిష్కరిస్తూ సీఎంఆర్ఎఫ్ ద్వారా ఆర్థిక సహాయం అందిస్తున్నట్లు తెలిపారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన నాటి నుంచి నేటివరకు సీఎంఆర్ఎఫ్ ద్వారా రూ.13,71,65,226లు ఆర్థిక సహాయం అందించినట్లు వివరించారు. లబ్దిదారుల తరపున ముఖ్యమంత్రి చంద్రబాబుకు కృతజ్ఞతలు తెలిపారు.

## పేదవాడి వైద్యానికి ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్న కూటమి ప్రభుత్వం

●71 మంది లబ్ధిదారులకు రూ.80.33 లక్షల సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే గోరంట్ల



రాజమహేంద్రవరం (చైతన్యరథం): పేదవాడి వైద్యానికి కూటమి ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ వహిస్తుందని రూరల్ శాసనసభ్యులు గోరంట్ల బుచ్చయ్య చౌదరి పేర్కొన్నారు. శుక్రవారం గోరంట్ల వారి కార్యాలయం నందు రూరల్ నియోజకవర్గానికి చెందిన 71 మంది లబ్దిదారులకు 80.33 లక్షల రూపాయల ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను ఎమ్మెల్యే గోరంట్ల పంపిణీ చేశారు. ఆ సందర్భంగా ఎమ్మెల్యే గోరంట్ల మాట్లాడుతూ... ముఖ్యమంత్రి సహాయ నిధి పేద కుటుంబాల పాలిట సంజీవనిల నిలుస్తుందని, దేశంలో ఏ రాష్ట్రంలోనూ ఇవ్వని విధంగా మన ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబునాయుడు వారు ఉదారంగా పేదలకు ఆర్థిక సహాయం అందిస్తున్నారని, ఇప్పటివరకు రూరల్ నియోజకవర్గంలో 629 కుటుంబాలకు 6.13 కోట్ల రూపాయలు సిఎం సహాయ నిధి ద్వారా అందచేయడం జరిగిందన్నారు. ఈ సహాయం ద్వారా ఆయా కుటుంబాలకు కొంత మేరకు ఆర్థిక భరోసా లభిస్తుందని అన్నారు. అర్హులైన పేద కుటుంబాలకు మాత్రమే ఈ సహాయం అందేలా చర్యలు తీసుకుంటున్నామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అత్యంత ప్రతిష్టాత్మకంగా సాగరతీర మహాగణపతి ఉత్సవాలు

●మంగినపూడిలో వినాయక చవితి ఏర్పాట్లపై అధికారులతో మంత్రి కొల్లు రవీంద్ర సమీక్ష



మచిలీపట్నం (చైతన్యరథం): మచిలీపట్నం పర్యాటక శోభను ప్రపంచానికి చాటి చెప్పడమే లక్ష్యంగా మంగినపూడి బీచ్ వద్ద ఏర్పాటు చేస్తున్న 63 అడుగుల మహాగణపతి ఉత్సవాలను అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించాలని రాష్ట్ర గనులు, భూగర్భ వనరులు ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర పేర్కొన్నారు. ఈ మేరకు ఆర్ అండ్ బీ గెస్ట్ హౌస్‌లో జిల్లా జాయింట్ కలెక్టర్, జిల్లా ఎస్పీ, ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో సమీక్షా సమావేశం నిర్వహించారు. అనంతరం విగ్రహ నిర్మాణ పనుల్ని, బీచ్ వద్ద సదుపాయాలను అధికారులతో కలిసి పరిశీలించారు. కృష్ణా జిల్లా, మచిలీపట్నానికి చారిత్రక, వారసత్వ విశిష్టతను ప్రపంచానికి చాటి చెప్పాలి. కార్యక్రమంలో ప్రతి ఒక్క పౌరుడు భాగస్వామి కావాలని పిలుపునిచ్చారు. ప్రతి ఇంటి నుండి మట్టి తీసుకొచ్చి విగ్రహ నిర్మాణంలో భాగస్వామి కావాలన్నారు. తద్వారా ప్రతి పౌరుడూ, ప్రతి ఇల్లు ఈ మహత్కార్యంలో భాగస్వామి అయినట్లుగా భావిస్తామన్నారు. సాగరతీర మహాగణపతి ఉత్సవ సేవా సమితి ఆధ్వర్యంలో ఆహ్వాన పత్రికలను ఆవిష్కరించారు. ముఖ్యంగా.. బీచ్ పరిసరాల్లో భద్రతా చర్యలు అత్యంత కట్టుదిట్టంగా ఉండాలని సూచించారు. తాగునీరు, మరుగుదొడ్లు, డ్రైనేజీ, వేస్ట్ మేనేజ్ మెంట్ వంటి అంశాలపై అధికారులకు కీలక సూచనలు చేశారు. గతంలో ఎదురైన ట్రాఫిక్ సమస్యలను దృష్టిలో ఉంచుకుని మెరుగైన రవాణా వ్యవస్థ ఏర్పాటు చేయాలి. రాకపోకలకు ఎలాంటి ఇబ్బందీ లేకుండా ఏర్పాట్లు చేయాలి. 11 రోజుల పాటు జరిగే ఉత్సవాల్లో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా పోలీస్ అధికారులతో కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేయాలని కమిటీ సభ్యులు, అధికారులకు మంత్రి కొల్లు రవీంద్ర సూచించారు.

## ప్రజలకు మళ్లీ మాకే ఓటు వేస్తామంటున్నారు : ఎమ్మెల్యే గళ్లా మాధవి



గుంటూరు (చైతన్యరథం): ఆంధ్రప్రదేశ్‌లో కూటమి ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రతి ఇంటికి చేరవేయడమే లక్ష్యంగా "ఇంటింటికి కూటమి ప్రభుత్వం - సంక్షేమ విజయాలు" కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని, ప్రజలే మళ్లీ మాకే ఓటు వేస్తామంటున్నారని ఎమ్మెల్యే గళ్లా మాధవి తెలిపారు. శుక్రవారం గుంటూరు పశ్చిమ నియోజకవర్గ పరిధిలోని 28వ డివిజన్ సీతమ్మ కాలనీలో .ఇంటింటికి కూటమి ప్రభుత్వం - సంక్షేమ విజయాలు కార్యక్రమాలను ఎమ్మెల్యే గళ్లా మాధవి నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్డీయే కూటమి ప్రభుత్వం రెండేళ్ల పాలనలో అమలు చేసిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు, అలాగే గుంటూరు పశ్చిమ నియోజకవర్గంలో చేపట్టిన అభివృద్ధి పనుల వివరాలతో రూపొందించిన కరపత్రాలను ప్రజలకు పంపిణీ చేశారు. ఇంటింటికీ వెళ్లి ప్రజలను కలిసి వారి సమస్యలు, అవసరాలను తెలుసుకొని పరిష్కారానికి హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గళ్లా మాధవి మాట్లాడుతూ... కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లు పూర్తైన సందర్భంగా ప్రజల మధ్యకు వెళ్లి ప్రభుత్వం అందించిన సేవలు, చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను వివరిస్తున్నామని, రాష్ట్ర రూపురేఖలు మార్చే లక్ష్యంతో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నాయకత్వంలో ప్రభుత్వం ముందుకు సాగుతోందని ఎమ్మెల్యే గళ్లా మాధవి పేర్కొన్నారు. ఈరోజు మేము ఓట్లు అడిగే పరిస్థితిలో లేము. ప్రజలే స్వచ్ఛందంగా వచ్చి మళ్లీ మీకే ఓటు వేస్తామని చెబుతున్నారు. ఇది కూటమి ప్రభుత్వంపై ప్రజల్లో ఉన్న విశ్వాసానికి నిదర్శనం" అని పేర్కొన్నారు. ప్రభుత్వం చేసిన మంచిని ప్రతి కుటుంబానికి చేరవేయాల్సిన బాధ్యత తమపై ఉందన్నారు. అభివృద్ధి జరగలేదని విమర్శలు చేస్తున్న వైసీపీ నాయకులకు ప్రజలే సమాధానం చెబుతున్నారని వ్యాఖ్యానించారు.

# ప్రజా సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం వేగంగా స్పందిస్తోంది

**● ప్రజా సమస్యల పరిష్కార వేదిక (గ్రీవెన్స్)లో ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు**



చికలూరిపేట(చైతన్యరథం): సమస్యల పరిష్కారంపై ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ పెట్టిందని, ఎప్పటికప్పుడు ప్రజల నుంచి వచ్చే వినతులపై అధికారులతో సమీక్షిస్తూ, సకాలంలో వాటిని పరిష్కరిస్తూ, ప్రజలకు మెరుగైన సేవలు అందిస్తోందని శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు. శుక్రవారం ఆయన స్థానిక క్యాంపు కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక (గ్రీవెన్స్) నిర్వహించి ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. వాటిని పరిశీలించిన ప్రత్తిపాటి... ఫోన్లో సంబంధిత అధికారులతో మాట్లాడి.. సకాలంలో పరిష్కరించాలని సూచించారు. అనంతరం అర్జీదారులను ఉద్దేశించి ప్రత్తిపాటి మాట్లాడారు.

**ప్రత్యేక డాష్ బోర్డ్ ద్వారా సకాలంలో సమస్యల పరిష్కారం..**

తాగునీరు, రోడ్లు, డ్రైనేజ్‌లు, వీధిలైట్లు, పారిశుధ్యం వంటి రోజువారీ సమస్యల పరిష్కారంలో మున్సిపల్ సిబ్బంది చురుగ్గా పనిచేయాలని, ప్రజల నుంచి ఫిర్యాదులు రాకముందే పట్టణంలో క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ, సమస్యల్ని గుర్తించి పరిష్కరించాలని ప్రత్తిపాటి సూచించారు. కూటమి ప్రభుత్వం ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రత్యేక వ్యవస్థ తయారు చేసిందని, ముఖ్యమంత్రి, మంత్రులు, ఆయా శాఖల ప్రధానాధికారులు ఎప్పటికప్పుడు ప్రజల వినతుల పరిష్కారంపై ప్రత్యేక సమీక్ష నిర్వహిస్తుంటారని ప్రత్తిపాటి చెప్పారు. సమస్యల పరిష్కారానికి సాంకేతిక పరిజ్ఞానాన్ని విరివిగా వినియోగిస్తోందని, డాష్ బోర్డ్ ద్వారా ఏ గ్రామంలో ఏ వీధిలో వీధిలైట్లు వెలగడం లేదన్న సమాచారాన్ని సేకరిస్తూ, సకాలంలో యంత్రాంగాన్ని అప్రమత్తం చేస్తోందని ప్రత్తిపాటి పేర్కొన్నారు.

# ఎన్టీఆర్ జిల్లా టీడీపీ కార్యాలయ నిర్మాణానికి భూమిపూజ

**●ఏడాది కాలంలో నిర్మాణం పూర్తి చేసి పార్టీ శ్రేణులకు అందుబాటులోకి తీసుకొస్తాం: గద్దె అనురాధ**



విజయవాడ (చైతన్యరథం): విజయవాడ ఆటోనగర్‌లో ఎన్టీఆర్ జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయ నిర్మాణానికి జిల్లా టీడీపీ అధ్యక్షురాలు గద్దె అనురాధ అధ్యక్షతన శుక్రవారం నాడు ప్రత్యేక పూజలు నిర్వహించి భూమిపూజ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యాలయం కేంద్ర తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో వారి సూచనలు, సలహాలతో, వారు అందించిన నమూనా ప్రకారం జిల్లా పార్టీ కార్యాలయ నిర్మాణం జరుగుతుందని గద్దె అనురాధ తెలిపారు. సుమారు సంవత్సరం కాలంలో నిర్మాణ పనులను పూర్తి చేసి జిల్లా ప్రజలకు, పార్టీ శ్రేణులకు అందుబాటులోకి వస్తుందని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీ కేశినేని చిన్ని, ఎమ్మెల్యేలు గద్దె రామమోహన్, తంగిరాల సౌమ్య, శ్రీరామ్ తాతయ్య, జిల్లా పార్టీ ప్రధాన కార్యదర్శి చెన్నుబోయిన చిట్టిబాబు, వివిధ కార్పొరేషన్ల చైర్మన్లు ఉండవల్లి శ్రీదేవి, కొమ్మారెడ్డి పట్టాభి, ఎం.కె. బేగ్, నాగుల్ మీరా, బాలకోటయ్య, గొట్టుముక్కల రఘురామ్, దూండి రాకేష్, ఎరుబోతు రమణ, ఫరూక్ సుబ్లీ, ఈశ్వర్‌తో పాటు పలువురు రాష్ట్ర, పార్లమెంట్ కమిటీ సభ్యులు, మాజీ కార్పొరేటర్లు, డివిజన్ అధ్యక్షులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# సేంద్రియ వ్యవసాయంతో రైతులకు అధిక లాభాలు : ఎమ్మెల్యే వసంత



మైలవరం (చైతన్యరథం): కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న రైతు సంక్షేమ పథకాలు, సబ్సిడీలు, సేంద్రియ వ్యవసాయంపై రైతులకు అవగాహన కల్పించే ఉద్దేశంతో భారతీయ కిసాన్ మోర్చా ఎన్టీఆర్ జిల్లా, కృషి విజ్ఞాన కేంద్రం-గరికపాడు ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు. మైలవరం నియోజకవర్గం, జి.కొండూరు మండలం వెలగలేరులోని చనమోలు వెంకట్రావు కళ్యాణ మండపంలో శుక్రవారం జరిగిన ఈ కార్యక్రమంలో మైలవరం ఎమ్మెల్యే, టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి వసంత వెంకట కృష్ణప్రసాదు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాదు మాట్లాడుతూ... రైతులు ఆధునిక వ్యవసాయ పద్ధతులతో పాటు సేంద్రియ వ్యవసాయంపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. భూమి సారాన్ని కాపాడుకోవడంతో పాటు, పర్యావరణ పరిరక్షణకు సేంద్రియ వ్యవసాయం ఎంతో దోహదపడుతుందని పేర్కొన్నారు. రసాయనిక ఎరువులు, క్రిమిసంహారక మందుల వినియోగాన్ని క్రమంగా తగ్గించి, సహజ పద్ధతుల్లో పంటల సాగును ప్రోత్సహించాల్సిన అవసరం ఉందన్నారు. సేంద్రియ వ్యవసాయం ద్వారా ఉత్పత్తి అయ్యే ఆహార ఉత్పత్తులకు ప్రజల్లో ఆదరణ పెరుగుతోందని, రైతులు నాణ్యమైన పంటలను పండించడం ద్వారా మార్కెట్‌లో మెరుగైన ధరలు పొందే అవకాశాలు ఉన్నాయని ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు తెలిపారు. రైతుల ఆదాయం పెరగడంతో పాటు, సేంద్రియ ఆహారం అందుబాటులోకి రావడం వల్ల ప్రజల ఆరోగ్యానికి కూడా మేలు జరుగుతుందని అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతుల కోసం అమలు చేస్తున్న వివిధ సంక్షేమ పథకాలు, రాయితీలు, వ్యవసాయ పరికరాల సబ్సిడీలు తదితర ప్రయోజనాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

# హర్ ఘర్ తిరంగా ర్యాలీతో కంచికచర్లలో దేశభక్తి వెల్లువ

**●విద్యార్థులు, కూటమి శ్రేణులతో కలిసి భారీ ర్యాలీకి నేతృత్వం వహించిన ప్రభుత్వ విప్ తంగిరాల సౌమ్య**




కంచికచర్ల (చైతన్యరథం): స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల నేపథ్యంలో నిర్వహించిన హర్ ఘర్ తిరంగా భారీ ర్యాలీతో కంచికచర్ల పట్టణం దేశభక్తి నినాదాలతో మారుమోగింది. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య సారథ్యంలో విద్యార్థులు, మార్కెట్ కమిటీల రాష్ట్ర ఉపాధ్యక్షులు కోగంటి వెంకట సత్యనారాయణబాబు, టీడీపీ రాష్ట్ర కార్యదర్శి ఆచంట సునీత, కూటమి నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని జాతీయ జెండాలతో ర్యాలీ నిర్వహించారు. కంచికచర్ల పట్టణ మండల తెలుగుదేశం పార్టీ కార్యాలయం నుంచి బంక్ సెంటర్ వరకు సాగిన ఈ భారీ ర్యాలీలో తంగిరాల సౌమ్య స్వయంగా పాల్గొని విద్యార్థులు, కూటమి శ్రేణుల్లో ఉత్సాహాన్ని నింపారు. ర్యాలీ ఆద్యంతం "వందేమాతరం", "భారత్ మాతాకీ జై", "స్వతంత్ర భారత్ మాతాకీ జై" వంటి దేశభక్తి నినాదాలతో కంచికచర్ల పట్టణం హోరెత్తింది. అనంతరం బంక్ సెంటర్‌లో నిర్వహించిన మానవహారంలో ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య పాల్గొని జాతీయ సమైక్యత, దేశభక్తి, స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకున్నారు. ప్రతి ఇంటిపై జాతీయ జెండా ఎగురవేయాలనే స్ఫూర్తిని ప్రజల్లో మరింతగా పెంపొందించేందుకు హర్ ఘర్ తిరంగా కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు నాయకులు పేర్కొన్నారు.

# దమ్ముంటే అసెంబ్లీకి రండి చర్చించుకుందాం

**●వైసీపీ ఎమ్మెల్యేలకు సవాలు విసిరిన చీఫ్ విప్ జీవి..**

**●గ్రూప్ -1 అక్రమాలకు పాల్పడ్డ జగన్**

**●మెగా డీఎస్సీపై జగన్ చౌకబారు విమర్శలు మాని ప్రజలకు క్షమాపణ చెప్పాలి**



వినుకొండ (చైతన్యరథం): మెగా డీఎస్సీ పై, కూటమి ప్రభుత్వ చేపడుతున్న ప్రజా సంక్షేమం, అభివృద్ధిపై వైసీపీ అసత్య ప్రచారాలు మానుకొని దమ్ముంటే అసెంబ్లీకి వచ్చి చర్చించాలని ప్రభుత్వ చీఫ్ విప్, సీనియర్ శాసనసభ్యులు జీవీ ఆంజనేయులు సవాల్ చేశారు. శుక్రవారం నూజెండ్లలో జరిగిన ప్రజాదర్బార్ అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడారు. ఐదేళ్ల వైసీపీ పాలనలో జగన్మోహన్ రెడ్డి జాబ్ క్యాలెండర్ అంటూ ఒక ఉద్యోగం కూడా ఇవ్వకుండా ఉన్న ఉద్యోగాలు పీకేసి నిరుద్యోగ వైవతను దగా చేశాడని విమర్శించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్దానం ప్రకారం సీఎం చంద్రబాబునాయుడు, విద్యా శాఖ మంత్రి లోకేష్ బాబు నేతృత్వంలో మెగా డీఎస్సీ నిర్వహించి 16 వేలకు పైగా ఉపాధ్యాయ పోస్టులు భర్తీ చేసి నిరుద్యోగులకు ఉద్యోగ ఉపాధి కల్పించడం జరిగిందన్నారు. ఓర్వలేని వైసిపి మెగా డీఎస్సీపై నిరాధారమైన ఆరోపణలు చేస్తూ విషం చిమ్మటం దుర్మార్గమన్నారు. నాడు గ్రూపు-1 నియామకల్లో జగన్మోహన్‌రెడ్డి భారీ అవినీతి అక్రమాలు, అవకతవకలకు పాల్పడ్డారని అన్నారు. అబద్ధాలు, అసత్యాలు, కుట్రలు, కుయుక్తులకు ఏదైనా ఒక అవార్డు ఉంటే వైసిపి నేతలకు ఇవ్వాలని ఆయన ఎద్దేవా చేశారు. ఎంతో పారదర్శకంగా జరిగిన మెగా డీఎస్సీపై చర్చించేందుకు దమ్ముంటే వైసీపీ ఎమ్మెల్యేలు అసెంబ్లీకి రావాలని చీఫ్ విప్ జీవి సవాల్ విసిరారు.

# చిల్లకల్లులో ఘనంగా హర్ ఘర్ తిరంగా ర్యాలీ

**●హర్ ఘర్ తిరంగా ర్యాలీలో పాల్గొన్న ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్,**



జగ్గయ్యపేట (చైతన్యరథం): జగ్గయ్యపేట మండలం, చిల్లకల్లు గ్రామంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల నేపథ్యంలో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన హర్ ఘర్ తిరంగా భారీ ర్యాలీ దేశభక్తి నినాదాలతో ఘనంగా జరిగింది. సీపీ ఆదేశాల మేరకు విజయవాడ రూరల్ డీసీపీ లక్ష్మీనారాయణ, నందిగామ ఏసీపీ సిహెచ్ శ్రీనివాస్, జగ్గయ్యపేట సీఐ, వెంకటేశ్వర్లు సౌజన్యంతో చిల్లకల్లు పోలీస్‌స్టేషన్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. చిల్లకల్లు గ్రామంలోని మక్కపేట వెళ్లే రహదారిపై ఉన్న ఎస్సీ కాలనీ నుంచి పోలీస్‌స్టేషన్ వరకు సాగిన ఈ భారీ ర్యాలీలో శాసనసభ్యులు, తెలుగుదేశంపార్టీ పొలిట్‌బ్యూరో సభ్యులు శ్రీరాం రాజగోపాల్, యువ నాయకులు శ్రీరాం ధనుంజయ (చిన్నబాబు) పాల్గొని విద్యార్థులు, యువత, కూటమి నాయకులు, కార్యకర్తల్లో ఉత్సాహాన్ని నింపారు. జాతీయ జెండాలను చేతబూని విద్యార్థులు, యువత, కూటమి శ్రేణులు పెద్ద సంఖ్యలో ర్యాలీలో పాల్గొన్నారు. ర్యాలీ ఆద్యంతం "వందేమాతరం", "భారత్ మాతాకీ జై", "స్వతంత్ర భారత్ మాతాకీ జై" వంటి దేశభక్తి నినాదాలతో చిల్లకల్లు మారుమోగింది. అనంతరం పోలీస్ స్టేషన్ సెంటర్‌లో నిర్వహించిన మానవహారంలో ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) పాల్గొన్నారు. ఈ సందర్భంగా జాతీయ సమైక్యత, దేశభక్తి, స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకున్నారు.

# భక్తుల సౌకర్యమే మొదటి ప్రాధాన్యత : ఎంపీ కేశినేని



విజయవాడ (చైతన్యరథం): ఇంద్రకీలాద్రిపై ఈనెల 21న ప్రారంభం కానున్న అన్న ప్రసాదం కౌంటర్ లడ్డు పోటు భవనాలను ఎంపీ కేశినేని శివనాథ్ ఆలయ ఈవో చైర్మన్ మరియు అధికారులకు కలిసి పరిశీలించారు ఈ సందర్భంగా పూర్తయిన పనులు భక్తులకు అందిస్తున్న సౌకర్యాలపై అధికారులను ఆరా తీశారు. పరిశీలిన అనంతరం అమ్మవారిని ఎంపీ చిన్ని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఎంపి కేశినేని మాట్లాడుతూ... ఈరోజు అమ్మవారి ఆలయానికి సంబంధించిన అన్నదానం కౌంటర్ మరియు లడ్డు కౌంటర్ ప్రారంభానికి సిద్ధంగా ఉన్నాయని ఈనెల 21వ తేదీన రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి చేతుల మీదుగా ప్రారంభం కాబోతున్నాయని అన్నారు ప్రారంభానికి ముందు అన్ని చోట్లను పూర్తిగా పరిశీలించడం జరిగిందని ప్రారంభానికి అన్నీ కూడా సిద్ధంగా ఉన్నాయని ఎంపీ తెలిపారు. సుమారు 25 కోట్లతో అన్న ప్రసాద కౌంటర్ మరొక 26 కోట్లతో లడ్డు కౌంటర్ నిర్మాణం చేయడం జరిగిందని, సుమారు అరగంటలో పదివేల మందికి అన్న ప్రసాదం అందించే విధంగా కిచెన్‌ను సిద్ధం చేయడం జరిగిందన్నారు. తిరుమలలో ఏ హైజెనిక్ కిచెన్ ఉందో ఆ విధంగా అమ్మవారి ఆలయంలో కూడా అంతే ప్రామాణికాలతో సిద్ధం చేసినట్లు తెలిపారు.

జోన్-4
(ఒంగోలు, నెల్లూరు, రాజంపేట, తిరుపతి, చిత్తూరు)
చైతన్యరథం

# నెల్లూరు రూరల్‌లో ఘనంగా తిరంగా ర్యాలీ

## రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి, టీడీపీ అధికార ప్రతినిధి గిరిధర్ రెడ్డి



నెల్లూరు రూరల్ (చైతన్యరథం): రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, రాష్ట్ర మంత్రి నారా లోకేష్ సూచనల మేరకు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం నెల్లూరు రూరల్ నియోజకవర్గ పరిధిలోని కేవీఆర్ పెట్రోల్ బ్యాంకు నుండి తిరంగా ర్యాలీ నిర్వహించారు. మనందరం ఒక గొప్ప దేశభక్తి కార్యక్రమం "హర్ ఘర్ తిరంగా" లో భాగస్వాములుగా కలుసుకోవడం ఎంతో ఆనందంగా ఉందని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి పేర్కొన్నారు. "హర్ ఘర్ తిరంగా" కార్యక్రమం ప్రధాన ఉద్దేశ్యం ప్రతి ఇంటిలో దేశభక్తి భావాన్ని మరింత బలపరచడం. ప్రతి ఇంటిపై త్రివర్ణ పతాకం ఎగురుతుంటే, ప్రతి కుటుంబంలో దేశం పట్ల గౌరవం మరింత పెరుగుతుందన్నారు. దేశభక్తి అంటే కేవలం జెండా ఎగురవేయడం మాత్రమే కాదు. దేశ చట్టాలను గౌరవించడం, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడం, ప్రజా ఆస్తులను కాపాడడం, తోటి ప్రజలను గౌరవించడం, అవసరమైన వారికి సహాయం చేయడం, దేశ అభివృద్ధికి మన వంతు కృషి చేయడం కూడా నిజమైన దేశభక్తేనని అన్నారు. మనకు స్వాతంత్ర్యాన్ని అందించిన మహనీయుల త్యాగాలను స్మరించుకుంటూ, వారు కలలుగన్న బలమైన, అభివృద్ధి చెందిన, ఐక్యమైన భారతదేశాన్ని నిర్మించేందుకు మనమందరం కృషి చేయాలన్నారు. పై కార్యక్రమంలో క్లస్టర్ ఇంచార్జీలు, కో క్లస్టర్ ఇంచార్జీలు, కార్పొరేటర్లు, టీడీపీ డివిజన్ అధ్యక్షులు, అనుబంధ సంఘ అధ్యక్షులు, తెలుగుదేశం పార్టీ, బీజేపీ, జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



ఒంగోలు జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యాలయంలో లైబ్రరీ డిజిటలైజేషన్‌లో భాగంగా నూతన కంప్యూటర్ల ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న ఒంగోలు పార్లమెంట్ సభ్యుడు మాగుంట శ్రీనివాసులు రెడ్డి, ఒంగోలు శాసనసభ్యుడు దామచర్ల జనార్ధన్, గ్రంథాలయ సంస్థ చైర్మన్ సుచిత్ర వీరయ్య, కోలా భాస్కర్, అయినాబత్తిన రాము, స్థానిక నాయకులు, గ్రంథాలయం సిబ్బంది.



హర్ ఘర్ తిరంగా కార్యక్రమంలో భాగంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వారోత్సవాల సందర్భంగా యర్రగొండపాలెం పట్టణంలో ఘనంగా 500 మీటర్ల జాతీయ జెండా, 1500 మంది విద్యార్థులతో యర్రగొండపాలెం పట్టణం లోని తాసిల్దార్ కార్యాలయం నుండి ఎన్టీఆర్ సర్కిల్ మీదుగా కొలుకుల సెంటర్ వరకు భారీ ర్యాలీ నిర్వహించిన యర్రగొండపాలెం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్ చార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు

### సజావుగా వెలుగొండ నీటి విడుదల కోసం

# మార్కాపురం మసీదుల్లో ప్రత్యేక ప్రార్థనలు!



మార్కాపురం (చైతన్యరథం): పవిత్రమైన శుక్రవారం (జుమా) సందర్భాన్ని పురస్కరించుకుని మార్కాపురం పట్టణంలోని స్థానిక మసీదులలో ప్రత్యేక ప్రార్థనలు ఘనంగా జరిగాయి. స్థానిక మార్కాపురం శాసనసభ్యుడు నారాయణరెడ్డి ఆదేశాల మేరకు, ఈ ప్రాంత ప్రజల దశాబ్దాల కల వెలుగొండ (నల్గొండ) ప్రాజెక్టు నీటిని త్వరలోనే విడుదల కాబోతున్న శుభ తరుణంలో, ఆ నీటి విడుదల కు ఎలాంటి ఆటంకాలు ఎదురవకుండా సజావుగా సాగాలని ముస్లిం సోదరులు ఆకాంక్షించారు. కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో రూపుదిద్దుకుంటున్న ఈ బృహత్తర ప్రాజెక్ట్ ద్వారా మార్కాపురం పరిసర ప్రాంతాల దాహార్తి తీరడమే కాకుండా, వ్యవసాయానికి నీరు అంది ప్రజలంతా సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో జీవించాలని ఆకాంక్షిస్తూ ఈ ప్రత్యేక దువా (ప్రార్థనలు) చేశారు.నియోజకవర్గ అభివృద్ధికి ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలకు దైవ ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో ముస్లిం మత పెద్దలు, ప్రజాప్రతినిధులు, పెద్ద సంఖ్యలో ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

# హర్ ఘర్ తిరంగా ర్యాలీలో ఎమ్మెల్యే ముత్తుముల

గిద్దలూరు (చైతన్యరథం): పట్టణంలోని గాంధీ బొమ్మ సెంటర్ నుండి పొట్టి శ్రీరాములు విగ్రహం వరకు నిర్వహించిన హర్ ఘర్ తిరంగా ర్యాలీలో ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి పాల్గొన్నారు. ముందుగా మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాల వేసి ర్యాలీ వేలాది మంది పాఠశాల విద్యార్థినీ విద్యార్థులతో పాటు గిద్దలూరు నియోజకవర్గం, పట్టణానికి చెందిన నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ముందుగా విద్యార్థినులు జాతీయ జెండాతో చేసిన నృత్యంఅందరినీ ఆకట్టుకుంది. అనంతరం జాతీయ జెండాలను చేతబూని దేశభక్తి నినాదాలతో ర్యాలీ ఉత్సాహంగా సాగింది. ఎమ్మెల్యే మాట్లాడుతూ దేశభక్తి , జాతీయ సమైక్యతను చాటుతూ యువత ముందుకు సాగాలని ఈ దేశ భవిష్యత్తు మీ చేతిలో ఉందని లక్ష్యం కలిగి దానిపై శ్రద్ధగా చదివి ఉన్నత శిఖరాలు అందుకోవాలని పిలుపునిచ్చారు.




# శ్రీకాళహస్తిలో ఘనంగా తిరంగా ర్యాలీ



శ్రీకాళహస్తి (చైతన్యరథం): మనదేశం 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు జరగుతున్న తరుణంలో శ్రీకాళహస్తి నియోజకవర్గ ప్రజలకు ఎమ్మెల్యే బొజ్జల సుధీర్‌రెడ్డి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. అమరవీరుల త్యాగాలను స్మరించుకుంటూ, దేశ సమగ్రతను, ఐక్యతను కాపాడుకుంటామని ప్రతిజ్ఞ చేయాల్సిన సమయమన్నారు. ఈ ప్రత్యేక సందర్భంగా మన శ్రీకాళహస్తి నియోజకవర్గంలో 'హర్ ఘర్ తిరంగా' మహా బైక్ ర్యాలీ ఘనంగా నిర్వహించామన్నారు. కూటమి నాయకులు, కార్యకర్తలు, ఉత్సాహవంతులైన యువతతో కలిసి ఈ బైక్ ర్యాలీలో పాల్గొన్నా స్థానిక ఏపీ సీడ్స్ నుంచి ఈ భారీ ర్యాలీ చారిత్రాత్మక నాలుగు మాడ వీధుల గుండా ఉత్సాహంగా సాగింది. వేలాది బైకులు, రెపరెపలాడే త్రివర్ణ పతాకాలతో పురవీధులన్నీ మువ్వన్నెల శోభను సంతరించుకున్నాయి. మన నియోజకవర్గ ప్రజల్లో కనిపించిన ఈ దేశభక్తి నాకు ఎంతో సంతోషాన్ని ఇచ్చింది.




# సమస్యల పరిష్కారానికి తక్షణ చర్యలు : కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి

కోవూరు(చైతన్యరథం): నియోజకవర్గ ప్రజల సమస్యలను ప్రాధాన్యతతో పరిష్కరించేందుకు కృషి చేస్తున్నామని కోవూరు శాసనసభ్యురాలు వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి తెలిపారు. శుక్రవారం నెల్లూరులోని వీపీఆర్ కార్యాలయంలో ప్రజాదర్బార్ నిర్వహించి, నియోజకవర్గంలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజల సమస్యలను స్వయంగా తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ప్రజలు తమ సమస్యలను ఎమ్మెల్యేకి వివరించి వినతిపత్రాలను సమర్పించారు. ప్రతి వినతిని ఓపికగా విన్న ఎమ్మెల్యే, సమస్యల పరిష్కారానికి సంబంధిత శాఖల అధికారులతో ఫోన్‌లో మాట్లాడి అవసరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం కార్యాలయాల చుట్టూ తిరిగే పరిస్థితి లేకుండా అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. ప్రజల సమస్యలను వినడం మాత్రమే కాకుండా, వాటి పరిష్కారం కోసం అధికార యంత్రాంగంతో సమన్వయం చేస్తూ ముందుకు సాగుతామని ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి తెలిపారు.



# విద్యార్థి దశ నుంచే దేశ భక్తి పెంపొందించుకోవాలి

## తిరంగా ర్యాలీలో ఎమ్మెల్యే పరిటాల సునీత పిలుపు, తన ఇంటి పై జాతీయ జెండా ఆవిష్కరణ

విద్యార్థి దశ నుంచే దేశభక్తితో పాటు క్రమశిక్షణ పెంపొందించుకోవాలని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత సూచించారు. తిరంగా యాత్రలో భాగంగా ఆమె రాప్తాడులోని కస్తూరిబా, మోడల్ పాఠశాలలకు వెళ్లారు. విద్యార్థులు, ఉపాధ్యాయులు, అధికారులు, ప్రజాప్రతినిధులు ఆమెకు ఘన స్వాగతం పలకగా వారితో కలసి త్రివర్ణ పతాకాలతో ర్యాలీ నిర్వహించారు. వందేమాతరం, భారత్ మాతాకీ జై, జై జవాన్ జై కిసాన్ అన్న నినాదాలతో ర్యాలీ సాగింది. అనంతరం మోడల్ పాఠశాల ఆవరణలో విద్యార్థులు, ఉపాధ్యాయులతో కలిసి సుమారు 200 మొక్కలు నాటారు. అనంతరం పాఠశాలను, విద్యార్థులకు వంట చేయు ప్రదేశాన్ని పరిశీలించారు. ప్రహరీ గోడ అసంపూర్తిగా నిలిచిపోవడం, వంటగది లేకపోవడం, పాఠశాల ఆవరణలో ఫ్లోరింగ్ మరమ్మతులకు



గురికావడం, నూతన ప్లాట్ ఫార్మ్ నిర్మాణం, బాత్ రూముల మరమ్మతుల సమస్యల్ని ఎమ్మెల్యే సునీత దృష్టికి తీసుకొచ్చారు.

జిల్లా కలెక్టర్, ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి వీలైనంత త్వరగా ఈ సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. అనంతరం హర్ ఘర్ తిరంగా కార్యక్రమంలో భాగంగా ప్రధాని మోదీ పిలుపు మేరకు రామగిరి మండలం వెంకటాపురంలోని తన నివాసంపై జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీత మాట్లాడుతూ ప్రధాని మోదీ, సీఎం చంద్రబాబుల పిలుపు మేరకు ప్రతి ఒక్కరూ తమ ఇంటిపై జాతీయ జెండాను ఎగురవేయాలన్నారు. 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్ని అత్యంత ఘనంగా నిర్వహించడంతో పాటు మన దేశ ప్రజల ఐక్యతను చాటే విధంగా కార్యక్రమాలు చేయాలన్నారు. విద్యార్థులు ప్రధానంగా ఇందులో కీలక భాగస్వామ్యులు కావాలన్నారు. భవిష్యత్ తరాలకు మీరు వారధిగా ఉంటూ ఆ మహానీయులు సాధించిన విజయాలను ప్రతి ఒక్కరికీ చాటి చెప్పాలన్నారు.

# పులివెందులలో ఇంటింటికీ టీడీపీ

## పాల్గొన్న మంత్రులు సవిత, బీసీ జనార్దన్ రెడ్డి తదితరులు

కడప (చైతన్యరథం): పులివెందుల పూల మార్కెట్‌లో నిర్వహించిన ఇంటింటికీ తెలుగుదేశం కార్యక్రమంలో బీసీ సంక్షేమ చేనేత జౌళి శాఖల మంత్రి సవిత పాల్గొన్నారు. ఆర్ అండ్ బి శాఖ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి, పులివెందుల టీడీపీ ఇంచార్జ్ బీటెక్ రవి తదితరులు కూడా ఉన్నారు. కూటమి ప్రభుత్వం రెండేళ్ల పాలనలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు, అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. ప్రజలకు అందుతున్న సంక్షేమ పథకాలు, ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలపై అవగాహన కల్పిస్తూ, స్థానికంగా ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వ్యాపారులు, ప్రజలు దృష్టికి తీసుకువచ్చిన సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి త్వరితగతిన పరిష్కరించేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ప్రజలతో నేరుగా మమేకమై వారి సమస్యలను తెలుసుకుంటూ, కూటమి ప్రభుత్వం ప్రజా సంక్షేమం, అభివృద్ధికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, టీడీపీ కార్యకర్తలు, అభిమానులు, వ్యాపారులు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# 79 కిలోమీటర్ల నాన్‌స్టాప్ స్కేటింగ్‌తో చిన్నారి అనంత దక్షిత్ ప్రపంచ రికార్డు

## కదిరి శాసనసభ్యుడు కందికుంట వెంకటప్రసాద్ అభినందనలు



కదిరి (చైతన్యరథం): అన్నమయ్య జిల్లా మదనపల్లె నుంచి కదిరి వరకు 79 కిలోమీటర్ల నాన్‌స్టాప్ స్కేటింగ్ చేస్తూ ప్రపంచ రికార్డు సాధించిన 3 సంవత్సరాల చిన్నారి అనంత దక్షిత్‌కు కదిరి నియోజకవర్గ శాసనసభ్యుడు కందికుంట వెంకటప్రసాద్ ఘన స్వాగతం పలికి అభినందనలు తెలిపారు. అతి చిన్న వయసులోనే అసాధారణ ప్రతిభను కనబరుస్తూ ఇప్పటికే 4 ప్రపంచ రికార్డులు సాధించిన అనంత దక్షిత్‌ను ఎమ్మెల్యే అభినందించారు. 79 కిలోమీటర్ల నాన్‌స్టాప్ స్కేటింగ్ ద్వారా తన ప్రతిభను మరోసారి ప్రపంచానికి చాటిన చిన్నారి దక్షిత్ కృషి, పట్టుదల, ఆత్మవిశ్వాసం ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. చిన్నారి దక్షిత్ భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించి దేశానికి, రాష్ట్రానికి మంచి పేరు తీసుకురావాలని ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ ఆకాంక్షించారు. ఇలాంటి ప్రతిభావంతులైన చిన్నారులను ప్రోత్సహించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని తెలిపారు.

# యాదవులపై దాడి సిగ్గుచేటు

## యాదవ కార్పొరేషన్ చైర్మన్ గొల్ల నరసింహ యాదవ్

తిరుపతి (చైతన్యరథం): పులివెందుల ఎమ్మెల్యే వైయస్ జగన్మోహన్ రెడ్డి కర్నూలు జిల్లా ఆదోనిలో వ్యవహరించిన తీరు యావత్ ప్రజానీకం సిగ్గుతో తలదించుకునే విధంగా ఉందని యాదవ కార్పొరేషన్ చైర్మన్ గొల్ల నరసింహ యాదవ్ ఎద్దేవా చేశారు.

శుక్రవారం తిరుపతి ప్రెస్ క్లబ్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఎస్సీ మహిళను ఏ విధంగా అవమానించారో ప్రజలందరికి తెలుసన్నారు. నేరస్తుడు ఎమ్మెల్యే విరుపాక్షి పరామర్శ పేరుతో ప్రజలందరూ విస్తుపోయే విధంగా ఐదారు గంటలసేపు ర్యాలీ నిర్వహించడం దేనికి సంకేతం అన్నారు. అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్న విరుపాక్షిని పార్టీ నుండి బహిష్కరించాల్సింది పోయి పరామర్శించడం ఏంటని ప్రశ్నించారు. జగన్మోహన్ రెడ్డికి పార్టీని నడిపే అర్హత లేదన్నారు.గత ప్రభుత్వంలో ఆర్థిక వ్యవస్థలన్నిటినీ నాశనం చేసి, హత్య రాజకీయాలు పెంచి పోషించారన్నారు. జగన్ తీరును ఖండిస్తున్నామని, ప్రజలే తగిన బుద్ధి చెబుతారని హెచ్చరించారు. ప్రధాని నరేంద్ర మోడీ సహకారంతో ఏపీ అభివృద్ధిలో దూసుకుపోతున్నదని, కులాల మధ్య చిచ్చుపెట్టి రాజకీయ పబ్బం గడుపుకోవాలనే నీచులకు తొందరలోనే ప్రజలు తగిన బుద్ధి చెబుతారని అన్నారు. తిరుపతిలో పార్టీ నాయకుల ఇళ్లపై దాడులు చేసిన సంఘటనలు ఎన్నడూ లేవన్నారు. టీడీపీ నియోజకవర్గ ఇన్చార్జి జెబి శ్రీనివాస్ ఇంటిపై జరిగిన దాడిని ఖండిస్తున్నామని నరసింహ యాదవ్ ఉన్నారు. టిడిపి ఆవిర్భావం నుంచి ఎన్టీఆర్,చంద్రబాబు నాయుడు వరకు ఎన్నడూ కుల రాజకీయాలు చేయలేదన్నారు. అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు, జిల్లా అభివృద్ధికి ఎంతో కృషి చేస్తున్న తిరుపతి జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్ పైన భూమన కరుణాకర్ రెడ్డి బ్లాక్ మెయిల్ రాజకీయాలు చేస్తున్నారని ఆరోపించారు. బీసీ కులానికి చెందిన వ్యక్తి పై అహంకారంతో కూడిన వ్యాఖ్యలు చేయడం మానుకోవాలన్నారు. తిరుపతిలో దాదాపు 92 వేల దొంగ ఓట్లను తొలగిస్తే కలెక్టర్ పైన విమర్శలు చేస్తూ మాట్లాడిన భాషను యావత్ బీసీ కులాలన్నీ ఖండిస్తున్నాయన్నారు. తిరుపతిలో గతంలో ఏ ఎన్నిక సక్రమంగా జరిగిన దాఖలాలు లేవని ఆరోపించారు. కులాల మధ్య చిచ్చు పెట్టి ఇంకా ఎన్నేళ్లు రాజకీయాలు చేస్తారని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో గంగమ్మ గుడి చైర్మన్ మహేష్ యాదవ్, జిల్లా యాదవ సంఘం అధ్యక్షులు ఈతమాకుల హేమంత్ యాదవ్,తిరుపతి యాదవ సంఘం అధ్యక్షులు కట్టా జయరామ్ యాదవ్, గంగమ్మ గుడి మాజీ చైర్మన్ భరణి యాదవ్, రవిశంకర్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.





# జమ్మలమడుగులో ఘనంగా తిరంగా ర్యాలీ

జమ్మలమడుగు (చైతన్యరథం): మున్సిపాలిటీ పరిధిలోని శ్రీ నారాపురం వెంకటేశ్వర స్వామి గుడి దగ్గర నుంచి మెయిన్ బజార్ మీదుగా పాత బస్టాండ్ వరకు జరిగిన తిరంగా ర్యాలీలో జమ్మలమడుగు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ చదిపిరాళ్ళ ఆదినారాయణ రెడ్డి, కడప జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు, జమ్మలమడుగు టీడీపీ ఇంచార్జ్ చదిపిరాళ్ళ భూపేష్ సుబ్బరామిరెడ్డి పాల్గొన్నారు . ఈ కార్యక్రమంలో చదిపిరాళ్ళ శివ నారాయణరెడ్డి, సీనియర్ నాయకులు జంబాపురం రమణారెడ్డి, మార్కెట్ యార్డ్ చైర్మన్ నాగేశ్వర్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు శ్రీనివాసులు, రాష్ట్ర క్రిస్టియన్ సెల్ ఉపాధ్యక్షులు రమేష్ రెడ్డి, నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.



## నిమ్స్ వైద్యుడికి
# అమెరికాలో అరుదైన గౌరవం
### 'సైంటిస్ట్ ఇన్ రెసిడెన్స్'కు డాక్టర్ తిరుమల్ ఎంపిక

**ఫ్లోరిడా:** అమెరికాలోని యూనివర్సిటీ ఆఫ్ సెంట్రల్ ఫ్లోరిడా (యూసీఎఫ్) 'ఇండియా సెంటర్' ప్రతిష్టాత్మకంగా నిర్వహించే అకడమిక్ కార్యక్రమం 'సైంటిస్ట్ ఇన్ రెసిడెన్స్'కు నిజామ్స్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ (నిమ్స్)లో న్యూరో సర్జరీ అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా పని చేస్తున్న డాక్టర్ తిరుమల్ ఎర్రగుంట ఎంపికయ్యారు. న్యూరో సర్జరీ విభాగంలో ఈ అరుదైన గుర్తింపు పొందిన తొలి భారతీయుడిగా ఆయన ఘనత సాధించారు. అమెరికాలో ఈ నెల 9న మొదలై కొనసాగుతున్న విద్యా సంబంధిత కార్యక్రమంలో డాక్టర్ తిరుమల్ పాల్గొన్నారు. యూసీఎఫ్ కాలేజ్ ఆఫ్ మెడిసిన్లో ఈ నెల 16న జరిగే ముగింపు రోజున ఆయన ప్రత్యేక ఉపన్యాసం ఇవ్వనున్నారు. వర్సిటీ ప్రొఫెసర్లు, వైద్య విద్యార్థులు, ప్రవాస భారతీయులతో సమావేశమై.. ఆధునిక వైద్య విద్య, న్యూరో సర్జరీలో అత్యాధునిక విధానాలు, వైద్య రంగంలో కృత్రిమ మేధ (ఏఐ) వాడకం, భారత్ - అమెరికా సంస్థల మధ్య పరస్పర సహకారం తదితర కీలక అంశాలపై విస్తృతంగా చర్చిస్తున్నారు. ఓర్లాండోలోని ఇండియా సెంటర్ ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించే భారత స్వాతంత్య్ర దినోత్సవ వేడుకకు డాక్టర్ తిరుమల్ ప్రత్యేక అతిథిగా హాజరవుతారు.

# బ్రిటన్ ప్రభుత్వంలో మనోడు
### యూకే ప్రధానికి ప్రత్యేక సలహాదారుగా గౌతమ్ రంగరాజన్ నియామకం



**లండన్:** భారతీయ మూలాలున్న వ్యూహకర్త, మీడియా ఎగ్జిక్యూటివ్ గౌతమ్ రంగరాజన్ బ్రిటన్ ప్రభుత్వంలో అత్యున్నత బాధ్యతలకు ఎంపికయ్యారు. 'స్ట్రక్చర్ అండ్ ప్రాసెసెస్' (రాజ్యాంగ వ్యవస్థలు, వ్యవహారాలు) విభాగంలో ఆయన్ను ప్రత్యేక సలహాదారుగా నియమిస్తూ యూకే ప్రధాని కార్యాలయం ఉత్తర్వులు జారీ చేసింది. బ్రిటన్‌లో అధికారంలోకి వచ్చిన లేబర్ పార్టీ నేత కీర్ స్టార్మర్ పాలన వికేంద్రీకరణ, ప్రభుత్వ విభాగాల పునర్వ్యవస్థీకరణ ప్రక్రియలను వేగవంతం చేశారు. అందులో భాగంగా మాంచెస్టర్‌లో సెంబరు 10 నార్త్‌ను ప్రారంభించి పటిష్టమైన పాలనా సంస్కరణలు చేపడుతున్నారు. ఈ సంస్కరణల రూపకల్పన, అమలులో గౌతమ్ రంగరాజన్ సలహాలు కీలక పాత్ర పోషించనున్నాయి.

**ఎవరీ గౌతమ్ రంగరాజన్?**

గౌతమ్ రంగరాజన్‌కు మీడియా రంగం, వ్యూహాత్మక నిర్వహణలో మూడు దశాబ్దాలకు పైగా అనుభవం ఉంది.

**విద్య, తొలి అడుగులు:** కేంబ్రిడ్జ్ విశ్వవిద్యాలయంలో విద్యాభ్యాసం పూర్తిచేసిన గౌతమ్ 1993లో 'బీబీసీ రేడియో క్లాసికల్ మ్యూజిక్'లో ట్రైనీ ప్రొడ్యూసర్‌గా కెరీర్‌ను ప్రారంభించారు. ఆ తర్వాత బీబీసీ వేల్స్, బీబీసీ రేడియోల్లో విభిన్న హోదాల్లో బాధ్యతలు నిర్వర్తించారు.

**బీబీసీ గ్రూప్ డైరెక్టర్:** 2013లో బీబీసీ 'గ్రూప్ డైరెక్టర్ ఆఫ్ స్ట్రాటజీ అండ్ పెర్ఫార్మెన్స్'గా నియమితులయ్యారు. ఏప్రిల్ 2025 వరకు (సుమారు 10 ఏళ్లకు పైగా) బీబీసీ సంస్థాగత వ్యూహరచనలో కీలక భూమిక పోషించారు.

**ఇతర రంగాలు:** 2025లో బీబీసీని వీడిన తర్వాత ఫ్రీలాన్స్ కన్సల్టెంట్‌గా, గ్లైండ్‌బోర్న్‌లో బోర్డ్ ట్రస్టీగా పని చేస్తున్నారు. అంతే కాకుండా రికార్డింగ్ ప్రొడ్యూసర్‌గానూ సేవలందించారు. 2012లో విడుదలైన A Festival of Psalms సీడీకి ఆయనే రికార్డింగ్ ప్రొడ్యూసర్‌గా వ్యవహరించడం విశేషం.

## న్యూయార్క్‌లో భారత స్వాతంత్య్ర వేడుకలు
# పరేడ్ వేదికలపై అడివి శేష్, పూజా హెగ్డే




**న్యూయార్క్:** టాలీవుడ్ హీరో అడివి శేష్‌కు, హీరోయిన్ పూజా హెగ్డేకు అమెరికాలో అరుదైన గౌరవం దక్కింది. న్యూయార్క్ జరిగే 80వ భారత స్వాతంత్య్ర దినోత్సవ వేడుకల్లో వారు పాల్గొంటున్నారు. ఎంపైర్ స్టేట్ బిల్డింగ్, టైమ్స్ స్క్వేర్, ఇండియా డే పరేడ్ లాంటి మూడు ఐకానిక్ వేదికలపై జరిగే ఈ కార్యక్రమాలకు ఒక తెలుగు నటుడు ప్రాతినిధ్యం వహించడం విశేషంగా చెప్పవచ్చు. ఈ వేడుకల్లో భాగంగా ప్రతిష్టాత్మక ఎంపైర్ స్టేట్ బిల్డింగ్‌ను భారత త్రివర్ణ పతాక రంగులతో హైలెట్ అయ్యే కార్యక్రమంలో శేష్ పాల్గొన్నారు. ఈ ట్రై కలర్ ఇల్యూమినేషన్ కోసం ఏర్పాటు చేసిన సెరిమోనియల్ లివర్‌ను ఆపరేట్ చేసే అవకాశం ఆయనకు దక్కింది. న్యూయార్క్ నగర నడిబొడ్డున ఎంతో గ్రాండ్‌గా జరిగే ఈ ఈవెంట్ అక్కడి ప్రవాస భారతీయులకు చాలా స్పెషల్. స్వాతంత్య్ర దినోత్సవం రోజున ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ అసోసియేషన్స్ టైమ్స్ స్క్వేర్ దగ్గర నిర్వహించే జెండా పండుగకు శేష్ చీఫ్ గెస్ట్‌గా హాజరవుతారు. 16వ తేదీన న్యూయార్క్‌లోని మాడిసన్ అవెన్యూలో జరిగే 44వ ఇండియా డే పరేడ్‌లో కూడా శేష్ ముఖ్య అతిథిగా పాల్గొంటారు. వేడుకల్లో ఆయనతో పాటు హీరోయిన్ పూజా హెగ్డే కూడా పాల్గొంటారు.

## విమాన ప్రమాద మృతులు
# భారతీయ యువకులుగా గుర్తింపు

**లండన్:** తూర్పు ఇంగ్లండ్‌లోని ఎస్సెక్స్ ప్రాంత ఒంగర్ పట్టణం వద్ద జూన్ 30న జరిగిన టు సీటర్ సెస్నా విమాన ప్రమాదంలో మృతులను భారతీయ యువకులుగా గుర్తించినట్టు పోలీసులు గురువారం వెల్లడించారు. ఈ విమానాన్ని పైలట్ దయాన్ పటేల్ (26) నడపగా వంశీ మండల (24) అనే విద్యార్థి ప్రయాణించాడు. వంశీ యూనివర్సిటీ చదువు పూర్తి చేసుకున్న సందర్భాన్ని వేడుకగా జరుపుకునేందుకు చిన్నపాటి విమాన యాత్రగా వీరు నార్త్ వీల్డ్ ఎయిర్ ఫీల్డు నుంచి బయల్దేరిన కొద్ది సేపటికే ఈ ప్రమాదం జరిగిందని ఎస్సెక్స్ పోలీస్ డిటెక్టివ్ చీఫ్ సూపరింటెండెంట్ మోర్గాన్ క్రోనిన్ తెలిపారు. తీవ్ర గాయాలతో యువకులు ఇద్దరూ అక్కడికక్కడే మరణించినట్టు ఆయన వెల్లడించారు. కాగా ఈ కేసు విచారణకు బాధిత కుటుంబాలు వర్చువల్ పద్ధతిలో హాజరయ్యాయి.







## భారత పర్యాటకులకు అబుదాబి
# ఉచిత యూఏఈ వీసా పథకం

**అబుదాబి:** భారత పర్యాటకులను ఆకర్షించేందుకు అబుదాబి ప్రభుత్వం ఒక ఆకర్షణీయమైన పథకాన్ని ప్రకటించింది. పరిమిత కాలానికి అర్హులైన భారత పర్యాటకులకు యూఏఈ ఎంట్రీ వీసా ఖర్చులను తామే భరిస్తామని అబుదాబి సాంస్కృతిక, పర్యాటక శాఖ (డీసీటీ అబుదాబి) వెల్లడించింది. భారత మార్కెట్‌తో సంబంధాలను మరింత బలోపేతం చేసుకోవడంలో భాగంగా ఈ నిర్ణయం తీసుకున్నట్టు తెలిపింది. ఆగస్టు 1న ప్రారంభమైన ఈ ప్రత్యేక కార్యక్రమం అక్టోబరు 31 వరకు మూడు నెలల పాటు అమల్లో ఉంటుంది. ఈ పథకం కింద తొలి దశలో సుమారు 20వేల వీసాలను ఉచితంగా అందించాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. అయితే ఈ ఉచిత వీసా సౌకర్యం పొందాలంటే కొన్ని నిబంధనలు పాటించాల్సి ఉంటుంది. భారత పాస్‌పోర్ట్ కలిగి ఉండి, భారత్ నుంచి ప్రయాణించే పర్యాటకులు ఈ ఆఫర్‌కు అర్హులు. వారు ప్రభుత్వం నిర్దేశించిన ట్రావెల్ భాగస్వాములు లేదా ఆన్‌లైన్ ట్రావెల్ ఏజెన్సీల ద్వారా తమ ప్రయాణాన్ని బుక్ చేసుకోవాలి. ఈ ప్యాకేజీలో కనీసం వరుసగా మూడు రాత్రులు అబుదాబిలోని ఏదైనా హోటల్‌లో బస చేయడం, భారత్ నుంచి రాకపోకల విమాన టిక్కెట్లు ఉండటం తప్పనిసరి. సొంతంగా వీసా కోసం దరఖాస్తు చేసుకునే వారికి ఈ పథకం వర్తించదని అధికారులు స్పష్టం చేశారు.

ఈ ప్రక్రియలో భాగంగా ట్రావెల్ ఏజెన్సీలు డీసీటీ నియమించిన డెస్టినేషన్ మేనేజ్‌మెంట్ కంపెనీ ద్వారా వీసాలను ప్రాసెస్ చేస్తాయి. దీనికి అయ్యే ఖర్చును డీసీటీ నేరుగా చెల్లిస్తుంది. ఒకవేళ ఏజెన్సీలు తమ సొంత భాగస్వాముల ద్వారా వీసా పొందితే... ఒక్కో వీసాకు 285 దిర్హామ్‌లను (సుమారు రూ. 7,389) డీసీటీ అబుదాబి తిరిగి చెల్లిస్తుంది. భారత్ నుంచి పర్యాటకుల సంఖ్యను పెంచడం, విమాన సర్వీసులను మెరుగుపరచడం, అబుదాబిలోని పర్యాటక ప్రదేశాలను ప్రపంచానికి పరిచయం చేయడమే ఈ కార్యక్రమ ముఖ్య ఉద్దేశ్యమని అధికారులు తెలిపారు.

# పంద్రాగస్టు వేళ ..ఎర్రకోట లక్ష్యంగా బాంబు పేలుళ్ళు!

## ఆగంతకుల ఈ మెయిల్ హెచ్చరిక ... అప్రమత్తమయిన భద్రతాదళాలు




దేశ రాజధాని స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు సిద్ధమవుతున్న వేళ, ఢిల్లీలో తీవ్ర కలకలం రేగింది. ఢిల్లీ హైకోర్టుకు వచ్చిన ఒక బెదిరింపు ఈ-మెయిల్ భద్రతా దళాలను, పోలీసులను ఉలిక్కిపడేలా చేసింది. ఎర్రకోట వద్ద ప్రధాని నరేంద్ర మోదీ జాతిని ఉద్దేశించి ప్రసంగించే సమయంలోనే దాడులకు పాల్పడతామని ఆగంతకులు ఆ మెయిల్‌లో హెచ్చరించడం సంచలనంగా మారింది. ఎర్రకోట లక్ష్యంగా బాంబు పేలుళ్లకు పాల్పడతామని మెయిల్‌లో పేర్కొన్నారు. ఉగ్రవాదులు లేదా అసాంఘిక శక్తులు పోలీసు యూనిఫామ్‌లో ఎర్రకోట ప్రాంగణంలోకి ప్రవేశించి ఈ దాడులకు పాల్పడే అవకాశం ఉందని వెల్లడించారు. దేశ ప్రధాని స్వాతంత్ర్య దినోత్సవ సందేశమిచ్చే అత్యంత కీలక సమయంలోనే ఈ పేలుళ్లు జరుపుతామని సవాలు విసిరారు. 1984లో జరిగిన సిక్కు వ్యతిరేక హింసాకాండకు బాధ్యులైన రాజకీయ నేతలపై వెంటనే కఠిన చర్యలు తీసుకోవాలని, లేకపోతే ఈ తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని డిమాండ్ చేశారు. బెదిరింపు ఈ-మెయిల్ రాగానే ఢిల్లీ పోలీసులు, బాంబ్ స్క్వాడ్, ఇంటెలిజెన్స్ వర్గాలు తక్షణమే రంగంలోకి దిగాయి. ఆగస్టు 15 వేడుకలు జరిగే ఎర్రకోట పరిసర ప్రాంతాలలో భద్రతను అత్యున్నత స్థాయికి పెంచారు. ఈ బెదిరింపు మెయిల్ ఎక్కడి నుంచి వచ్చింది, దీని వెనుక ఉన్న ఐపీ అడ్రస్ ఏంటనే కోణంలో సైబర్ క్రైమ్ పోలీసులు విచారణ వేగవంతం చేశారు. పోలీస్ డ్రస్‌లో వస్తారన్న హెచ్చరికల నేపథ్యంలో భద్రతా విధుల్లో ఉన్న ప్రతి ఒక్కరి గుర్తింపు కార్డులను పునఃపరిశీలించడం, తనిఖీలు చేపట్టడం ప్రారంభించారు.



# విదేశాల్లో ఎన్నారైలపై ఏడు రెట్లు పెరిగిన దాడులు

విదేశాల్లో ఉంటున్న భారతీయులపై దాడులు గత ఐదేళ్లల్లో 7 రేట్లు పెరిగాయని విదేశాంగ శాఖ రాజ్యసభలో వెల్లడించింది. 2021లో విదేశాల్లో భారతీయులపై దాడులకు సంబంధించి 15 ఘటనలు వెలుగులోకి రాగా 2025 నాటికి ఈ సంఖ్య 104కు చేరింది. భారతీయులపై హింసాత్మక దాడి ఘటనలు అత్యధికంగా యూఎస్, యూఏఈ, యూకే, కెనడాల్లో వెలుగుచూశాయి. మొత్తం 36 దేశాల గణాంకాలను విదేశాంగ శాఖ రాజ్యసభ ముందుంచింది. అమెరికాలో గత ఐదేళ్లల్లో భారతీయులకు సంబంధించి 33 కేసులు వెలుగు చూశాయి. యూఏఈలో 32 కేసులు, యూకేలో 31, కెనడాలో 30 కేసులు వెలుగు చూశాయి. ఇక ఐర్లాండ్‌లో గత ఐదేళ్లల్లో భారతీయులపై 24 హింసాత్మక దాడులు జరగ్గా, రష్యాలో 23, జర్మనీలో 19 ఉదంతాలు బయటపడ్డాయి. 2021-25 మధ్య కాలంలో మొత్తం 302 దాడి కేసులు వెలుగు చూడగా 2025లో అత్యధికంగా 104 హింసాత్మక ఘటనలు జరిగాయి. భారతీయులపై హింసాత్మక దాడుల పెరుగుదలలో ఏటా హెచ్చుతగ్గులు ఉన్నాయని గణాంకాల్లో తేలింది. యూఎస్ఏలో 2021లో ఒక్క ఘటన బయటపడగా, 2022లో ఆరు, 2023లో ఒకటి, 2024లో 11, 2025లో 14 దాడి ఘటనలు జరిగాయి. ఇక యూకేలో 2021లో ఒక దాడి ఘటన వెలుగు చూసింది. 2022లో నాలుగు ఉదంతాలు, 2023లో పదకొండు, 2024లో పది, 2025లో ఐదు వెలుగు చూశాయి. ఇక కెనడాలో 2021లో భారతీయులపై దాడులకు సంబంధించి మూడు కేసులు వెలుగు చూడగా2022, 2023 సంవత్సరాల్లో ఆరు కేసుల చొప్పున నమోదయ్యాయి. 2024లో ఏడు, 2025లో 8 దాడి ఘటనలు వెలుగు చూశాయి. మాలీలో 2021-24 మధ్య కాలంలో ఒక్క కేసు కూడా లేకపోగా 2025 ఏకంగా 11 కేసులు వెలుగు చూశాయి. విదేశాల్లో భారతీయుల భద్రతే తమకు అత్యంత ముఖ్యమని విదేశాంగ శాఖ సహాయ మంత్రి కీర్తి వర్ధన్ సింగ్ తెలిపారు. భారతీయ ఎంబసీలు, సిబ్బంది అక్కడి భారతీయుల విషయంలో నిత్యం అప్రమత్తంగా ఉంటున్నారని పేర్కొన్నారు.

# విద్యార్థులకు నిరసన తెలిపే హక్కు ఉంది



## బీసీఐ తీరుపై సీజేఐ జస్టిస్ సూర్యకాంత్ అసహనం

నల్సార్ విశ్వవిద్యాలయ విద్యార్థులపై చర్యలకు బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా సిద్ధమైనందుకు చీఫ్ జస్టిస్ ఆఫ్ ఇండియా సూర్యకాంత్ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. తనకూ, విద్యార్థులకు మధ్య జోక్యం చేసుకునేందుకు వారెవరని ప్రశ్నించారు. 2026 బ్యాచ్ విద్యార్థులను న్యాయవాదులుగా చేర్చుకోవద్దంటూ రాష్ట్ర కౌన్సిల్స్‌ను బీసీఐ ఆదేశించిన విషయం తెలిసిందే. యూనివర్సిటీ స్నాతకోత్సవానికి సీజేఐని ముఖ్యఅతిథిగా ఆహ్వానించడంపై విద్యార్థులు అభ్యంతరం వ్యక్తం చేయడంతో ఈ నిర్ణయం తీసుకుంది. ఘటనపై విచారణ జరపాలని కూడా యూనివర్సిటీని కోరింది. ఈ నిర్ణయంపై తీవ్ర విమర్శలు వ్యక్తమయ్యాయి. చివరకు ఈ అంశం సుప్రీం కోర్టుకు చేరింది. ఈ పరిణామాలపై చీఫ్ జస్టిస్ సూర్యకాంత్ సారథ్యంలోని ధర్మాసనం ఘాటు వ్యాఖ్యలు చేసింది. బీసీఐ జోక్యం ఎంతమాత్రం అవసరం లేదని చీఫ్ జస్టిస్ సూర్యకాంత్ అన్నారు. విద్యార్థులపై ఎలాంటి చర్యలు తీసుకోకూడదని స్పష్టం చేశారు. ఇది విద్యార్థులకు, తనకు మధ్య ఉన్న అంశమని స్పష్టం చేశారు. బీసీఐకి ఈ అంశంలో ఎలాంటి నిమిత్తం లేదని అన్నారు. విద్యార్థులకు నిరసన తెలిపే హక్కు ఉందని కూడా స్పష్టం చేశారు. బీసీఐ అనవసరంగా జోక్యం చేసుకుందని కూడా అసంతృప్తి వ్యక్తం చేశారు. అయితే, ఆ ఆదేశాలను ఉపసంహరించుకున్నామని బీసీఐ తరఫు న్యాయవాది పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో తదుపరి విచారణను కోర్టు మరో రెండు వారాల పాటు వాయిదా వేసింది. స్నాతకోత్సవానికి ముఖ్య అతిథిగా చీఫ్ జస్టిస్‌ను ఆహ్వానించడంపై అభ్యంతరం చెబుతూ యూనివర్సిటీ అధికారులకు సుమారు 450 మంది లేఖ రాయడంతో వివాదం మొదలైంది. పేపర్ లీక్‌పై ఛలో సంసద్ కార్యక్రమంలో విద్యార్థులపై పోలీసుల దౌర్జన్యాన్ని సవాలు చేస్తూ దాఖలు చేసిన పిటిషన్‌లో సుప్రీం కోర్టు తీరును తప్పుబట్టిన విద్యార్థులు ఈ లేఖను రాశారు.

# దేశంలో తొలిసారిగా సమగ్ర కులగణన

దేశవ్యాప్తంగా చేపట్టనున్న 'జనగణన-2027'పై కేంద్ర హోంశాఖ కీలక నోటిఫికేషన్ విడుదల చేసింది. స్వాతంత్ర్యం అనంతరం తొలిసారిగా సమగ్ర కుల గణన చేపట్టేందుకు కేంద్ర ప్రభుత్వం రంగం సిద్ధం చేసింది. జనగణనలో పౌరులను అడిగే 40 ప్రశ్నలతో కూడిన జాబితాను రిజిస్ట్రార్ జనరల్ ఆఫ్ ఇండియా నోటిఫై చేసింది. జనగణన ప్రశ్నావళిలోని 10వ ప్రశ్నగా ఎస్సీ, ఎస్టీ, కులానికి సంబంధించిన వివరాలను నమోదు చేసేందుకు ప్రత్యేక అవకాశం కల్పించారు. దేశంలోనే తొలిసారిగా యాప్‌లు, డిజిటల్ సాధనాల ద్వారా జనాభా లెక్కల సేకరణ చేపట్టనున్నారు. 15 రోజుల పాటు స్వయంగా వివరాలను నమోదు చేసుకునే అవకాశాన్ని కల్పించనున్నారు. రూ.11,718.24 కోట్ల అంచనా వ్యయంతో జనగణన-2027ను రెండు దశల్లో నిర్వహించనున్నారు. తొలి దశలో 2026 ఏప్రిల్ నుంచి సెప్టెంబర్ మధ్య గృహాల నమోదు, వసతులకు సంబంధించిన వివరాల సేకరణ చేపట్టనున్నారు. రెండో దశలో 2027 ఫిబ్రవరిలో జనాభా, విద్య, ఉపాధి, కులానికి సంబంధించిన వివరాల సేకరణ ప్రక్రియను పూర్తి చేయనున్నారు. జనగణనలో పౌరులు అందించే వ్యక్తిగత వివరాలకు చట్టపరమైన రక్షణ కల్పించారు.



# భారత్ సహనాన్ని బలహీనతగా భావించొద్దు

## ప్రత్యర్థి దేశాలకు జాతీయ భద్రతా సలహాదారు అజిత్ దోభాల్ హెచ్చరిక

భారత్ సహనాన్ని బలహీనతగా భావించొద్దని జాతీయ భద్రతా సలహాదారు (ఎన్ఎస్ఏ) అజిత్ దోభాల్ హెచ్చరించారు. ఆపరేషన్ సిందూర్‌పై డిస్కవరీలో త్వరలో ప్రసారం కానున్న డాక్యుమెంటరీ సిరీస్‌లో భాగంగా ఎన్ఎస్ఏ ఈ వ్యాఖ్యలు చేశారు. ఆపరేషన్ సిందూర్‌పై ఎన్ఎస్ఏ ఇంటర్వ్యూ ఇవ్వడం ఇదే తొలిసారి. పహల్గాం దాడి తరువాత భారత్ ఆపరేషన్ సిందూర్ చేపట్టిన సమయంలో పరిస్థితులపై అజిత్ దోభాల్ ఈ డాక్యూసిరీస్‌లో పలు కీలక వివరాలను వెల్లడించారు. ఆపరేషన్ సిందూర్ లక్ష్యాలు ఏమిటో ముందస్తుగానే నిర్ణయించుకున్నామని అజిత్ దోభాల్ తెలిపారు. పహల్గాం దాడి వెనకున్న ఉగ్రవాద క్యాంపులను ధ్వంసం చేయడమే తమ టార్గెట్ అని పేర్కొన్నారు. ఉగ్రవాద చర్యలపై భారత్ దీటుగా స్పందిస్తుందనే స్పష్టమైన సందేశాన్ని ఆపరేషన్ సిందూర్‌తో పంపామని చెప్పారు. 'ప్రపంచానికి స్పష్టమైన సందేశాన్ని ఇచ్చాము. భారత దేశ సహనాన్ని బలహీనతగా భావించి పొరపాటు చేయొద్దు. భారత్ ఎంతటి రిస్కైనా తీసుకోగలదు. పర్యావసానాలను లెక్క చేయకుండా దాడులు చేయగలదు' అని ఆయన అన్నారు. దోభాల్‌తో పాటు ఈ ఆపరేషన్ వెనకున్న పలువురు అధికారులు తమ అనుభవాలను ఈ డాక్యుమెంటరీలో వెల్లడించారు. శనివారం రాత్రి 9 గంటలకు డిస్కవరీలో, డిస్కవరీం ఓటీటీ ప్లాట్‌ఫామ్‌లో ఈ డాక్యుమెంటరీ ప్రసార కశ్మీర్‌లోని పహల్గాంలో జరిగిన దాడులకు ప్రతీకారంగా భారత్ గతేడాది మే7న ఆపరేషన్ సిందూర్‌ను లాంచ్ చేసిన విషయం తెలిసిందే. ఈ దాడుల్లో పలు ఉగ్రవాద స్థావరాలు ధ్వంసమయ్యాయి. ఆ తరువాత 88 గంటల పాటు ఇరు దేశాలు పరస్పర దాడులు చేసుకున్నాయి. మే 10న పాక్ ప్రతిపాదించిన కాల్పుల విరమణకు భారత్ అంగీకరించింది.



## భారత్‌పై మళ్లీ షెహబాజ్ పిచ్చికూతలు

- స్వాతంత్ర్య దినోత్సవ ప్రసంగంలో బెదిరింపులు
- సంక్షోభాల నుంచి దృష్టి మళ్లించే యత్నమని విశ్లేషణ

పాకిస్థాన్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ మరోసారి సింధూ జలాల ఒప్పందంపై భారత్‌ను బెదిరించారు. స్వాతంత్ర్య దినోత్సవానికి ఒకరోజు ముందు ఇస్లామాబాద్‌లో 'యాద్గార్-ఎ-ఫతే' (విజయ స్మారకం) ప్రారంభోత్సవంలో మాట్లాడుతూ, "పాకిస్థాన్ నీటి వాటాలో ప్రతి బొట్టు మా రెడ్‌లైన్" అని ప్రకటించారు. భారత్ సరైన మార్గంలోకి రాకపోతే ప్రత్యక్షంగా బదులిస్తామని హెచ్చరించారు. 2025 మే నెలలో జరిగిన ఘర్షణలను 'మర్కా-ఎ-హక్' (సత్యపోరాటం)గా అభివర్ణిస్తూ, అప్పటి కంటే గట్టిగా స్పందిస్తామని ప్రగల్భాలు పలికారు. అయితే, ఖైబర్ పఖ్తుంఖ్వాలో ఉగ్రవాద హింస పెరగడం, బలూచిస్తాన్, పాక్ ఆక్రమిత కశ్మీర్‌లో మానవ హక్కుల ఉల్లంఘనలు, మాజీ ప్రధాని ఇమ్రాన్ ఖాన్ ఇంకా జైలులోనే ఉండటం వంటి దేశీయ సంక్షోభాలు పాకిస్థాన్‌ను చుట్టుముట్టిన తరుణంలో, వాటి నుంచి ప్రజల దృష్టి మళ్లించేందుకే షెహబాజ్ మళ్లీ భారత్‌ను లక్ష్యంగా చేసుకున్నారని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. పహల్గాం ఉగ్రదాడి అనంతరం భారత్ ఏకపక్షంగా, చట్టవిరుద్ధంగా ఒప్పందాన్ని నిలిపివేసిందని షెహబాజ్ ఆరోపించగా, ఉగ్రవాదానికి పాకిస్థాన్ మద్దతు ఇవ్వడం మానేసేవరకూ ఒప్పందం అలాగే కొనసాగుతుందని ఐక్యరాజ్యసమితిలో భారత



## పుతిన్ అడుగులతో జపాన్‌లో మంటలు

- కురిల్ దీవుల్లో రష్యా అధ్యక్షుడి తొలిసారి పర్యటన
- తీవ్రంగా నిరసించిన జపాన్

రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ గురువారం తన పదవీకాలంలో తొలిసారిగా వివాదాస్పద కురిల్ దీవులను సందర్శించారు, జపాన్ నుంచి తీవ్ర నిరసన వ్యక్తమైంది. దీవుల్లో అతిపెద్దదైన ఇటురుప్ (జపాన్ దీన్ని 'ఎటోరోఫు' అని పిలుస్తుంది)లో చేపల ప్రాసెసింగ్ యూనిట్, ఆసుపత్రి, పాఠశాలను సందర్శించిన పుతిన్, స్థానికులతోనూ, సఖాలిన్ ప్రాంత గవర్నర్ వాలెరీ లిమరెంకోతోనూ సమావేశమయ్యారు. రెండో ప్రపంచ యుద్ధం చివరి రోజుల్లో సోవియట్ యూనియన్ ఈ దీవులను జపాన్ నుంచి స్వాధీనం చేసుకోగా, అప్పటి నుంచి ఈ వివాదం రెండు దేశాల మధ్య శాంతి ఒప్పందం కుదరకుండా అడ్డుపడుతోంది. "ఉత్తర భూభాగాలు చారిత్రకంగా, అంతర్జాతీయ చట్టపరంగా జపాన్‌వే" అని జపాన్ విదేశాంగ మంత్రి తొషిమిత్సు మొటెగి ప్రకటిస్తూ, రష్యా రాయబారిని పిలిపించి తీవ్ర నిరసన తెలిపారు. ఈ పర్యటనను ప్రధాని సనయె తకైచి "పూర్తిగా ఆమోదయోగ్యం కాదు" అని అభివర్ణించారు. పసిఫిక్ ఫ్లీట్ విన్యాసాల్లో పాల్గొనేందుకు సఖాలిన్ దీవిని సందర్శించిన అనంతరమే పుతిన్ కురిల్ దీవులకు వెళ్లడం గమనార్హం. దీవుల్లో రష్యా సైనిక ఉనికిని ఇటీవలి సంవత్సరాల్లో పెంచడం, జపాన్-రష్యా సంబంధాలు మరింత దిగజారడానికి కారణమవుతోంది.

# ఫోబే గేట్స్ అక్రమార్జన!

### నేరం రుజువైతే 20 ఏళ్ల జైలు




మైక్రోసాఫ్ట్ వ్యవస్థాపకుడు బిల్ గేట్స్ కుమార్తె ఫోబే గేట్స్ తన స్టార్టప్ కంపెనీ ఫియా మార్కెటింగ్ యాప్‌తో అక్రమార్జనకు పాల్పడినట్టు ఆరోపణలున్నాయి. దీనిపై బ్లూమ్‌బర్గ్ ఓ కథనాన్ని రాసింది. కుకీ స్టఫింగ్ స్కీమ్‌తో .. తన యాప్‌లో యూజర్స్‌ను తప్పుదోవ పట్టించి, తర్వాత అమ్మకాలపై అక్రమ రీతిలో కమీషన్లు తీసుకున్నట్టు ఫోబే గేట్స్‌పై ఆరోపణలు వచ్చాయి. స్టాన్‌ఫర్డ్ గ్రాడ్యుయేట్ సోఫియా కియన్నాతో కలిసి ఫోబే గేట్స్.. ఫియా అనే మార్కెటింగ్ యాప్‌ను రిలీజ్ చేశారు. డిజిటల్ షాపింగ్‌కు సంబంధించిన చీప్ ప్రోడక్ట్స్, డిస్కౌంట్ కోడ్స్ ఆ యాప్ ద్వారా గుర్తించవచ్చు. ఆన్‌లైన్‌లో కొనుగోలు చేసే యూజర్ బ్రౌజర్లకు ట్రాకింగ్ కుకీలను ఆటోమెటిక్‌గా పంపుతున్నారని, షాపింగ్ చేసేవారు తమ కూపన్లు, లింకులను వాడకున్నా.. ఫియా కంపెనీ మాత్రం సేల్స్‌పై కమీషన్లు రాబట్టినట్టు బ్లూమ్‌బర్గ్ తన రిపోర్టులో తెలిపింది. ఫెడరల్ చట్టాల ప్రకారం కుకీ స్టఫింగ్ నేరం అవుతుంది. ఒకవేళ ఆ కేసులో దోషిగా తేలితే, బిల్ గేట్స్ కుమార్తెకు సుమారు 20 ఏళ్ల జైలుశిక్ష పడే అవకాశాలు ఉన్నాయి. సుమారు ఏడు నెలలపాటు ఫోబే గేట్స్, కియాన్ని తోడుగా కమిషన్ల కోసం కంపెనీలను మోసం చేసినట్టు బ్లూమ్‌బర్గ్ తన రిపోర్టులో చెప్పింది. కుకీ డ్రాపింగ్‌వల్ల ఆదాయం బాగా వస్తున్నట్టు కూడా గతంలో ఈ ఇద్దరూ కంపెనీ సమావేశాల్లో పేర్కొన్నారు.

# 'నీడ నెట్‌వర్క్'లో భారత్!

### చైనా సుంకాల ఎగవేతకు సహకరిస్తున్నట్టు అమెరికా ఆరోపణలు... గుర్తింపునకు ఏఐ టూల్ సిద్ధం

తమ సుంకాలను తప్పించుకోవడానికి చైనాకు భారత్ సహా 40కి పైగా దేశాలు సహకరిస్తున్నాయని అమెరికా తీవ్ర ఆరోపణలు చేసింది. 'ది గ్రేట్ ట్రాన్‌షిప్‌మెంట్ స్కామ్' పేరిట గురువారం విడుదలైన నివేదికను అధ్యక్షుడు ట్రంప్ వాణిజ్య సలహాదారు పీటర్ నవారో వెల్లడించారు. మెక్సికో, కెనడా, యూరోపియన్ యూనియన్, జపాన్, దక్షిణ కొరియాతోపాటు భారత్‌ను 'టైర్-1: డైవర్సిఫైడ్ స్కేల్ లీడర్స్' విభాగంలో చేర్చారు - అంటే, ఈ దేశాల్లో భారీ స్థాయిలో చైనా అనుసంధాన వాణిజ్యం సాగుతున్నా, చట్టబద్ధమైన వాణిజ్యం పక్కనే ట్రాన్‌షిప్‌మెంట్ ముప్పు కూడా పొంచి ఉందని నివేదిక పేర్కొంది.



భారత్‌లోని పుణె-గుజరాత్-చెన్నై పారిశ్రామిక బెల్ట్ పంపులు, కంప్రెసర్లను స్వీకరిస్తూ, సిన్సినాటి, డేటన్, కొలంబస్ నగరాల్లోని పారిశ్రామిక సరఫరా వ్యవస్థలను ప్రభావితం చేస్తోందని నవారో ఆరోపించారు. 2025లో మెక్సికో, భారత్, వియత్నాం మీదుగా దాదాపు 67 బిలియన్ డాలర్ల విలువైన చైనా వస్తువులు అమెరికాకు తరలివెళ్లాయని, దీనివల్ల అమెరికాకు 28 బిలియన్ డాలర్ల సుంకాల నష్టం వాటిల్లిందని అంచనా. రీలేబులింగ్, రీప్యాకేజింగ్ ద్వారా వస్తువుల మూలాన్ని దాచిపెట్టే ఇలాంటి పద్ధతులను గుర్తించేందుకు 'డిటెక్టివ్ బోర్డర్' పేరిట ఏఐ టూల్‌ను అమెరికా సిద్ధం చేస్తోంది. అయితే, భారత్ ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగా చైనాకు సహకరిస్తోందని నివేదిక పేర్కొనలేదని, ఇది చట్టబద్ధమైన వాణిజ్య ప్రవాహాల్లో దాగివున్న ముప్పు మాత్రమేనని కూడా స్పష్టం చేయడం గమనార్హం.

# బంగారంతో బుజ్జగింపు

### ఇరాన్‌ను దువ్వుతున్న యూఏఈ.. స్తంభింపజేసిన నిధులు, విమానాల తరలింపు

అమెరికా-ఇరాన్ యుద్ధం ముగింపు సూచనలు కనిపించని తరుణంలో, తమ భూభాగంపై ఇరాన్ దాడులకు గురికాకుండా ఉండేందుకు యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ (యూఏఈ) ఆ దేశాన్ని బుజ్జగించే ప్రయత్నాలు ముమ్మరం చేసింది. అంతర్జాతీయ మీడియా కథనాల ప్రకారం, ఆగస్టు 11, 12 తేదీల్లో అబుధాబి నుంచి టెహ్రాన్‌కు నడిచిన విమానాల ద్వారా, ప్రపంచవ్యాప్తంగా బ్యాంకుల్లో స్తంభింపజేసిన ఇరాన్ నిధులను తరలించినట్టు తెలుస్తోంది. ఇందులో 283 మిలియన్ డాలర్ల విలువైన రెండు టన్నుల బంగారం కూడా ఉందని సమాచారం. జూన్ 8నే ఒక విమానం ద్వారా మూడు బిలియన్ డాలర్లను ఇరాన్‌కు బదిలీ చేసినట్టు వార్తలొచ్చాయి. అమెరికా, ఇజ్రాయెల్ దాడుల్లో 30 ప్యాసింజర్ విమానాలు ధ్వంసమయ్యాయని ఇరాన్ గతంలో ప్రకటించగా, ఆ లోటును పూడ్చేందుకు 15 సెకండ్ హ్యాండ్ విమానాలను విక్రయించేందుకు, మరో 14 విమానాలను తిరిగి అప్పగించేందుకు యూఏఈ అంగీకరించిందని తెలుస్తోంది. రెండు ఎయిర్‌బస్ విమానాలు ఇరాన్‌కు వెళ్లేముందు రొమేనియాలోని ఒక విమానాశ్రయంలో ఉన్నట్టు ఉపగ్రహ చిత్రాలు వెల్లడించాయి. అమెరికా ఆంక్షలు, యుద్ధ వ్యయంతో తీవ్రంగా చితికిపోతున్న ఇరాన్‌కు ఈ నిధుల విడుదల,





## బ్రిక్స్‌కు పెజిష్కియాన్

### సెప్టెంబర్‌లో ఢిల్లీలో పర్యటన

ఇరాన్ అధ్యక్షుడు మసూద్ పెజిష్కియాన్ సెప్టెంబర్ 12-13 తేదీల్లో ఢిల్లీలో జరగనున్న 18వ బ్రిక్స్ సదస్సుకు హాజరుకానున్నారు. భారత్ 2026కు బ్రిక్స్ అధ్యక్ష బాధ్యతలు చేపట్టిన నేపథ్యంలో, "బిల్డింగ్ ఫర్ రెసిలియెన్స్, ఇన్నోవేషన్, కోఆపరేషన్ అండ్ సస్టెయినబిలిటీ" థీమ్‌తో సదస్సు జరగనుంది. జూన్ 30న ప్రధాని మోదీ, పెజిష్కియాన్‌తో ఫోన్‌లో మాట్లాడుతూ సదస్సుకు ఆహ్వానం పలికారు. అక్టోబర్ 2024లో రష్యాలోని కజాన్ బ్రిక్స్ సదస్సులో తొలిసారి భేటీ అయిన వీరిద్దరూ, ఇప్పుడు రెండోసారి బ్రిక్స్ వేదికగా కలవనుండటం విశేషం. పశ్చిమాసియా సంక్షోభంలో మధ్యవర్తిత్వం చేయగల దేశంగా భారత్ స్థానాన్ని ఇరాన్

# ఆరోస్థానంలో.. వచ్చే వీరుడెవ్వడు?

శ్రీలంకతో తొలి టెస్టు కోసం బరిలోకి దిగే టీమ్ ఇండియా ప్లేయింగ్ XIలో ఒక్కటి మినహా అన్ని స్థానాలు దాదాపు ఖరారే. అదొక్కటే ఆసక్తికరంగా మారింది. అదేంటీ? అక్కడ ఎవరి మధ్య పోటీ? ఆ ప్లేస్‌కి ఎవరైతే సెట్ అవుతారనేదే నరాలు తెగే ఉత్కంఠ కలిగిస్తుంది.

ప్రపంచ టెస్టు చాంపియన్ షిప్ (డబ్ల్యుటీసీ 2025-27) నాలుగో సీజన్ ఫైనల్ అవకాశాలు సజీవంగా ఉంచుకోవాలంటే టీమ్ ఇండియాకు టెస్టు సిరీస్ అత్యంత కీలకం. అందుకోసం అన్ని అస్త్రాలతో శుభ్మన్ సేన రంగంలోకి దిగాలి. స్పిన్‌కు సహకరించే పిచ్‌లపై జట్టు కూర్పు కూడా ఎంతో కీలకమే. ప్రస్తుతం టీమిండియా ముందున్న సవాల్ కూడా అదే. రమేశ్ మెండిస్, ప్రభాత్ జయసూర్య, సోనాల్ దినుషతో కూడిన శ్రీలంక స్పిన్ అటాక్‌ను ఎదుర్కోవాలంటే భారత బ్యాటింగ్ కూడా లోతుగానే ఉండాలి.

ఇదీ బ్యాటింగ్ లైనప్

ఓపెనర్లుగా యశస్వి జైస్వాల్, కేఎల్ రాహుల్ బరిలోకి దిగడం ఖాయం. సాయి సుదర్శన్ గాయపడటంతో వార్మప్ మ్యాచ్‌లో సెంచరీ బాదిన దేవదత్ పడిక్కల్ ఎలాగూ మూడోస్థానంలో వచ్చేస్తాడు. సెకండ్ డౌన్ లేదా నాలుగో స్థానం కెప్టెన్ శుభ్మన్ గిల్‌దే. ఐదో స్థానంలో ఆడేందుకు డ్యాషింగ్ బ్యాటర్ రిషబ్ పంత్ ఉండనే ఉన్నాడు. టెస్టుల్లోనూ వీరబాదుడు అతడి స్పెషాలిటీ. ఏడో స్థానంలో ఆల్‌రౌండర్ రవీంద్ర జడేజా ఆడతాడు. ఎనిమిది, తొమ్మిది స్థానాల్లో మానవ్ సుతార్, గుర్నూర్ బ్రార్ కూడా పరుగులు రాబట్టగలమని నిరూపించారు. పదో బ్యాటర్‌గా స్పెషలిస్ట్ స్పిన్నర్ కుల్దీప్ యాదవ్ తుది జట్టులో ఖాయం. ప్రధాన పేసర్ మహ్మద్ సిరాజ్ ఆఖరి బ్యాటర్‌గా వస్తాడు.


సర్ఫ్‌రాజ్ ఖాన్


ధ్రువ్ జురెల్

ఆ ఇద్దరిలోనే పోటీ..

పైన నిశితంగా గమనిస్తే బ్యాటింగ్ ఆర్డర్‌లో ఒక ఆరో స్థానం కనిపించదు. ముఖ్యంగా సాయి సుదర్శన్ స్థానంలో జట్టులోకి వచ్చిన సర్ఫరాజ్ ఖాన్, ధ్రువ్ జురెల్లో తుది జట్టులోకి ఎవరిని తీసుకోవాలన్నదానిపై చర్చ నడుస్తోంది. గత కొన్ని టెస్టు ఇన్నింగ్స్‌లో పెద్దగా ఆకట్టుకొని ధ్రువ్ జురేల్‌వైపే జట్టు యాజమాన్యం మొగ్గు చూపిస్తోందన్నది సమాచారం. అయితే.. అతడి స్థానంలో సర్ఫరాజ్‌ను తీసుకోవాలని పలువురు మాజీలు సూచిస్తున్నారు. ఈ నిర్ణయంతో మిడిలార్డర్ బలోపేతమవుతుందని అంచనా వేస్తున్నారు. సర్ఫరాజ్ చాన్నాళ్ల తర్వాత జట్టులోకి వచ్చాడు. స్పిన్‌ను సమర్థవంతంగా ఎదుర్కోగలడు. స్వీప్ షాట్లతో పరుగులు రాబడతాడని మాజీలు చెబుతున్నారు. గాలె పిచ్ ఎలాగూ స్పిన్నర్లకు స్వర్గధామం. వారి లెంగ్త్‌ను దెబ్బతీయాలంటే సర్ఫరాజ్‌లాంటి బ్యాటర్ అవసరమనేది వారి వాదన.

ఫామ్‌లో లేని ధ్రువ్..

మరోవైపు, ఈ రేసులో ఉన్న ధ్రువ్ జురెల్ బ్యాటింగ్ ఫామ్ కూడా అంత గొప్పగా ఏమీలేదు. వార్మప్ మ్యాచ్‌లోనూ చాలా ఇబ్బంది పడ్డాడు. గత ఏడు ఇన్నింగ్స్‌లో జురెల్ చేసిన పరుగులు 98 మాత్రమే. అదీ 16.33 సగటుతో కావడం గమనార్హం. స్పిన్‌ను ఆడటంలోనూ సర్ఫరాజ్‌తో పోలిస్తే జురెల్ కాస్త వెనుకే ఉంటాడు. టీమ్ ఇండియా మేనేజ్మెంట్ కూడా స్పిన్‌ను సమర్థంగా ఆడగల బ్యాటర్‌కే అవకాశం ఇస్తామని స్పష్టమైన సంకేతాలు పంపింది. అందుకే, సర్ఫరాజ్‌కు అవకాశాలు మెండుగా ఉన్నాయనేది క్రీడా పండితుల అంచనా.

తుది జట్టు (అంచనా): యశస్వి జైస్వాల్, కేఎల్ రాహుల్, దేవదత్ పడిక్కల్, శుభ్మన్ గిల్ (కెప్టెన్), రిషబ్ పంత్, ధ్రువ్ జురెల్/ సర్ఫరాజ్ ఖాన్, రవీంద్ర జడేజా, మానవ్ సుతార్, కుల్దీప్ యాదవ్, గుర్నూర్ బ్రార్, సిరాజ్.


మన్ ప్రీత్ సింగ్


# ఇదే నా లాస్ట్ వరల్డ్ కప్?

## ఆ మైండ్ సెట్‌తోనే బరిలోకి దిగుతున్నా హాకీ మిడ్ ఫీల్డర్ మన్ ప్రీత్ సింగ్ వ్యాఖ్య

ఆగస్టు 15నుంచే హాకీ ప్రపంచ కప్ ప్రారంభం కానుంది. ఇందులో భారత్‌ను చివరిసారిగా 1975లో స్వర్ణం వరించింది. ఆ తర్వాత పతకం రాలేదు. ఈసారి ఎలాగైనా ఆ లోటును భర్తీ చేయాలనే లక్ష్యంతో టీమ్ ఇండియా బరిలోకి దిగుతోంది. తనకు ఇదే చివరి ప్రపంచ కప్ కావచ్చుని సీనియర్ మిడ్ ఫీల్డర్ మన్ ప్రీత్ సింగ్ వ్యాఖ్యానించాడు. అదే దృక్పథంతో బరిలోకి దిగి గెలిచేందుకు ప్రయత్నిస్తానని తెలిపాడు. "ఈ వరల్డ్ కప్ నాకెంతో స్పెషల్. ఇది నాకు నాలుగో ఎడిషన్.. మేం ఒలింపిక్ మెడల్స్ గెలిచాం. కానీ, వరల్డ్ కప్‌లో పతకం అందుకోలేకపోయాం. ఇప్పుడున్న జట్టులో ప్రతి ఒక్కరి కల అదే. నావరకైతే ఇదే చివరి ప్రపంచ కప్ కావొచ్చు. అదే మైండ్‌సెట్‌తో బరిలోకి దిగుతా. ఇప్పటి వరకు మేం సాధించలేకపోయిన దానిని అందుకొనేందుకు ప్రయత్నిస్తాం. అదే సమయంలో భావోద్వేగాలను అదుపులో ఉంచుకోవాలి. మేం పోషించాల్సిన పాత్రపై స్పష్టత ఉంది. క్రమశిక్షణతో ఆడతాం. అప్పుడే గెలిచే అవకాశాలు మనకు మెరుగ్గా ఉంటాయి. జట్టులో ప్రతి ఒక్కరికీ గొప్ప అనుభవం ఉంది. అందరూ అద్భుతమైన టాలెంట్ ఉన్న ప్లేయర్లే. మా సన్నద్ధత కూడా చాలా బాగుంది. ప్రపంచ కప్ ఫైనల్‌కు చేరుకుంటామని బలంగా చెప్పగలను. ప్రతి ట్రైనింగ్ సెషన్‌లోనూ మేం వందశాతం కష్టపడ్డాం. జట్టులోని ప్రతి ఒక్కరూ ఏదో సాధించాలనే లక్ష్యంతోనే ఉన్నారు. ఫిట్నెస్‌పై మా కోచ్ ప్రధానంగా దృష్టి పెట్టారు. ఎందుకంటే.. ఫిట్‌గా ఉంటే అత్యుత్తమ ఆటతీరు ప్రదర్శించేందుకు ఆస్కారం ఎక్కువ. గోల్స్ కొట్టడం మీదనే కాకుండా.. డిఫెన్స్‌పైనా వర్కౌట్ చేశాం. ప్రత్యర్థి పాకిస్థానా? ఇతర జట్టా? అనేది ముఖ్యం కాదు. మా ప్రణాళిక ప్రకారం ఆడతాం. గెలిచి తీరుతాం" అని మన్ ప్రీత్ సింగ్ వెల్లడించాడు. ప్రపంచ కప్ పూల్ 'డి'లో వేల్స్, ఇంగ్లాండ్, పాకిస్థాన్‌తోపాటు భారత్ ఉంది. తొలి మ్యాచ్ ఆగస్టు 15న సాయంత్రం 4.30 గంటలకు వేల్స్‌తో టీమ్ ఇండియా తలపడనుంది. ఆగస్టు 17న ఇంగ్లాండ్ (సాయంత్రం 6.30గంటలు), ఆగస్టు 19న పాకిస్థాన్‌ను (సాయంత్రం 6.30 గంటలు) భారత్ ఢీకొట్టనుంది. నెదర్లాండ్స్ వేదికగా వరల్డ్ కప్ జరుగుతున్న విషయం తెలిసిందే.

## ఆసియా కప్‌నుంచి జెమీమా ఔట్

భారత మహిళల క్రికెట్ జట్టుకు బిగ్ షాక్ తగిలింది. ఆసియా క్రీడలు, ఆసియా కప్‌వంటి మెగా టోర్నీలకు జెమీమా రోడ్రిగ్స్ దూరమైంది. టీమిండియా తొలి వరల్డ్‌కప్ విజయంలో కీలకమైన జెమీమా తొడ కండరాల గాయం కారణంగా ఈ రెండు ఈవెంట్లకు అందుబాటులో ఉండడం లేదని శుక్రవారం బీసీసీఐ వెల్లడించింది. ఈ మిడిలార్డర్ బ్యాటర్ స్థానంలో వరల్డ్‌కప్ ఓపెనర్ ప్రతీకా రావల్‌ను ఏసీసీ ఆసియా కప్ కోసం ఎంపిక చేశారు సెలెక్టర్లు. నిరుడు సొంతగడ్డపై భారత జట్టు వన్డే ప్రపంచకప్ కలను సాకారం చేసిన జెమీమా రోడ్రిగ్స్ అనూహ్యంగా ఆసియా కప్, ఆసియా క్రీడలకు దూరమైంది. ది హండ్రెడ్ లీగ్‌లో గాయపడిన జెమీమా నెల రెండు నెలల్లో కోలుకునే పరిస్థితిలో లేదు.


జెమీమా రోడ్రిగ్స్



రొనాల్డో, జార్జినా

## పక్కా లెక్క వేసుకునే..

దాదాపు పదేళ్లపాటు రిలేషన్ షిప్‌లో ఉన్న స్టార్ ఫుట్‌బాల్ ప్లేయర్ క్రిస్టియానో రొనాల్డో -మోడల్ జార్జినా రోడ్రిగ్స్ ఇటీవల వివాహ బంధంలోకి అడుగు పెట్టిన సంగతి తెలిసిందే. అతికొద్దిమంది అతిథుల మధ్య ఘనంగా పెళ్లి వేడుక జరిగింది. తాజాగా వివాహానికి సంబంధించి పలు ఆసక్తికర విషయాలు బయటకొస్తున్నాయి. మ్యారేజీ సర్టిఫికేట్ వివరాల ప్రకారం ఇరువురి ఆస్తుల విషయంలో స్పష్టమైన విభజన చేసుకున్నట్టు తెలుస్తోంది. పెళ్లి తర్వాత కూడా రొనాల్డో, జార్జినా ఎవరి ఆస్తులు వారి నియంత్రణలోనే ఉండేట్టు ఒప్పందం చేసుకున్నారని నివేదిక పేర్కొంది. భవిష్యత్తులో అనివార్య కారణాలవల్ల విడిపోయినా ఎలాంటి సమస్య రాదనే ఈ నిర్ణయం తీసుకున్నారట. ఈ ఒప్పందం ప్రకారం కాంట్రాక్టు, ప్రకటనలు, బిజినెస్ వెంచర్స్. సీఆర్7 హోటల్ చెయిన్ నుంచి వచ్చే ఆదాయంతో పాటు ఆయా లీగులు ఆడటం ద్వారా అందుకొనే వేతనంపై సర్వహక్కులూ రొనాల్డోకే ఉంటాయి. ఒకవేళ భవిష్యత్తులో విడాకుల కోసం దరఖాస్తు చేసుకుంటే అమల్లోకి వచ్చే నిబంధనలూ వివాహ నమోదు పత్రంలో ఉన్నట్టు పోర్చుగీస్ పత్రిక 'టీవీ గియా' తెలిపింది. విడిపోతే నెలవారీగా రొనాల్డో నుంచి జార్జినాకు రూ.1.10 కోట్లు భరణం ఇవ్వాలనేది అందులోని తొలి క్లాజ్. మాడ్రిడ్‌లోని లగ్జరీ మాన్షన్ 'లా ఫిన్కా' భవనంపైనా జార్జినాకు యాజమాన్య హక్కులు ఉండేలా రెండో క్లాజ్‌ను పొందుపర్చారు. ఆ భవనం ఖరీదు ప్రస్తుతం రూ.53.50 కోట్లుగా ఉందట. రొనాల్డోకు చెందిన మిగతా ఆస్తుల్లో ఎలాంటి వాటా జార్జినాకు రాదని సదరు రిపోర్ట్ పేర్కొంది. అతి తక్కువ మంది సమక్షంలో వివాహం చేసుకున్న రోనాల్డో జార్జినా భారీ ఎత్తున విందు కార్యక్రమం నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు కథనాలు వస్తున్నాయి. వేలాది అభిమానులు, మీడియా ప్రతినిధుల కోసం మాడైరా ప్రాంతంలో రిసెప్షన్ పెట్టాలనేది వారిద్దరి యోచన. అయితే, దీనిపై అధికారికంగా ఇంకా ఎలాంటి ప్రకటన చేయలేదు.

చైతన్య రథం
సినిమా
శనివారం 15 ఆగస్టు 2026 X

## శర్వా.. బ్లడ్‌ఫెస్ట్

శర్వానంద్ హీరోగా, సంపత్ నంది దర్శకత్వంలో తెరకెక్కుతున్న హై-వోల్టేజ్ యాక్షన్ డ్రామా 'భోగి'. ఇప్పటికే ఈ సినిమా ప్రేక్షకుల్లో మంచి బజ్ క్రియేట్ చేసింది. తాజాగా చిత్రానికి సంబంధించిన సాలిడ్ అప్‌డేట్‌ను మేకర్స్ రివీల్ చేశారు. ఈ సినిమాకు సంబంధించిన భారీ, యాక్షన్ ప్యాక్డ్ షెడ్యూల్ విజయవంతంగా పూర్తయినట్లు చిత్ర బృందం ప్రకటించింది. ప్రతి ఫ్రేమ్‌లోనూ శర్వానంద్ పడుతున్న శ్రమ, ఆయన పెర్ఫార్మెన్స్ అద్భుతంగా రాబోతోందని, రోజురోజుకూ ఈ ప్రాజెక్ట్ మరింత గ్రాండ్‌గా, పవర్‌ఫుల్‌గా రూపుదిద్దుకుంటోందని మేకర్స్ ఉత్సాహంగా తెలియజేశారు. 'శర్వా-సంపత్ బ్లడ్ ఫెస్ట్'గా రాబోతున్న చిత్రంలో అనుపమ పరమేశ్వరన్, డింపుల్ హయాతి హీరోయిన్లు.





## అందుకే.. పాస్‌వర్డ్ మార్చేస్తుంటాను

అక్కినేని నాగార్జున సైబర్ నేరాలపై ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన 'సురక్ష కా తిరంగా' అవగాహన సదస్సులో ముఖ్య అతిథిగా మాట్లాడుతూ.. డిజిటల్ మోసాలు ఎంత ప్రమాదకరమో తన వ్యక్తిగత జీవితంలో ఎదురైన భయానక అనుభవంతో వివరించారు. "కొన్నేళ్ల క్రితం సైబర్ కేటుగాడు బ్యాంకు అధికారిలా ఫోన్ చేసి నమ్మించే ప్రయత్నం చేశాడు. విదేశాలకు అక్రమంగా డ్రగ్స్ పార్సిల్ పంపారంటూ ఫ్యామిలీని భయభ్రాంతులకు గురిచేశాడు. ఏకంగా 6 నుంచి 7 గంటలపాటు తనను 'డిజిటల్ అరెస్ట్' రూపంలో మానసిక వేదనకు గురిచేశారని గుర్తు చేసుకున్నారు. ఆ సంఘటన తనను తీవ్రంగా కలచివేసిందని పేర్కొన్నారు. ఈ కారణంగానే తాను ప్రతి పదిహేను రోజులకు ఒకసారి తన మొబైల్ పాస్‌వర్డ్‌ను మార్చేస్తాన్నారు. అంతేకాకుండా భద్రతా కారణాల రీత్యా తన ఫోన్‌లో ఎలాంటి వ్యక్తిగత ఫొటోలను కూడా సేవ్ చేయనని వెల్లడించారు. కార్యక్రమం ముగింపులో విద్యార్థులతో కలిసి సైబర్ భద్రతపై ప్రతిజ్ఞ చేయించి అందరిలోనూ అవగాహన కల్పించారు.

## చిరు రజనీ.. డబుల్ క్లాష్ తప్పదా?



టాలీవుడ్, కోలీవుడ్ సూపర్ స్టార్లు చిరంజీవి, రజినీకాంత్ బాక్సాఫీస్ వద్ద ఎదురెదురుగా తలపడటం ఎప్పుడూ అత్యంత ఆసక్తికరమైన విషయమే. గతంలో 'భోళాశంకర్', 'జైలర్' చిత్రాలతో క్లాష్ అయిన ఇద్దరు లెజెండ్స్.. ఇప్పుడు మళ్లీ రాబోయే దసరా, సంక్రాంతి రేసుల్లో పోటీ పడే అవకాశాలు కనిపిస్తున్నాయి.

ఇప్పటికే అక్టోబర్ 15న 'జైలర్-2' విడుదల కానున్నట్టు అధికారికంగా ప్రకటించగా, మరోవైపు వాయిదాలు పడుతూ వస్తున్న చిరంజీవి 'విశ్వంభర'ను అక్టోబర్ 16న దసరా కానుకగా తీసుకొచ్చేందుకు నిర్మాతలు సన్నాహాలు చేస్తున్నట్టు సమాచారం. మెగాస్టార్ పుట్టినరోజు సందర్భంగా ఆగస్టు 22న దీనిపై క్లారిటీ వచ్చే అవకాశముంది. దసరా క్లాష్ మాత్రమే కాకుండా, 2027 సంక్రాంతి బరిలోనూ వీరిద్దరూ పోటీ పడే సూచనలు కనిపిస్తున్నాయి. కమల్ హాసన్ నిర్మాణంలో రజనీ నటిస్తున్న 'ధర్మన్' చిత్రాన్ని పొంగల్ కానుకగా తేవాలని చూస్తుంటే.. బాబీ కొల్లి దర్శకత్వంలో చిరంజీవి చేయనున్న 'మెగా158' ప్రాజెక్ట్‌ను కూడా సంక్రాంతికే సిద్ధం చేయాలని ప్లాన్ చేస్తున్నారట. అయితే, బడా సినిమాల విడుదల తేదీలు చివరి నిమిషంలో మారడం సహజమే కాబట్టి, ఈ అరుదైన బాక్సాఫీస్ సమరాల్లో ఏవి చివరి వరకూ రేసులో నిలుస్తాయో చెప్పలేం. అప్పటి వరకూ ఇండస్ట్రీనుంచి రకరకాల కథనాలు వినిపిస్తూనే ఉంటాయి.

## అన్‌ఫిల్టర్డ్ ఫన్‌తో.. జోజో

టాలీవుడ్‌లో మరో ఆసక్తికరమైన రా అండ్ రస్టిక్ రూరల్ ఎంటర్‌టైనర్ ప్రేక్షకుల ముందుకు రానుంది. ప్రముఖ దర్శకుడు దేవా కట్టా సమర్పణలో 'జోజో' అనే చిత్రం రాబోతుంది. "మనోభావాల బ్యాచ్ దూరంగా ఉండండి" అనే క్యాప్షన్‌తో విడుదలైన సినిమా కాన్సెప్ట్ వీడియో సోషల్ మీడియాలో విపరీతంగా వైరల్ అవుతోంది. ఎలాంటి నిబంధనలను పట్టించుకోకుండా, కేవలం అన్‌ఫిల్టర్డ్ ఫన్ కోరుకునే యూత్, మాస్ ఆడియెన్స్ కోసం మూవీని తెరకెక్కిస్తున్నట్టు మేకర్స్ తెలిపారు. ఈ చిత్రంలో కృష్ణ కమల్, మాహి శ్రీ ప్రధాన పాత్రల్లో నటిస్తున్నారు. పూర్తి పల్లెటూరి వాతావరణం నేపథ్యంలో సాగే ఈ విభిన్న కథాకథనాలు, వారి మధ్య వచ్చే రొమాంటిక్ సన్నివేశాలు చిత్రానికి ప్రధాన హైలైట్‌గా నిలవనున్నాయి. దేవా కట్టా దగ్గర అసోసియేట్ డైరెక్టర్‌గా, రైటింగ్ పార్ట్‌నర్‌గా పని చేసిన లియో కిరణ్ ఈ సినిమా ద్వారా దర్శకుడిగా పరిచయమవుతున్నారు. 'ప్రస్థానం', 'మయసభ', 'అప్పట్లో ఒకడుండేవాడు', 'నీది నాది ఒకే కథ' వంటి విలక్షణ చిత్రాలను అందించిన విజయ్ కృష్ణ లింగం ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఇక ఈ సినిమాకు గుళ్లపల్లి కుమార్ ఎడిటర్‌గా వ్యవహరిస్తున్నారు. పల్లెటూరి నేపథ్యంలో ఎలాంటి మొహమాటం లేని వినోదాన్ని పంచేందుకు రా అండ్ రస్టిక్ చిత్రం సర్వం సిద్ధం చేసుకుంటోంది.






## లెఫ్టినెంట్ కల్నల్‌గా వెంకీ

వెంకటేష్, అనిల్ రావిపుడి కాంబోలో రానున్న ప్రాజెక్టుకు సంబంధించి మేకర్స్ తాజాగా అదిరిపోయే అప్‌డేట్ విడుదల చేశారు. ఫస్ట్ లుక్ పోస్టర్‌ను అధికారికంగా రిలీజ్ చేయడంతో సోషల్ మీడియాలో తెగ వైరల్ అవుతోంది. పోస్టర్‌తో హీరో పాత్రకు సంబంధించిన వివరాలను చిత్ర యూనిట్ పరిచయం చేసింది. హీరో వెంకటేష్ 'లెఫ్టినెంట్ కల్నల్ వెంకట్‌రెడ్డి'గా ఆర్మీ ఆఫీసర్ పాత్రలో కనిపించనున్నారు. ఇండియన్ ఆర్మీకి చెందిన కౌంటర్-టెర్రరిజం మరియు హోస్టేజ్ నెగోషియేషన్ విభాగంలో స్పెషలైజేషన్ కలిగిన ఆర్మీ ఆఫీసర్‌గా ఈ పాత్ర అత్యంత కీలకంగా ఉండనుంది. విడుదలైన పోస్టర్‌లో విక్టరీ వెంకటేష్ పూర్తి ఆర్మీ కమేఫ్లాజ్ యూనిఫామ్, బ్లాక్ కంబాట్ బూట్స్, సన్‌గ్లాసెస్ ధరించి చాలా ఇంటెన్స్‌గా కనిపిస్తున్నారు. ఒక విలాసవంతమైన బ్లాక్ కలర్ మెర్సిడెస్-బెంజ్ జి-క్లాస్ (జి-వ్యాగన్) కారు బంపర్‌పై కాలు పెట్టి, ఎంతో గంభీరంగా నిలబడి ఉన్న భంగిమ ప్రేక్షకులను ఆకట్టుకుంటోంది. వెనుకవైపు యుద్ధ వాతావరణాన్ని తలపించేలా మేఘావృతమైన ఆకాశం, ఎగురుతున్న మిలటరీ హెలికాప్టర్లు, మరియు కింద ఎగురుతున్న దుమ్ము, నిప్పు రవ్వల ఎఫెక్ట్స్ సినిమాపై భారీ అంచనాలను క్రియేట్ చేస్తున్నాయి.

## కెరీర్‌కు కలిసొచ్చేనా..



సీనియర్ నటుడు మంచు మోహన్‌బాబు గత కొన్నేళ్లుగా చాలా జాగ్రత్తగా సినిమాలు ఎంచుకుంటూ, పలు అవకాశాలను తిరస్కరిస్తూ వచ్చారు. 'బుజ్జిగాడు', 'యమదొంగ', 'మహానటి' వంటి చిత్రాల్లో ఆయన పోషించిన పాత్రలు ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకున్నాయి. అయితే ఇటీవల ఘట్టమనేని వారసుడు జయకృష్ణ అరంగేట్రం చేసిన 'శ్రీనివాస మంగాపురం'లో ఆయన కీలక పాత్ర పోషించినప్పటికీ, ఆ సినిమా బాక్సాఫీస్ వద్ద తీవ్ర నిరాశ పరిచింది. ఇప్పుడు నాని హీరోగా శ్రీకాంత్ ఓదెల తెరకెక్కిస్తున్న 'ది ప్యారడైజ్'లో మోహన్‌బాబు అత్యంత కీలకమైన, శక్తివంతమైన పాత్రే. మోహన్‌బాబు ఫస్ట్ లుక్‌కి అద్భుతమైన రెస్పాన్స్ వచ్చింది. ఈ పాత్ర నటుడిగా ఆయన కెరీర్‌కు ఎంతవరకు ఉపకరిస్తుందన్న ఆసక్తి ఇండస్ట్రీలో కనిపిస్తోంది.



## కియారాకు.. బాడీగార్డునయ్యా

సినీ ప్రియులు ఎంతో ఎదురుచూస్తోన్న 'టాక్సిక్'.. మరికొన్ని రోజుల్లో ప్రేక్షకుల ముందుకు రానుంది. యశ్ హీరోగా గీతూ మోహన్‌దాస్ తెరకెక్కించిన సినిమా ఆగస్టు 26న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది. తాజాగా సినిమా ఆడియో లాంచ్ ఈవెంట్‌ను ముంబయిలో నిర్వహించారు. ఈ సందర్భంగా యశ్ మాట్లాడుతూ.. కియారాపై మరోసారి ప్రశంసలు కురిపించారు. "కియార నిబద్ధత ఉన్న నటి. ఆమె ఈ సినిమా షూటింగుకు వచ్చినప్పుడు నేను కొంచెం ఆందోళన పడ్డాను. ఆమె పాత్ర చాలా కఠినంగా ఉంటుంది. కాని, ఆమె చాలా కష్టపడింది. ఆమె ప్రెగ్నెంట్ అని తెలిసిన తర్వాత కూడా అంతే అంకిత భావంతో సెట్సుకు వచ్చింది. నాతోపాటు గీతూ మోహన్‌దాస్ కూడా చాలా టెన్షన్ పడింది. మేమిద్దరం సెట్లో కియారకు బౌన్సర్లు, బాడీగార్డ్లుగా మారి జాగ్రత్తగా చూసుకున్నాం. ఆమె పడ్డ కష్టానికి తగిన గుర్తింపు కచ్చితంగా వస్తుంది. ఈ సినిమా ఆమె కెరీర్లోనే ప్రత్యేకంగా నిలుస్తుంది" అని అన్నారు. సినిమా ప్రకటించినప్పటి నుంచి తాను ఎన్నో ఎదుర్కోవాల్సి వచ్చిందన్న యశ్.. ఎవరి మాటలనూ పట్టించుకోకుండా మనం చేయాల్సింది చేస్తూ వెళ్లడమేనని అన్నారు. ప్రజలు కచ్చితంగా కియారను అభినందిస్తారని. ఆ నమ్మకం తనకుందన్నారు. ఇక ఈ సినిమా రన్‌టైం 3 గంటల 11 నిమిషాలంటూ ప్రచారం జరుగుతోంది. సినిమాలో అధికంగా రక్తపాతం, యాక్షన్ సన్నివేశాలున్నాయనే వార్తలు వస్తున్నాయి. యశ్‌కు జోడీగా నయనతార, కియారా అద్వానీ, రుక్మిణి వసంత్, హ్యూమా ఖురేషి, తారా సుతారియా నటించారు.

